శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919

శ్రీ ప్రతాపాగ్బరీయము

బళ్ళారి, 1926

Record no. 612

Śrīnivāsarāvu, Kōlācalam, 1854-1919

Śrī Pratāpāgbarīyamu

Baḷḷāri, 1926

Record no. 612

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919.

శ్రీ ప్రతాపాగ్బరీయము / ఇది కోలాచలం శ్రీనివాసరావుచే రచియింపఁబడిన చరిత్రనాటకము.- 1. కూర్పు.- బళ్ళారి : ఆంధ్రాముద్రాక్షరశాల, 1926.

(2), 68 p. ;24 cm

Record no. 612

Śrīnivāsarāvu, Kōlācalaṃ, 1854-1919.

Śrī Pratāpāgbarīyamu / idi Kōlācalaṃ Śrīnivāsarāvucē raciyimpam̐baḍina caritranāṭakamu.- 1. kūrpu.- Baḷḷāri : Āṃdhrāmudrākṣaraśāla, 1926.

(2), 68 p. ;24 cm

Record no. 612

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

శ్రీ

ప్రతాపాగ్బరీయము.

ఇది

బళ్ళారిలో వకీలుగానుండి

కీ. శే. బ్రహ్మశ్రీ॥ కోలాచలం శ్రీనివాసరావుచే


రచియింపఁబడిన చరిత్రనాటకము.

కె. శత్రుఘ్నరావుచే

ప్రకటింపబడియె.

మొదటికూర్పు.





బళ్ళారి.

ఆంధ్రాముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1925.

వెల రు. 1—0—0

నాటకమునందలి పాత్రలు.

పురుష పాత్రలు.

అక్బరు
బైరాము
పీరుమహమ్మదు
ఖాన్ ఖాన్
రాజామాన్
హైము
అబ్దుల్ ఫజుల్
మల్లాదేవ
బలవంతదాసు
ఉదయసింగు
రవివర్మ
సూర్యసింగు
భాస్కరసేన్
ప్రభాకరరావు
రామసింగు
లక్ష్మణసింగు
షాహిదాసు
జైమల్
పట్టి
సుక్త
జగదేవ
ప్రతాపుఁడు
రామభట్టు

జగ్ మల్లు
విక్రమసింగు
ఉమ్రా
లక్ష్మణభట్టు
కుబేరసేన్
జయదేవ
భీమజి
శేషజి
కృష్ణసింగు
దౌలతుసింగు
సర్ దార్ సింగు
బలవత్ సింగు
జైమల్లు
పృథ్వీరాజ్
బీరుమల్లు
సలీము
జగత్ సింగు
సంగ్రామసింగు
రణసింగు
ఆసాధు
భిల్లునాయకుఁడు
పురోహితులు
అక్బరుసేన

స్త్రీ పాత్రలు.

కమల
హైమాదేవి
పద్మిని
కుముదిని
లక్ష్మాంబ
శ్యామలాంబ
జోదుబీ
చిక్కతాయి

సౌభాగ్యవతి
మంగళాంబ
ప్రతాపవతి
గౌరాంబ
భ్రమరాంబ
కాళి
పురస్త్రీలు
సుందరాంబ

శ్రీనివాసకవి జీవితచరిత్ర.

ఎవ్వాని వదనరాణీవరరంగస్థలంబున నలువరాణి నిచ్చలును నట్టువలు సలుపుచుండునో! ఎవ్వాఁడు కువ్యాఖ్యావిషమూర్ఛితయగు కాళిదాస కవితను కన్యకను దనదు సంజీవినిచేఁ దెప్పిఱిల్లఁజేసి ఒజ్జలమిన్నయని వన్నెకెక్కెనో! ఏమహామహుల దివ్యనామామృతమును వీనులారఁగ్రోలనియతఁడు శాస్త్రుఁ డొకఁడైన నీభువిని గానఁబడఁడో! ఏమహితచారిత్రుని యశఃకుసుమంబుల ధరియించి దివాకర నిశాకరులు పుష్పవంతులను సార్థకనామమును బడసిరో!

ఏవిఖ్యాతుఁడు అనన్యజన సామాన్యమగు మహామహోపాధ్యాయ బిరుదమునకు మార్గదర్శియయ్యెనో! అట్టి చక్రీకృతసకల శాస్త్రజలధియగు కోలచల శ్రీమల్లినాథసూరి వంశమున మనశ్రీనివాస కవిముక్తామణి విరూపాక్ష క్షేత్రమునకు సమీపమునందుండు కామలాపురమను గ్రామమునఁ క్రీస్తుశకము 1854-8-18 తేదీలకు సరియగు ప్రమాదీచ సంవత్సర ఫాల్గుణసిత చతుర్దశినాఁ డుద్భవించె. ఇతఁడు బాల్యముననే సంస్కృతభాషను జక్కఁగ నభ్యసించి, పిదప నాంగ్లేయ భాషయం దసమానవైదుష్యమును గడించి, కొంతకాలము రాజకీయోద్యోగిగనుండి, తర్వాత న్యాయవాదిపరీక్షయం దుత్తీర్ణుఁడై బళ్లారి పురవరమున న్యాయవాదిగ నలరుచుండెను. ఇతనికి నొకకూఁతురును, నలుగురు కుమారులును గలరు. [illegible] నితఁడు 1917 సం॥ ఏప్రెల్ 7 తేది దేవాళీపురమున జరిగిన విద్వత్సభ యని ప్రసిద్ధిఁ గాంచిన యాంధ్రసాహిత్య పరిషత్సభ కగ్రాసనాధిపుఁడుగ నియమింపఁబడియుండె. ఇట్టుండ నీసత్కవిచంద్రుఁడు రాచవ్రణపీడితుఁడై యాంధ్రకువలయంబు వసివాడఁ, విచక్షణులు ఉల్లసిల్ల 1919 సం॥ [illegible] 23 తేది యస్తమించె.

ఇట్లు విన్నవించు,
సుజనవిధేయుఁడు,
రావాడి - వెంకటరామశాస్త్రి,
తెలుగుపండితుఁడు, మునిసిపల్ హైస్కూలు, బళ్లారి.

శ్రీరామాయనమః.



ప్రతాపాగ్భరీయము.

నాంది

సూత్ర:— శా. శ్రీరాజిల్లఁగ నర్యమాన్వయ యశశ్శ్రీకాలబాలంబునై
కారుణ్యాంబుధియై ప్రతాపనిధియై గర్వోగ్రదైత్యాళి సం
హారోదగ్రత నెవ్వఁడేధరను శిష్టాచారముల్ప్రోచె నా
శ్రీరాముండిడుతన్ జిరాయువును సుశ్రీసౌఖ్యముల్మా కెడన్.

(పుష్పములఁ జల్లి)

సీ. కమలాప్తకులవార్ధి కంజాప్తుఁడగు దేవుఁ
డేరాజవంశమూ లేద్యుఁడయ్యె
అరితమః పటలంబు నార్చు శిలాదిత్యుఁ
డేరాజవరకులా ధారుఁడయ్యె
బహుబలాఢ్యత మహాగుహునిఁ బోలెడుగుహుం
డేవీర వరునింట దైవమయ్యె
బాపురేయనఁదగు బాపురాజే శూరు
వంశాలవాలమై వసుధ నెగడె

గీ. సంగరారిగంధ సారంగముల పాలి
సింగమగుచు వెలయు సీగరాజు
కారణమవనికా ప్రతాపభూమీశుని
కథయె నాటకముగఁ గనుఁడి మీరు.

గీ. ఘోరస్వరోద్భ వాఘోరకర్మం బులఁ
బాపె నేధీరుఁడీ భరతభూమి
తైమూరువంశాబ్ధి తారాధిపతి జేబ
రేధీరు తాతత్రై యెలమిమించె
విమలశీలత మించుహు మయూనుఁడె వ్వాని
తండ్రి యై కీర్తినిస్తంద్రుఁడయ్యె
సంకటజలనిధి సంభవించియు సౌఖ్య
వారిధిలోఁ దేలెఁ బేరుఁ డెవఁడు.

గీ. భరతఖండమేలి భవ్యుఁడై నిర్మల
యశము దిశలనెల్ల నాక్రమింపఁ
జేసెనెవ్వఁడట్టి శ్రీమంతు నక్బరు
కథను నాటకముగఁ గనుడిమీరు.

(నిష్క్రమణము.)

శ్రీ

ప్రతాపగ్బరీయము.

ప్రథమాంకము - ప్రథమరంగము.

అగ్రా. పాదుషాస్థానము.

అక్బరు - బైరాము - పీరుమహమ్మదు - ఖాఁ ఖాఁ - రాజామన్ - హేము

సేవకులు.

అక్బరు:— ఉ. కాననసీమఁ ద్రిమ్మరుచుఁ గష్టజలాంబుధి మున్గితేలుచున్
దీనతఁ గుంది నాడువిడి దిక్కుమ తేదియు లేక చిక్కుచున్
మానిని వెంబడింప వనమార్గములం దుఁగృశించెఁ బాదుషా
మానవ నేత దైవగతి మాన్పఁగ వచ్చునె యెంతవానికిన్.

సభానములారా! దైవమాయ విచిత్రంబు. ఏకచ్ఛత్రాధిపతిగ భరతఖండమేలిన నాతండ్రి హుమయూను కాలవిపర్యయంబున షర్షాయనువానికినోడి నాడువీడి నిలువనీడ లేక, గ్రామైక రాత్రిగఁ దిరుగుచుఁ దనమిత్రుఁడగు జోధపురముతాజు మల్లాదేవునిఁ జేర నాద్రోహి స్నేహధర్మంబుమాని, పగఁబూని, నా తండ్రినిఁ బట్టియంప యత్నించెనఁట. హా హా! ద్రోహమనిన నింతకన్న హెచ్చుకలుగునా?

చ. అడవినిఁ జిక్కి ద్రుక్కుచును నాఁకలి మండయి సొమ్మసిల్లుచున్
బడలిక హెచ్చి దప్పిఁగొని, ప్రాణముఁబోవఁగనున్న దీనునిన్
బుడమిపుఁడైన నాజనకుఁ బుణ్యచరిత్రునిఁ జూచి దేశముం
దడుగిడఁగూడదంచువిడనాడిన ద్రోహిని నుక్కడంచెదన్.

అటకటా! ఆ మల్లాదేవుఁడొకింత స్వామిద్రోహమొనరింప నా తండ్రి సంకటపడి, నను నిండుగర్భముతోనున్న నాతల్లి హమ్మిదుబాను గూడి, రౌద్రాయల్లో సంచరించుచు, నీ గుఱ్ఱమునుగానక దప్పిఁగొని పాదచారియై యెట్టకేలకు దైవవశంబున నైటులనో అమీరు కోటఁ ప్రాణంబునఁ జేరెనట. అచ్చటి యధికారి దయాశీలుఁడయి నాతండ్రికి సాహాయ్యమొసఁగి నాతల్లిని రక్షించెనట. ఎంతటియిక్కట్టునం బుట్టినను దైవానుగ్రహంబున నేనింతటి సుఖమునుగంటిని. అయినను నా బాల్యమునందు సుఖములుగలేకయున్న దీ. ఆ కాలమునఁ బాబరు హిందువులు మమ్మువలె నాక్రమించి, బలవంతముగ బలిపించి మమ్ములనెల్ల బాధింప

చుచున్నవాఁడు. వానిఁజంపి హిందూభూపతుల భూపతనంబొనరించినఁగాని పామాసనము సుఖాస్థానమై యుండదు.

బైరాము:—మహాప్రభూ! కాలానుగుణ్యంబుగ రాజులు ప్రవర్తింపవలెను. కష్టార్జితరాజ్యంబు రక్షించు కొనుట రాజధర్మమగును. వైరశుద్ధికై యార్యావర్తమందసంఖ్యాకులై యుండు హిందూ రాజులతో వైరంబుఁబెంచిరేని వారు రాజ్యక్షయకారకులగుదురు. కావున మనమే యుపాయమునసైన హిందూరాజులతో సంబంధముఁగల్పించుకొని వారిసఖ్యమందవలెను. అంతటఁ దృప్తిఁజెందక, హిందూమతస్థులగువారిలో వారికేకలహములఁబెంచి, వారితరులపైఁ దలయెత్తనటు లొనరింపవలెను. మహాప్రభూ, చక్కఁగ నాలోచింపుము.

చం. జనవధరీతి దూరము దొ, జాతిసమ్మోదరులెల్ల నీసునన్
మనకరులై యుపాయము లమోఘపువృత్తిని సల్పుచున్నవా
రననిఁక నేమి? యిట్టితఱి సారయసార్యుల తోడఁగూడికల్
మనయభివృద్ధికిన్ దగినమార్గమగున్ దలపోయుమా మదిన్.

అక్బరు:—సచివవర్యా! నీ యభిప్రాయంబు దీర్ఘాలోచనా జనితఫలంబు గావునసవశ్యానుసరణీయంబు. అటులొనరించెద. (బైరామునుఁజూచి) నాయనా! నా రాజ్యకంటకుఁడై పలుబాధల మమ్ముఁగాఱించిన హైమూయను దురాత్ముని యుద్ధమునఁ బట్టితినని పలికితివికదా! వాఁడే చటయున్నవాఁడు? వానికింతటి బలమెటులు వచ్చెను?

బైరాము:—మహాప్రభూ! మీ తండ్రికి జన్మద్వేషియయిన షర్షాగారి మరణానంతరము, వారి[illegible] రాజ్యమేలిరనునది మీకువిశదముగదా? వారుస్వర్గస్థులగుకాలమున వారికి [illegible] పన్నెండేండ్ల బాలుఁడొకఁడుండెను. వాఁడు మూఁడుదినములుమాత్రము [illegible] పిదప వాని మేనమామయగు మహమ్మదు, తల్లిప్రక్కనున్న బాలునిఁజంపి, [illegible] హైమూయనేడి యీ హిందువు నీచవృత్తిని జీవించుచు, విషయాధీనుఁడైన రాజునకు సేవ కుఁడయి కాలక్రమమున పరరాజుల యుద్ధమునందవిరింది [illegible] సమర్థుఁడా యెను. దైవానుగ్రహంబువ నా బాణంబు వాని కంటికిఁదగిలిన కారణంబున యుద్ధమున వానిఁబట్టితిమి.

(సేవకులు హైమూను బట్టికొనివచ్చి అక్బరెదుట నిలుపుదురు.)

మహాప్రభూ! [illegible] నా [illegible] ద్రోహి. ఇతనివధింపుము. [illegible]

శా. స్వామి! ద్రోహినివీనిఁ జంపి పుడమిన్ స్థాపింపుమా [illegible]
[illegible]
[illegible]
[illegible]

హైమూ:—(నవ్వుచు) ఏమీ! బైరాం! మనుజునకు నీ [illegible] ఎన్నటికి వెం వను. రణావని నీ శిరంబుఁ దఱుఁగజాలనైతినేయని చింతించుచున్నాను. నా మరణంబునకు నే వ్యసనపడను. (అక్బరుఁజూచి) భూమిపాలా! అల్పబుద్ధిలగు నీ సచివవర్యుని [illegible] బోధనల నాలోచించి నా శిరము నైక మ్మొదలిగి నీ మతంబును స్థాపింపుము.

ఉ. పుట్టితిఁ బేదనై యెపుడమి, భూరివిపన్నశనందితునైతిఁ
గట్టిడివర్త కుండనయి కాటియలందితిఁ గొంత కాలమున్
నిట్టితి రాజ్యమువ్వదల నీటనకున్ భుజసత్వశాలినై
గిట్టఁగనేల దుఃఖమిఁకఁ గీడ్పడి యంధుఁడనైతి భూపాలకా!
భూమీశా! ఈ శారీరబాధచే నేమనఁజాల.

బైరాం:—మహాప్రభూ! ఈ ద్రోహిఁజంప నాలస్యమేల?

అక్బరు:—సచివవరా!

ఉ. ఉత్తమజన్మమంది నిఖిలోత్తమరాజ్య పదంబుఁజెంది స
ర్వోత్తమనీతిధర్మముల నుగ్గుగఁగాంచిన భూమిపాలు వా
లత్తునె యుత్తమాంగమున నత్యధికంబగు నక్షియుగ్మమున్
హత్తనివానిపైధులు? సారయవేమది రాజధర్మమే.

సచివవర్యా! [illegible] నా స్వామిసేవ [illegible] నే? అసంఖ్యాకులై వచ్చి నన్నెదిరించు శతవారుల శిరంబుఁ [illegible] నా శరవారంబే విగతాత్ముఁడగు నరునిపైఁ బ్రయోగింపనగునా? వలదు.

బైరాం:—(కోపమున) ఇట్టి దయాశీలురు మీ వంశమువారు కావుననె మీ శేలుతాళ్ళు[illegible] యందె న్నడూ దోషంగులు పొసంగుచుండును.

కం. అరులఁ దవిలినతఱి ని
ష్కారుణను జలమూని హరిఁజంపుట ధర్మం
బరయము తప్పిన మున్పయి
నిరతము రిపువహ్ని రాజినిన్నంటుపువా!

అక్బరు:—సచివవర్యా! [illegible]
[illegible]

బైరాం:—(సేవకులఁజూచి) [illegible]

(సేవకులు హైమూను [illegible])

మఱికొందఱు భటులు జోధపూరు అంబరు రాజులను దెచ్చి యెదుట నిలుపుదురు. వారు తల వంచికొని నిలిచియుందురు.)

అక్బరు:—(జైరాముని జూచి) సచివవర్యా! ఈ ద్రోహులెవరు?

జైరాం:—మహాప్రభూ! వీడు (జోధపూరు మల్లదేవుని జూపి) మరుదేశంబునకును జోధపూరు రాజు. మల్లదేవుడను యీ ద్రోహి నామను వీడు హుమయూను పాదుషాగారికి మిత్రుండై యుండి వారిచే ననేక సన్మానములందీ, హుమయూను గారు షేర్షాచే జయింపబడిన తరువాత వారి దేశంబున నడుగిడగూడదని యాజ్ఞయిడుటయే గాక వారినిబట్టి షేర్షాకు నప్పగింప యత్నించెను. వీడో (అంబరు బలవంతదాసుని జూపి) ఆ ద్రోహికి సహాయ్యుడైన మహాద్రోహి. అంబరుదేశపు రాజు బలవంతదాసు.

మ. మరుదేశంబున మిత్రులై మిగుల సన్మానంబులన్ బాదుషా
దొరచేనందుచు నీదు తాతకుల యీ ద్రోహంబుల న్సన్నిరా
ధరణీపాలుడు రాజ్యము న్వదలి బాధన్ జెందు కాలంబునన్
శరణన్వేషి వధింప నాజ్ఞయిడుమా కల్యాణముల్వొందుమా.

మహాప్రభూ! అకృతజ్ఞతను మాని, కటికవృత్తిం బూని వీరికి తగు శిక్షలు నీ కత్తికాహుతియిడుట సర్వజన సమ్మత కార్యంబని నేనెంచెద.

అక్బరు:—(మల్లదేవుని జూచి) ఓరీ ద్రోహీ! మల్లదేవా!

ఓరీ! ద్రోహీ! కులాధమా! కుటిలమార్గోపాయ! ఛీ! దుర్మదా!
రారా పుణ్యవధూ రాష్ట్రము న్వదలి నీ రాజ్యంబు మర్మ జేరగా;
క్రూరాత్మా! హుమయూను నాజననుం జిక్కుల్వెట్ట యత్నించితే
వైరివ్రాతముఁ జేరితే విభునకున్ బన్నంబులన్గూర్చితే.

(భటులను జూచి) సేనాధిపా! వీరిం గొనిపోయి కారాగృహంబున నుంపుము.)

అబ్దుల్ ఫజల్:—(లేచి) మహాప్రభూ! సేవకుని విన్నపంబొకటి లాలింతురని కోరెద. క్షమావతుల లోకోత్తరాభరణంబు క్షమాబుద్ధియని నిస్సందేహముగ ప్రాజ్ఞులు వచించిరి. అపకారికి నుపకారంబు సేయుటయే గొప్పమార్గమని నీతికోవిదులు వక్కాణించిరి. కావున వీరిని మీరు మన్నించి యొక గొప్పయుపకారంబొనర్పవలెనని నా కోరిక.

అక్బరు:—మంత్రివర్యా! ఈ ద్రోహులకు నేనే యుపకారంబొనర్పవలెను?

అబ్దుల్ ఫజల్:—మహాప్రభూ!

కం. మిగులదయన్ నృపాలక! క్షమింపుము వీరిని దండనార్హులే
యగుదురు గాని వీరయిన నక్కటికంబును దాల్పుమో [illegible]
[illegible] బహుగా [illegible] పార్థివ [illegible] బిడ్డల్
దగునని [illegible] హితమై [illegible]

మహాప్రభూ! వివాహసంబంధ బాంధవ్యబలంబున వీరిరాజ్యాభివృద్ధికిం గారణంబగు మా రాష్ట్ర క్షేమంబున కాధారమగును.

అక్బరు:—మంత్రివరా! నీ వచనములు హితవిలసితములని నే నెన్నెద.

అబ్దుల్ ఫజల్:—(బలవంతదాసుని జూచి) తాతా! నా పలికిన పలుకు మీకు సమ్మతమగునా?

బలవంతదాసు:—హా హా. అంతటిభాగ్యమా! ఈ పాదుషా చక్రవర్తి సంబంధము గోరనివారెవరు? మా పెద్దలిట్టి సంబంధముల కింతకుమున్నే మార్గదర్శకులై యున్నారు. అవశ్యకము నా బిడ్డను చిక్కతాయని వీరికిచ్చి వివాహమొనర్చెద.

అబ్దుల్ ఫజుల్:—అదికదా లోకానుభవముగల వయోవృద్ధుల బుద్ధికుశలత. (మల్లదేవుని జూచి) మల్లదేవా! ఈ విషయంబున నీవేమందువు?

మల్లదేవ:—మంత్రివరా! ఏమిమాటలాడెదవు?

మ. తగునే నీవిటు మాటలాడగ విచిత్రంబాగదా? హిందువుల్
పగవుల్ జెందినఁగాని యన్యకుల సంబంధంబుఁ గాంక్షింతురే?
నగరే చేతులుదట్టి భూజనులు ప్రాణంబుండు నందాక? మే
లగునే యిట్టియమానుషంబు? ఫలదయ్యా కీడగున్ దీనిచే.

హా హా. ఇట్టిమాటలాడజెల్లునే? నిజమతావలంబనమతిగదా యార్యావర్తమునందలి భూపతుల భూషణము. మహమ్మదు, జలాలుద్దీన్, అల్లాయుద్దీన్, లోగ్లాస మొదలగు పారసీకులు రాజ్యముల జయించి రాజ్యలక్ష్మినిఁ జూఱగొనిరిగాని యీ యార్యావర్తంబునందు స్థిరముగఁ బాదుకొనిన హిందూమతము నిర్మూలము సేయజాలరైరి. ఈ శరీర తుచ్ఛభోగమునకై చిరకాలార్జిత మతమును దిరస్కరింపనగునే? నాకది సమ్మతముగాదు. ఇట్టిమాటలాడకోడు.

బలవంతదాసు:—ఏమి మల్లదేవా! ఇటుమాటలాడెదవు?

మ. మలదేవా! వినుమౌర్ఖ్యమున్వలదు సేమంబంది ప్రాణంబునన్
నిలుపన్ జూచుట రాజమార్గమగు హానిన్ గాదు వేత్తైనన్
కలికాలంబునఁ ద్రేతనీతివిధుల న్గామింపఁగాఁ బోలునే?
ఫలమే? శ్రేయమె? సేమమే? హితమె? వాగ్వ్యర్థపు ఫ్రీరీతిగన్.

మిత్రమా! దూరాలోచనవరుడవు నీవిరీతిఁ బట్టుబట్టిన గతియేమి? ఎదిరించినచో ఫలమేమి? అనవుగాని చోట క్షేమస్థితులమని [illegible] శ్రేయోభావనంబేమి? ఇదిమనకు క్షేమమా? మన ప్రజలకు హితమా? మహారాష్ట్రంబునకు శ్రేయమా? [illegible] మాసంబున మన మిత్రుడు [illegible] పట్టుబట్టితిమి [illegible] మనకగు లాభమేమి? మన [illegible] రాజ్యంబుల క్షీణింతుము. మనమర్యాద లెటులైనను నిలువవు.

ఖుల్లాదేవి:—తాతా! నీ మాటలు నిజమని నాకిప్పుడు తోఁచెను. (అబ్దుల్ ఫజలునుఁజూచి) మంత్రివర్యా! నాయనుంగుబిడ్డయగు జోదుబీ నీ ధరావయనకిచ్చి ఖరిణయముచేసి నే సమ్మతించితిని.

అబ్దుల్ ఫజల్ :—(అక్బరునిఁజూచి) మహాప్రభూ! పెదతల్లిగారు, తమ మామగారునుకూడ సమ్మతించిరి.

అక్బరు:—అట్లయిన మీరు తమకూతుల నివటికిఁబిలిపించి ఖరిణయంబొనర్చుసంతవఱకు మననగరున విడుదలొదవించి వారినిసత్కరించుచుండుడి. ఇతరరాజుల నేరివయిన మనసేనాధిపతులు పట్టి తెచ్చిరేని వారినిసైతము సత్కరించుచుండుడి. [బైరామునిఁజూచి] సచివేంద్రా! చిత్తూరు నగరంబు వీరక్షత్రియుల ప్రతాపాలయమని లోకవాదము. అట్టినగరంబు మనముపట్టమేని నా సార్వభౌమపదవికిఁ గుందుకలుగును. కావున యా నగరంబుపై దండెత్త సేన సిద్ధంబుగ నుంపుము.

బైరాం:—మహాప్రభూ! ఆజ్ఞానుసారంబొనర్చెద. (సేనాధిపతినిఁజూచి) ఖాన్ ఖాన్ నీవిపుడే చిత్తూరుపై సేనఁగూడి వెడలుము. ఈ రాజులకుఁఎగిన యిండ్లు సవరించియిమ్ము. పిలిచికొనిపొమ్ము.

[రాజులతోఁగూడి ఖాన్ ఖాన్ నిష్క్రమించును.]

అక్బరు:—మంత్రివరా!

కం. శుదినంబీ దినమయ్యెను
పదిలంబుగ రాజ్యలక్ష్మి ప్రబలించునికన్
ముదమని మఱియొక విషయము
మదిఁదలఁచితి నీవువినుము మంత్రివరేణ్యా.

సచివవర్యా! ఇది శుభదినంబుగావున దీనిజ్ఞాపకార్థము "నౌరోజా" యనునామంబున నొకయుత్సవంబు మన్నగరున నెలకొల్పఁదలఁచితి. ఆకాలంబున భరతఖండములోనుండు సమస్త స్త్రీలిచ్చోటికి రావలయును. అద్దినము నాదాదినమున నాదువారిచే వినోదకరమయిన సంతజరుపఁబడును, పురుషులేరికి నందుఁ బ్రవేశముండదు. ఇది మీమదికి సమ్మతముగదా?

బైరాం:—మహాప్రభూ! దీనినుండి తమ బుజామార్గప్రవర్తనకు దోషారోపణముగల్పించు నాకరముగునని భీతిల్లెద.

అబ్దుల్ ఫజల్ :—బైరాం! చక్రవర్తులకట్టి నిందకలుగునా? మహరాజాగారు తలఁచిన మార్గంబుహితమని నాకుఁదోఁచెను. స్త్రీలంద [illegible] మాటలాడుచుం [illegible] వెలివేయుచుం [illegible] [illegible]

అక్బరు:—అటులయిన మనమిప్డు వెళ్లుదము.

[నిష్క్రమింతురు]

ద్వితీయరంగము.

చిత్తూరు.

ఉదయసింగు - రవివర్మ - సూర్యసింగు - భాస్కరసేన్ - ప్రభాకరరావు - కమల.

ఉదయ:—సోదరులారా! ఢిల్లీపాదుషాగారు గొప్పసేనఁగూడి మనపురిపై దండు వెడలినారని చారులచే వింటిని. వారికి మేమే తప్పొనర్చి కానము. మాపురి దౌర్భాగ్యమెట్టిదియో. ఖాపురాజీపురి నెట్టి సమయంబునఁ గట్టించెనో, తెలియను. పేరుపొందిన పారశీకులందఱును చిత్తూరనిన నెప్పుడెపుడు దానిని ముట్టడించి కొల్లఁగొట్టుదమాయని కాచియుందురు. అల్లాయుద్దీన్ యను పఠాణి, సౌందర్య, తారుణ్య లావణ్య ఖనియైన పద్మినీముఖపద్మంబుఁ జూచి సంజాలునని ద్రోహము తెచ్చి రూపన్ని యీపురిని నశింపఁజేసెను. మరల నాకొంత కాలమున మాళవాధీశుఁడగు బహదూరను వాఁడీపురి ముట్టడించి, రాజవరులఁజంపి రాజస్త్రీలను గాల్చి రాజ్యలక్ష్మిఁ జూఱఁగొనిపోయెను. తుదముట్టఁడని పేరందినవాఁడెప్రకుదు చిత్తూరుపైఁ గన్నుంచియుండును. ఇట్టిడీ మహాబలాఢ్యుఁడగు నక్బరు మనపురిఁ గాల్పఁ జూచుచున్నవాఁడు. భ్రాతృవరులారా! అక్బరనిన సామాన్యుఁడా?

సీ. బాలుఁడై వైరులగాలంబు నసుజిక్కి
దైవబలంబున దక్కినాఁడు
యౌవనంబందియునందనినాఁడెయా
గురువిక్రముని శౌకండరునుబట్టె
క్రూరసత్వంబునఁ దారిలో నెదురైన
శార్దూలమునుబట్టి సంహరించె
ధీరతమాళవాధీశునినోడించె
నంబరాధిపునుక్కణఁచితెచ్చె

గీ. జోడుతనకెందు లేదనిసొక్కినిక్క
జోడుపురపతిఁ జెఱఁబట్టి గ్రుక్కఁజేసె
నట్టిపటువిక్రమాఢ్యుఁడై యవనినేలు
నక్బరుని నోర్వఁగ మాకువగునె? వలదు.

కావున మనమాంజ్యాక్బరుగారితో యుద్ధమునలుపక చెలిమిఁజేంచి యీ నిర్భాగ్యపురినివదలి యుదయపురమునకుఁబోవుదము. ఇదిమీకు సమ్మతముగదా?

రవివర్మ:—ఏమీ! ఏమిమాటలాడెదవు? వైరితో యుద్ధముసలదా? చిత్తూరువదలవలెనా? ప్రాణంబులు లేవని దాఁచవలెనా? మనము క్షత్రియులము కామా? రాజసగుణంబు మనయందుదగ్గెనా. శౌర్యము మనయందు తగ్గెనా? యుద్ధమునసమరములు మ్లాదగు మేము వైరులకు

విని మాత్రమున లొగ్గియుందుమా? బాప్పరాజ వంశస్థులింక [illegible] యెవ్వారలు వగఁచెం దరా? అయుల చేతులుదట్టినగదా?

శా. ఏమీ! క్షత్రియవంశదూషణ! భళా! యీశూరవంశోద్భవుల
భామాసంఘముబోలెనుండఁగలరే వైరుల్మడింపకే? గుల
క్షేమంబైనను చెన్నఁగావలదె? సుశ్రేయస్కరంబైన యీ
భూమిక్షేమమె మీకునఁ గాయఁగాఁగలరే? బాప్పరాజవంశస్థులై.

చాలు చాలిట్టిమాటలాడకు. వేచినఁజాల.

సూర్యసింగు:— ఏమీ! ఉదయసింగు! క్షత్రియకులోద్భవుఁడగు నీవిట్టిమాటలాడదగునా? అన్యరు నాయంబు నీకైర్యోచ్చాటనమంత్రమాయెనా? ఈ భీతి నీయందుంచినవారెవరు? సింగరాజ పుత్రుఁడిట్టి పిఱికిమాటలాడెనని జనులువిన్న నీజనన మూలంబు సందియింతురుగదా? ఇఁక నిట్టిమాటలాడక.

శా. ధీరుండైజగమేలఁగాంచెను శిలాదిత్యుండు; బాలుండు తా
వీరుండై జగతిం జయించెను గుహా విఖ్యాతనాముండు భీ
మారిప్రాతమునుక్కడంచుచు యశంబార్జించి కట్టించె బా
ప్పారాజేపురి! దీనిఁ బాయనగునే భూమీశ ప్రాణంబునన్.

భాస్కరసేన:— ఉదయసింగు! నీవింతటిపిచ్చిమాటలాడితివి? శత్రువుల చెనన్న సంధికోరుట క్షత్రియ ధర్మమా? క్షత్రియ స్త్రీలకు సైతమింతటి పిఱికితనంబు పుట్టదుకదా? నీవింతటిదుర్బలుఁ డవని యీ పాదుషా తెలిసినచో క్షత్రియ స్త్రీలనందఱినిఁ దన కప్పగింపవలెనని యాజ్ఞాపించును. అటుచేయ సమ్మతియా?

కం. వెడమాటలాడ వలదిఁకఁ
పోదువగు మనబలముఁ జేర్చి పోరుము జయముల్
బడయుము! క్షాత్రియధర్మముఁ
జెడనటులొనరించి యశముఁ జేకొనుము! వధిక్.

సుధాకరరావు:— హా! హా! ఉదయసింగు! నీకుభూరిత నింద్యమైన వభిమానంబు లేదుకదా? ఈ ప్రతిపదతీ పోనగుననిరాజకులధర్మముగ మాటలాడితివి? నీజననమూలంబు నీమాటలు వెలివేయు చున్నవి. బల నీయట్లు అంతఁబడినవాఁడు సింగరాజపుత్రుఁడగును కాని దాసీపుత్రుఁడు కాదని యెవ్వరు స్పష్టముగ చున్నది. తనపుత్రుఁడగు చిన్నా రాణాను జేయఁదలంచి దానియుద్ధము మాపగించెను.

కం. జూసంశ్లేషము చేతను
దాసీపుత్రుఁడను నేల శౌర్యము కలుగున్?
మాసంటయుఁగులయుక్తిని
వాసిమువన్నెయునుదలిగ, వాటిలెనింతల్.

మిత్రులారా! రాజపుత్రులాభిమానమును మనపూర్వులాలోచనము సేయుట [illegible] కలుగు. పల టతో ముసల్మానుల విరోధనటుల నీచమానసముచేత శైలులతోరణోత్సవమును ప్రాగాలేదు. మనముచేఁ గూడిరణముననర్వ నలదికాదు. రండు వెళ్లుదము.

(ఉదయసింగు తప్ప నందఱు నిష్క్రమింతురు.)

ఉదయసింగు:— అయ్యో! ఈ దురాత్ములకు నాహితము విషమయ్యెఁగదా? కన్నన్ని మాటలాడిరి? సమయముకాదని మిన్నకయుంటిని. కాదేని వీరి కండలు తుండ్లుతుండ్లుగా ఖండింపనా?

చ. భుజబలగర్వయుక్తులయి భూపతినేనని వ్రైయెనయెన్నక
కుజనులునోరుకుల్లఁగను కుత్సితముల్ప్రచరించిరక్కటా!
నిజము నెఱుంగరైరి, రణసీరధిముద్నెడు వేళనైన భూ
భుజుఁడు యథార్థమాచెననిపొక్కి తలంతురు నాహితంబునన్.

(చింతించుచుండును.)

(కమలప్రవేశము)

కమల:— (తలవంచికొనియున్న రాజునింజూచి) ఏమియీయవ్వెరువు? నను జూచిన క్షణమునను లేచివచ్చి కరుణించి కౌఁగలించి లాలించి సరసాలాపములాడకయీ మోహనాంగుఁ డిటుచింతా వతిక్ స్వాంతమంతయు నవ్వగించి యేమియుఁ దెలియకయున్నవాఁడు? ఇదియేమోరాజ కార్యాలోచనముగనున్నయది. మాటలాడించిచూచెద. (సరసఁజేరి) మోహనాంగా! ఇంతటిగీర్ఘాలోచన వరుఁడవై యధోలోకావలోకనము సేయుచు నేమటవచ్చినన్ను మాటలాడింపక మౌనముద్రనుధరించినావు? అంతటి కార్యమేమిసంఘటించెను?

ఉదయసింగు:— (నిట్టూర్పుపారించుచు) మోహనాంగీ! ఈయవమానకరమైన వార్త నేనేమని తెలుపుదును? నామానసంబు పరిభవకీలలలోఁబడి కాలుచున్నయది.

కమల:— ప్రాణప్రియా! అంతటి యవమానంబెవరినుండి కలిగెను?

ఉదయసింగు:— ప్రేయసీ! నాజ్ఞాతులు నాసేనాధిపతులు నన్ను దిక్కరించి కులహీనుఁడనికుత్సితములాడి నా మానసంబెల్లఁగలంచిరి. చేయునదిలేక మోహద్వేషమాసుకొనూరకయుంటిని.

కమల:— మోహనాంగా! ఏవిషయమునననింతటి వాగ్వాదముకలిగెను?

ఉదయసింగు:— నాతీ! ఢిల్లీపాదుషా భూరిబలయుక్తుఁడై చిత్తూరిపై దండెత్తివచ్చెను. ఇప్పటిస్థితిగతుల నాలోచించి యుద్ధము వదలి పాదుషాతోఁ జెలిమి నార్జింప వలెననియాడితి. ఆమాట లకాద్రోహంబుగ భావించి, నోటికనీదీయున్న భిక్షమాటల నావలోకనము పాపమనికూని నిల్పిపోయిరి. యత్నమేమియు మిన్నకయుంటిని నాఁడినను.

కమల:— మోహనాంగా! వారిమూఢుల నీపుత్సవకతి నీయుక్తి స్రాయంబు వెలినడిచిరిఁగాఁబోలు. మంచిది. ప్రాణేశా! నీమనంబున కహితంబుగ మాటలాడితినేయని నామీఁద గినియక నను మన్నింతువని వేఁడెద. అవారము ధరాపతులకు స్వభావము, కాపున కదముపలగుట

క్షాత్రధర్మముగాదు. పారసీకులబలముకన్న మనబలము హెచ్చుగనున్నయది. అంతకు నదీశయముగ మనకుస్థానబలమున్నయది. ప్రాణరక్షణమునకై పోరువారు వైరులు. మన మంత్రయోగాక జనసావధి యభిమానంబునఁ బోరువారము. ఇచ్చటి దుర్గమస్థలంబరుల కగోచరంబులు మనకో కరతలామలకంబులు. కావున జయము మనదగుననుట నిస్సందేహము.

ఉదయసింగు:— మోహనాంగీ! నీ మాటలు నాకలఁతలుదీర్చి కలనికి నా మానసంబును ప్రోత్సాహపఱచెను. ఇదికదా నీ సామర్థ్యము.

కమల:— మోహనాంగా! నాపైఁ మీకుఁగల ప్రేమాతిశయంబున మీరు నన్నిటు పొగడుచున్నవారు. ప్రాణప్రియా! నాకు మఱియొక కోరికకలదు. మీరేమనికొందురోయని భీతిల్లుచున్నదానను.

ఉదయసింగు:— నాతీ! భీతియేల? నిర్భీతిగఁ బలుకుము.

కమల:— మోహనాంగా!

చ. మనమును జూడనామదిఁ గుతూహలమున్న దికోన, నేనుమీ
సరసను నిల్వనాజ్ఞయిడి సత్కృపఁబ్రోతు రటంచు వేఁడెదన్
కరిగమనల్ రణావనికిగర్హ్య లటంచని యెంతురేని మీ
పురుషుల దుస్తులన్ దొడఁగిపొందుగ నుండెద మీమఱుంగునన్.

మహాప్రభూ! ఇదియనాకోరిక.

ఉదయసింగు:— మోహనాంగీ! రమణులెక్కడ రణమెక్కడ? అంగనలు కుసుమకోమలాంగులు. రణము వైరివారశరజాల భీకరాంగణము. కావున నినుఁబోలు వనబోణులు రణభూమి నిలుపఁజాలరని సందియించెద.

కమల:— ప్రాణకాంతా! నీ ప్రియురాలంతటి పిరికికాదు. నీకేసందేహమువలదు.

ఉదయసింగు:— మోహనాంగీ? అటులైన పురుషరూపంబుదాల్చి నావెంటనుండుము. పోవుదమురమ్ము.

[నిష్క్రమము.]

తృతీయరంగము.

చిత్తూరు యుద్ధము.

హిందూ మహమ్మదన్ సేన.

మహమ్మదన్ సేనపఱిగిడుట.

చతుర్థరంగము.

చిత్తూరు.

రామసింగు - లక్ష్మణసింగు.

రామసింగు:— లక్ష్మణసింగు! ఆ తురుష్కులను నిర్మూలకాములుగ నొనరించితిమి. ఆ పారసీకులు కాలుముదిరికొని పఱుగిడిరి.

లక్ష్మణసింగు:— అవును రామసింగు! ఆ యవనకాంతములుమ్మి మీఁదికి, మా సేనఁదాఁకి, చెక్కుచెందావుచుండ, నొక్క పెడిమూర్తిబాలుఁడు మనదొరగారి ప్రక్కనుండి లేచి విజృంభించి యభిమన్యునిబలె క్షాత్రవమునదలిఁజొచ్చి, చిక్కినవారినిఁ జిక్కినట్టెల్లఁ జెక్కి, దిక్కుకొకరు పఱుగిడునట్లొనరించెను. వాఁడెవఁడుండును?

రామసింగు:— లక్ష్మణసింగు! అచ్చెరువంది అచ్చపడిసిలిచి యాచిన్నవాని మొగ మెగాదిగఁ జూచితిని. మరలఁజూచితిని. మఱిమఱి పలుమారుమాచితిని. నాకేమో సందియముగనున్నది.

లక్ష్మణసింగు:— అదియేమయా నీ సందియము?

రామసింగు:— ఆ బాలునిమోముపై నాడఁగెలచాయయున్నది. నడకనైతె మటుల నేయున్నది.

లక్ష్మణసింగు:— అటులయినఁ బురుషరూపమునుధరించిన స్త్రీయనియా నీ తాత్పర్యము?

రామసింగు:— అవునయా! నిజము.

లక్ష్మణసింగు:— అటులైన యాస్త్రీ యెవతెయుండును?

రామసింగు:— అదియనాకు సందియముగనున్నది. మెఱుపువలెనించుక ప్రజ్వరిల్లి మరల నారాతిమునన మఱుఁగుఁజేరెను.

లక్ష్మణసింగు:— అది మారాజుగారి రాణి కమలాంబయుండునా?

రామసింగు.— అవునయా! అవును. నిస్సందేహమిది. నాకుఁదోఁచకపోయెను. ఇతర స్త్రీకంతటి తెగువ కలుగునా? చిన్ననాఁటినుండి కత్తిపై సాముచేసిన యాటకత్తెయది. తయణితెగించి నిలిచినతఱిఁ బురుషులు దానికెదురై నిలుతురా?

లక్ష్మణసింగు:— నిజము. ఈదినమున రాజాస్థానమున సేనాధిపతులు చేరుదురు. మనముపోయి చూచివత్తమురమ్ము.

[నిష్క్రమము.]

పంచమరంగము - చిత్తూరు.

ఉదయసింగు - కమల - రవివర్మ - మొదలగు సేనాధిపతులు.

రవివర్మ:— మహాప్రభూ!

చం. యవనులు కాందిశీకుల యిరాజియు నాశయుమూని; కాల్నడన్
జవనవిశేషనై పుణినిఁజయ్యన సేర్పుచు, శైలవాటికల్
భవనముగాఁ గుదుర్చుకొనెఁ గాలము, మాకుయశోధనంబునన్
సవరుగనిచ్చి చింతయును జానను బొందిరి దుర్యశంబుతోన్.

ఇట్టి పరాక్రమవంతులు రణధీరులు మేమెంతయు లేమున నిచటనుండ [illegible] వదలి మక్కిత్తిఁ బచ్చికొనుచుంటిమిగదా! [illegible] నుండి మముఁ దప్పించెను.

[కళల ప్రవేశము.]

[రాజశేఖర సింహాసనమునఁ గూర్చుండి.]

శా. రావే! రత్నమ! రాజభూషణమ! యోర్గాకాళ కాంకోవనా!
రావే! సామజయాన! చారుతరసా రంగేశుణీ! యిటుల్
రావే! ధీరవునీర్త్ర సంగరముననా, రాజ్యమ్ము నీపాల్మయెన్
రావే! నీదగుశౌర్య మెంతయని తారాకామిమణీ! యెన్నుదున్.

ధామా! శౌర్యధామా! నీ శౌర్యంబెంతని నే వర్ణింతు. సింహావలగ్నా! ఈ సింహాసనంబునకుఁ నీవ తగుదువు కాని మఱియెవరును తగరు.

కమల:— మోహనాంగా! స్తుతిపాఠకులవలెనే నీవిట్లేల ద్యనవర్ణించెదవు? నేననంతే? నా శౌర్య మనసెంత?

ఉ. ఏలెడుసామి నీవగుచు నింతనుతింతు రేనన్ను? చాలు, నా
తోలుదలంతురేని విక్రమింపుమ నీస్తుతి, వీరశూరులై
యాలమునందు వైరినివహాగ్నిని నార్చిన ధీరులిందఱ్
యాలయమందు నుండఁగను హా నటునన్నిటు మెచ్చఁగా? నృపా.

[illegible] శౌర్యము మెచ్చుకొన్న నా కీరాజ్యమిచ్చినంతటి యుపకృతిఁ జేసినవాఁడవౌదువు.

[illegible]:— ధీరమణి నేకణీ! నేను నీవాఁడనై యుండ రావది జేయుధయము? సంగరంబున నీవుకదా మమునెల్లరఁ గాపాడితివి. నా రాజ్యమునిలిపితివి. క్షాత్రియాభిమానంబు రక్షించితివి. అదియుదియవనేల?

ఉ. మూరెడు మీసలన్పెనచి ముప్పురిగాఁ బలుమారు మువ్వచున్
నేరుపుమీఱ మస్తులను నీటుగఁగట్టుచు వాలుఁబట్టుచున్
ధీరులమంచు నోటికసిఁ దీఱఁగఁబల్కెడు మాదునట్టి యీ
ధీరులఁబోలక నీవు రణధీరవరైతివి దక్షిణకీర్తి యయ్యెన్.

శౌర్యసింగు:— [లేచి] ఓరీ! దుష్కులాధమా! నీవొకరాజువని నే మన్నింపను. పరిసుఁడవై కులటను తలకెక్కించుకొని తపస్వికటిచాలక యభిమానము పెన్నుఁబెరుగని గొప్పయుక్తి [illegible]

[illegible]. ఛల! దుష్టాత్మ! దుర్మదాగ్రచరితా! గర్వంబునన్ మించుచున్
[illegible]
[illegible]
[illegible]

[illegible]

[illegible]:— [illegible] తరమునఁ [illegible] గౌరవంబులను [illegible].

కం. ధరణీపులకు నష్టంబగు
పరసింహాసన మునందు పారవనితనున్
జరభిని నుంచెను గావున
ధరణిని వీడుంటఁదగదు తగదు వధింతున్.

[అనుచుఁ గత్తిఝళిపించును.]


ప్రభాకరరావు:— మిత్రులారా! విజయాధీనులై వీరమాత్రులై చిక్కినవాఁడు కావునవీఁడున్నా దుంతే విచ్చలవిడి ముచ్చటించెదు. వీనియున్మాదంబు నేనుడింపెద. (అనుచుఁగర వాలం కెత్తికముల వీక్షించునను కమలక్రిందఁబడును.)

(సేనానులందఱు తమతమగృహములకు వెళ్లిపోదురు.)

ఉదయసింగు:— హా. హా. మోహనాంగీ! ఇంతటికలుష కర్మంబు జాదురాత్మకులు నీకొనరింతురని [illegible] నైనఁ దలఁపనైతిని. అయ్యో! మోహనాంగీ! ఇట్టిదికదా దైవనిర్ణీతంబులు? కోరికలు కొమ్మలువోవ నీ దినంబునఁగదా నీ సుఖసంగతిని [illegible] ఇట్టిదుఃగదా నీదుగతిఁ గనులారఁ గాంచుచున్నవాఁడను? నాబహిఃప్రాణమా! ఆ పాపాత్ములు నన్నేదరించి చంపక యబలవగునిన్ను పాపంబనక చంపిరికదా? ఇఁక నే నేమని యీ నిర్భాగ్యపు నగరమునందుండుదు. నేనుండఁజాల నుండఁజాల. నా రాజ్యమునకు ముఖ్య నగర ముదయపురిగ మార్చికొని యచట సుఖమున నుండెద. క్షత్రియులీపురి నెన్నటికీ మానంబున వదలఁజాలరు. కారిచట నే భావనిమ్ము. నేనిఁక నిటునిలుపఁజాల. ఈ దినంబున నే విడచెద.

తే. గీ. ఈపురము వ్రాఁతఁబుట్టిదో యిఁకఁగరాదు
పుట్టువాడిగఁ దుర్దశల బొరు పెచ్చె
సంపదలుపోయెఁ బోయిరి సతులుచెలిని
జననగరాధి పుణ్యంబు జనదునాకు.

(నిష్క్రమణము.)



ప్ర తా పా గ్ని రి యు మ్ము.

ద్వితీయాంకము - ప్రథమరంగము

చిత్తూరు.

"కాళి"

కాళి:— హా హా దాహమునంటాటి యీపురి నేనుండ నేల? ఈపట్టణంబరాజకమై యెన్నిపర్వంబుల రయ్యెను? అనిర్భాగ్యుండు వయసింపు తన జననభూమిపై నభిమానంబు మాని కూరులగు తన పుత్రులతోనుదయ పురిఁజేరెను. రాజతనయుల రక్తము పానీయముగ నాకపుడపుడిచ్చుచుండిన నేనీకోటఁ గాచుచుండెద నని బాప్పారాజునకు మాటయిచ్చియుంటిని. ఇపుడు రాజపుత్రు లేరి? వారి రక్తమేదీ?

సీ. రాజకుమారుల రక్తమిచ్చిన నేను
కోటఁ గాచెదనని పూఁటువడితి.
అలియుద్దీనుని యాహవంబున రాజ
తనయులరుధిరముఁ ద్రావఁగంటి.
బహదూరుఁడొనరించు భండనమ్మున
ధరాధవుల శోణితమెల్లఁ ద్రావఁగలిగె
రాజు లేదయ్యెఁగ్రామాణింపఁగా నేఁడు
దాహముద్యోధునిఁక దడయలేను.

గీ. అన్యులను నేఁడు నేవీడి యన్యమతము
వారిపురములఁ జేరుచు వారిఁబోలె
కూరులగువారి క్షతజమువారిగాను
త్రావి తనియుదు, వేఱొకవారిఁగాన.

అయ్యో! ఈకోటపైవసించి వెసికొని యెన్నిశతాబ్దములుంటిని. నాళ్ళవీకి. కాణిగారల నాఁడు తనకొమారులకు పట్టముగట్టి నాకు బలిగనిచ్చిరిగదా? వారిరుధిరము ద్రావిగదా ద్విసహస్రక్షత్రియాంగనలచితి శతంబునఁ గలిగినదా పామార్చి కొంటిని. మరలఁ గొన్నిదినంబు లుపవాసంబు జేసి మాళవాధీశుఁడగు బహదూరుదండెత్తినపుడు, నాలుగుజేల స్త్రీలుకాలిన పినుమంటలదాహము. హింద్వారాజులరక్తపానీయమున నార్చికొంటిని. అక్కడ పాదుషాయీయూరి యీపురినినశింపజేయుచున్నాఁ. అకాలంబున క్షత్రియ స్త్రీలనేకులు గను

మాన రక్షణకునై జోహారనుచితిని దేహ్ని యందునఁబడి కాలిరి. అట్టికాలంబునఁ బుట్టినవా రామేవారాజరక్తము త్రావి యూర్వఁగలరు? - రాజులే ఊరిని నేనున్నఁ ప్రయోజనంబేమి? పాదుషాకోటనించుట యీపురి తేఁగ్రాఁత. ఇట్టి పాదుషాపట్టణంబున నేనుండఁజాలఁ. మహమ్మదీయులకుమన్షులు కూరులై మెలఁగుచున్నవారు. రక్తముఁగనవారికి వీటితో సమానము కావునవారిగ్రామముఁజేరి సుఖముగనుండెద. ఈపురిపై రాళ్ళనకు లేని యభిమానంబు నాకేల? పోయెద.

(నిష్క్రమణము.)

ద్వితీయరంగము - చిత్తూరు.

సాహిదాసు-జైమల్-పట్టి-భైమాదేవి-సర్దారు-రవివర్మ

సాహిదాసు:— మిత్రులారా! భ్రాతృవరులారా! ఆ ఢిల్లీపాదుషా తనబలంబు గూడి యీయూరి చిత్తూరు శాశనంబొనర్ప సమకట్టి వచ్చుచున్నవాఁడు. శత్రుక్షణమునకై సేనలతోరావలయు నని యీ సిర్ఫాక్యునకు నుదయసింగుకుఁ జాబుప్రాసియుంటిని. దానికిబదులాతఁలాథ ముఁడు ప్రాసినది చదువవానకు సిగ్గయ్యెను. ఇంతటిదురాత్మకుఁడు ఇంతటిరాజద్రోహి క్షత్రియాన్వయంబున నెటుపుట్టెనో నేనెఱుఁగను.

జైమల్:— మామా! ఆరాజేమని నీకుబదులిడెఁ? దయచేసి చదువుము.

సాహిదాసు:— జైమల్! అదివినవసహ్యముగనున్నయది.

జైమల్:— ఎటులుండినీదాని మేముఁ వినఁగోరితిమి.

సాహిదాసు:— అటులైన (జత్తవిదనుచినఁడి (అనుచు, జాబుఁ జదువుట) సాహిదాసునకు నీరాజు చేయు వాక్రాయదను. ఉభయుతే మోపని నీత్రాసిన జాబుం చూచితిని. పోయి తూరి పాదుషాగారి సేనసోడించినమాత్రాన మన సేనాధిపతులు గర్వించి నన్నా టుచ్ఛముగఁ జూచి మాటలాడిరి. వాకోశ్వపుఁ దిగుపోయని యెదురు చూచుచుండు నేను మీకు సాహాయ్యపడుట గగనకుసుమంబని తెలియుఁడి. ఈ యూరిమీఁదు నేనిరించుచున్నవాఁ బహదూరు పాదుషా. అతనిపరాక్రమ విక్రమ సాహసంబులలోకవిదితంబులు. కందర్పొంబున మీరి తూరివారి నెదిరించినచో మీరు ప్రాణంబులనిలుపుట కష్టమగు. కుదకు మీ స్త్రీలందఱు తురకలకు లంజలైయుండు సమయంబునతటస్థించును. ఇప్పుడైనను సాహిదాసుఁబని పాదుషాగారికి శరణాగతులయి వారితోసంధిసల్పుఁడి. మీలోనెవరికిబిడ్డలకైన వారు భార్యలుగాఁ జేకొనఁగోరిరేని మీరటులొనరించి [illegible]యుండుఁడి. ఇందునిందవ్యమియు లేదు. జేబరుగారి కాలముననే మనవారిదారిని [illegible] వ్రాసినారు. దానిని మఱనటుల జోదుపురమంబరు రాజులాదారి [illegible] తనయుల నక్బరు దారలుగఁ జేసిరి. కాలముకొద్దిమనము ప్రవర్తింపవలెను. [illegible]నని మీరు దంపతులగుటయు గాక మీ యభిమాన స్త్రీల మానంబులు గోల్పోయి వికరమొత్తువారగుదురు. ఇంతకన్న వికె మంచిందు వ్రాయుటకు లేదు.

ఉదయసింగు.

శివవర్మ:—(లేచి) సాహిదాసు గారూ! మీరేమని యూకుల గా వకుపడం జాబు వ్రాసితిరి? వాడు క్షత్రియుండు కాడు శాస్త్రవిరుద్ధ వాదన తమున నే నెఱిఁగితి. కాదనియెదురించుటకు వానికి నోరు లేదాయెను. హా!

కం. ఆమ్మ దూషకు నాయము
జేకొని వ్రాసితివె నీవు చేతులలయఁగా?
రాకొమరు లించ జేప్పుట
నీకు సహాయంబొసర్ప నిలువ మొకలన్.

భైమాదేవి:— క్షత్రియకులాభిమానులారా! మిత్రులారా! వయోవృద్ధనై లోకానుభవంబుగల నన్ను వృద్ధురాలి [illegible] తలంపక, నామాటలాలించి సావధానులై వినులాగని, [illegible] మహోన్నతమైన నిర్ధరించుకొని మీముసల్లి [illegible]. మనమీదికిం బొలోపంప [illegible] విషయంబు సామాన్యమైనది కాదు. అధికబలసాహాయ్య సంపదకలవాఁడీశ్వరుడు మనకు. నిస్సహాయులమై మనభుజబలమే నమ్మికొనినవారము మనము. వారిదేశము విశాలముగు రాష్ట్రము. మాదేశము [illegible]. కష్టములందు యనేకయుద్ధములలో వారి [illegible] వారి [illegible].
శ్రీమంతులై [illegible] మార్గమునఁ గష్టులనైన [illegible] మనభటులు ఇని లోకములు మనపన్నను, జననభూమ్యభిమానంబు పెమ్పు నిప్పులు మనయందుండి మమ్మేట్టి [illegible] ప్రోత్సాహపఱచుచుండను. ఆర్యావర్తమును పుణ్యభూమియని భూషణమైనట్టి దయార్ద్ర ధర్మంబులన్నియు నేర్చి బుధ్ధిప్రాకారంబైన యీ ప్రాంతమునకు వైరుధ్య [illegible] [illegible] పారసీకులబోంకి [illegible] మాన ప్రాణంబులు గోల్పోయిన క్షత్రియ పౌరుషము గాదు. వారికి శరణాగతు మగుటకంటెను మరణమే మేలు. ప్రాణంబున మన మింతటను బ్రతికినారము కాదా? మనయాన్నోనైన యట్టుగ [illegible] పోవుఁ గా? కలనాఁడా సమయమున గోగ్రహణంబు రక్షించినకుమార్ద [illegible] మనమాన ప్రాణంబుల నుపాయిక [illegible] శాత్రవమండలిఁ [illegible] నెల్లను [illegible] లోకయభిమన్యుఁడు మనలో నగపడడా? గెలిచినచో యూర్యావర్తమెల్లమునకే. ఓడినచో స్వర్గమే మనసొమ్ము. మనికెందును నష్టములేదు. ఈశరీరము మృత్యువుచే తప్పదు. యశము హాపంబులలో మనసొమ్ము ఈ శరీరకార్య రక్షణాభిమానంబున మానవసామాన్యంబైన కీర్తిని పేక్షించుట కర్తవ్యము కాదు?

గెలుపుయశంబు దెమ్ము, నఁగిటిన స్వర్గసుఖంబు నచ్చు, నీ
శరీరము [illegible] నేల! తలఁ [illegible] గోర్చెము [illegible] దుర్యశంబు మీ
[illegible] నక్కరిది [illegible] జచ్చుటకన్న బాహుజ
[illegible] కిల నన్యముగుదే! మహాగరిగాదె యశంబు ప్రోయఁగన్!

[illegible] నబలను. వృద్ధను అయినను ఘుముగూడి [illegible] తోఁడ యుద్ధమొనర్ప నడుకట్టితిని. [illegible] మీరైతిరేని పాపము మే మీ [illegible] నెమ్మి [illegible] లై మీరుకట్టియుం [illegible] కులాభిమానము [illegible] మీ జననభూమికై [illegible] నేని మీ యఖి

మానక్షత్రకులాభిమానరక్షణమునకై మీరు మనముండితిరేని శాశ్వతయశంబార్జింతు యతిర్చి [illegible] నితరులపై మాఱు మొఱ్ఱి మీవారి కార్య [illegible] ప్రుడి. ఈ పుణ్యకార్యంబున [illegible] మా యుత్సాహమున నెల్లెడ నైపుణ్యము సాహాయ్యపడెను. ఈమట్టు (పట్టానుజూచి) నా పుత్రుండు [illegible] సిన విషయము అమ్మా నాకొఱకుఁ జెప్పుచుండు. అయినను రాజ్యాభిమానంబున క్షత్రియధర్మమాంబున [illegible] నిలుపుచును. అరులను జయింపుము లేదా కాని ప్రాణం బుగిఁగువ [illegible] గాని [illegible] వదలని దీక్షబట్టించి యనుపు ప్రయత్నము గట్టించెద. సంగర [illegible] దన మోహానా [illegible] దలంచుకొని ఓటమితోయుగ [illegible] యీ నా కోడలిని పద్మినిని యుద్ధమున వాని వద్దుంచితిమెన. ఇదియు నా గ్రాహ్యము. (పట్టానుఁజూచి) కట్టీ! నీవు క్షత్రియకులమునఁ బుట్టినవాఁడవు.

సు. తనయా! తండ్రికిఁ బుత్త్రుఁ డర్చయశము సార్థంబుండఁ గాఁ జేయుమా
మానమే దే మణి [illegible] నలపుమా మాపంశ పాత్రములన్
కనుమా! మున్ను గుహుండు బాలుఁడయినన్ గాంచెన్ యశోలాభములన్
వినుమా! పుత్ర! యశోనసంజ్ఞనము భూభృన్ముఖ్య ధర్మంబగున్.

(సభాసకలంబుఁజూచి) [illegible] రా! [illegible] సిద్ధాంతమున్న [illegible] మీరియ్యకొంటిరేని నేనిపుడే పురియందుండు వరవడ్డిను [illegible] నిపురి [illegible], హిందువు ప్రదేశించి, వారిసన్నద్ధులై చిలి నేర్పఱించెద.

సాహిదాసు:—మాతా! నీవు క్షత్రియకులాంగనవు. వీరమాతవు. నీహితంబు సర్వక్షత్రియసమ్మతంబు. మేమెల్లరు [illegible] మీతోడ [illegible] యుద్ధమునకు నిలుతుము. జయ మాఱ్ఱంకుము. ఓటమి పేరు నైరుఁడు. బానుపడిన యీపురి [illegible]. ఇది నిస్సందేహము. ఇఁక నీ వానతింప దగిన కార్యములెల్లఁ గానతింపుము.

భైమాదేవి:—అటులయిన మీరెల్లరు యుద్ధసన్నద్ధులై నిపుడే రండి

(నిష్క్రమణము.)

తృతీయరంగము.

చిత్తూరు.

భైమాదేవి - పద్మిని - కుముదిని - లక్ష్మాంబ - పురస్త్రీలు.

భైమాదేవి:—(లేచి) వీరక్షత్రియసతీమణులారా! వీరమాతలారా! ఇప్పుడు మ పురికిని మనకును సంభవించు సంక్షోభము మీకెఱింగిన విషయము కావున దానిని నే వివరించి వచింపవలసినావశ్యకము ఇపుడు మమ్మేదిరించు [illegible] నమతాపలంబకులు. అస్మత్స్త్రీల మానమర్యాదలను గౌరవించువారు కారు. మద్యమాంససేవకులు కావున మదనపిశాచాలంబితులు. ప్రాణము యినవదలి మానాభిరక్షణము మానితులు [illegible] విషయము క్షత్రియాంగన లెల్లరు తెలిసినదిగా అయినను మనకొక [illegible] తెలియనివారుకలరని నేనెన్ని [illegible] మీకుఁ దెలుపఁ గోరెదను. పూర్వము [illegible]

పద్మిని లోకోత్తర సౌందర్యవతియని యెఱిఁగి అల్లాయుద్దీనను వాఁడు మనపురిపై దండెత్తి మనక్షాత్రియులనెల్లరఁ జంపి యాసతీమణిని గొనిపోవఁ బురముఁ బ్రవేశించెను. పద్మిని పురంధ్రీమణి కావున క్షత్రియాంగనలనెల్లను మానాభిరక్షణ మార్గము బోధించి చితి నేర్పఱిచి వారితోఁగూడఁ దానును బడి సద్గతినందెను. క్షత్రియాంగనలమానము కాపాడెను. క్షత్రియస్త్రీల పాతివ్రత్యము స్థాపించెను. క్షత్రియవనితల కెనవ భూతలమున నెగను లాగొనరించెను. క్షత్రియతరుణులు తమ గౌరవంబు రక్షించికొను మార్గ మిట్టిదియని మార్గదర్శకురాండ్రయ్యెను. ఇది సంభవించి మూడువందల సంవత్సరములయ్యెను. మరల యిప్పటికి ముప్పది సంవత్సరముల క్రిందట బహాదూరను డీపురి నాక్రమణఁ జేయఁబడినప్పుడు మనరాణి కమలావతి పదమూఁడువేల క్షత్రియాంగనలఁగూడి యగ్నిప్రవేశమొనరించి మనజాతిమర్యాదఁ గాపాడెను. సోదరీమణులారా! ప్రస్తుతము మనకంతకంటె హెచ్చుగహీనస్థితి సంభవించుటకు తటస్థించినది కావున మీరెల్లరు నేకభావముగలవారై పావకునకు నాహుతియగుటకు సిద్ధపడియుండవలెను హా!

చం. వీరసతులార! వీరవరవర్ణినులార! విరోధులీపురిన్
జొరఁబడి సర్వసంపదలఁ జూఱగొని మమ్ము వధించి, యక్కటా!
పరిభవమొందఁ జేయుదురు పాడిదొలంగుచుఁ గాన యిత్తఱిన్
బరసుఖముల్ దలంచి మనపద్మినిఁ బోలఁగ మీకుఁ జెల్లదే?

కుముదిని:— మాతా! పతితోఁ బరమను సరించిన సతికదా పతివ్రత. పతిసహితముగ సద్గతినందినతఱి, సతి, చితినంది సద్గతిఁ జెందుట సహజముగదా?

కం. పతిపరగతి నందినతఱి
సతిచితినందుట కాదె సద్గతి క్షితిలో?
పతిఁ బాసి క్షితిని నిలిచెడి
సతిసతియే? చలనసహిత శవమగుఁగాదే.

మాతా! అట్టి పద్ధతి సంభవించినసమయమున, కీలికీలలందఁ బడుటకు మా శారీరములన్న పవన సంబంధపరిమళంబు పారశీకులు పవనబలపఱంబున మార్కొందురుగాని మాకుభయమైనఁ జాడఁజాలుదురా? అట్టిసందేహంబు మీకుఁ వలదు. నిర్భీతిని మనపురుషులు వైరులను ద్రోలిన జయలక్ష్మినందినమ్ము. కానిచో ముక్తినందుదుము గానిమ్ము.

జైమాదేవి:— సోదరీమణులారా! అటులైనఁ జితిసిద్ధపఱచియుంచెద. కోటవాకిలి తెఱచి మనవారు యుద్ధమొనర్చుచు వైరులు ప్రేలోఁ గూలఁబడు సూచన మీరుగనిన [illegible] మీరా మారణకర్మంబొనర్చి మానము గాపాడికొనుడి. నాఁడుఁ జేయుచుదగినన్ని [illegible] సన్న యది. నేఁ బోయివచ్చెద.

ఇతరస్త్రీలు:— మేమును సిద్ధమే.

(నిష్క్రమణము.)

తురీయరంగము.

చిత్తూరు - అక్బరు సేన.

[కోటలోను కోటపైనను హిందువులసేనయుండును. కోటవెలుపట అక్బరు పాదుషా, యతని సేనయుంచి కోటపైనుండువారిని కాల్చుచుందురు. కొందఱు కోటపైనెక్క యత్నించుచుందురు. కొందఱు కోటచుట్టుకొందురు. ఇటుజరిగినపిదపఁ గోటవాకిలి తెఱవంబడును. హిందువులకు మహమ్మదీయులకు యుద్ధము జరుగును. యుద్ధమున జైమాదేవి పద్మిని పట్టా యనేకులఁ జంపి తాము నత్తురు. హిందూసేన సకలము నశించును. తురకలు పురిఁ బ్రవేశింతురు. లోఁగా క్షత్రియాంగనలు పసుపుఁజీరలుగట్టుకొని యగ్నిలోఁ బడుచుందురు. అక్బరు దానిం జూచి జాలిఁ జెంది]

అక్బరు:— క్షత్రియాంగనలారా! వీరమాతలారా! పరమపతివ్రతలారా! మీసాహసమేఁ కఁ జాలించుఁడు. మీ మర్యాదకేలోపము కలుగనటుల నే రక్షించెద. భయపడకుఁడి. చితిలోఁ దుముకుట నిలుపుఁడి. అయ్యో! వలదు. వలదు. ఇంతటి మారణకర్మంబు వలదు. నిలుఁడి నిలుపుఁడి.

(స్త్రీలందఱుఁ జితిలోఁ దుముకుదురు.)

హా. హా. క్రూరకర్మంబున నింతకన్న హెచ్చైనదిగలదా? ఔరా క్షత్రియస్త్రీ సాహసము!

శా. ఔరా! క్షత్రియజాతి నీతివిధి! మేలౌరా తదీయాంగనా
ధీరత్వంబు! కనంగఁ జిత్రమగుఁగాదే! సాహసం బెంత! యీ
నారీరత్నము లెల్లఁ బ్రాణముకన్నన్ మానమే మేలటం
చీరీతిన్ జితిఁజొచ్చిరాహా! కనలేమీ జాతిసామ్యంబిలన్.

హా! చూడసహ్యంబది. నేనెలుదారిని నిట్టిక్రూరకర్మంబు జరుగనటులఁ జూచెద. ఏమీ! విధికృతంబున ఒకతెను గుపతి చితిఁగలసినపుత్రావ, విధిసలోపంబుగ సతిచితిఁగలయనేల? ఇది హిందువుల నీతివిధిగనుండినను నాయావత్శక్తి దారివోసి, సర్వప్రయత్నములొనరించి, యీ ప్రాణఘాతకమారణకర్మంబు నిలిపెద. నా కార్యంబయ్యెను. నేఁడింకనుండి చేయునదేమి? ఈ యుద్ధమునందు జైమల్, పట్టా, జైమాదేవి పద్మిని వీరన్యాయ సాహసంబొనరించిరి. కావున వారిప్రతిమలు సలిపి యీ కోటవాకిలి నిలిపెద. పోయెద.

(నిష్క్రమించును.)

ప్రవేశము - రామసింగు - లక్ష్మణసింగు.

లక్ష్మణసింగు:— ఇదటకలిగిన యుద్ధమువలనఁ జూచితివిగదా? ఇఁక మనము మనయుద్ధపరికిపెట్టి మనరాజుగారికి వార్త నొసంగుటకు తెలుపుదము.

రామసింగు:— లక్ష్మణసింగు! మనవారినాశనము మేమెట్లు చూడఁగలను? అయ్యో! క్షత్రియ [illegible]? హా. హా! క్షత్రియకులాంగనలందఱు చితిఁగలసిరే?

లక్ష్మణసింగు:— [illegible] పోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)



ప్రతాపాగ్నిరీయము

తృతీయాంకము - ప్రథమరంగము

ఉదయపురి.

ఉదయసింగు - ప్రతాపసింగు - సుక్తి - జగదేవ - కుబేరసేన్ - రామసింగు లక్ష్మణసింగ్.

ఉదయసింగు:— (కుబేరసేనుం జూచి) సచివవరా! ఈ ప్రాయమందు జరుగు యుద్ధములు ఎవరిని మించెనో? ఆ వార్త యేమయిన నీవు వింటివియో?

కుబేరసేన్:— మహాప్రభూ! ఏదియు నేనేమియు వినలేదు. అచటికిఁ బంపిన చారులింకను రాలేదు.

(రామసింగు లక్ష్మణసింగు ప్రవేశింతురు.)

రామ లక్ష్మణసింగులు:— (లేచి నిలిచి) మహాప్రభూ! వందనమ్ములు.

ఉదయసింగు:— చారులారా! చిత్తూరు సమాచారంబేమి?

రామసింగు:— మహాప్రభూ! తెలుపుటకు వ్యాకులంబగుచున్నది. మనవారి కార్యమెల్లయు చెడిపోయెను. జనులు నశించిరి.

లక్ష్మణసింగు:— శ్రీ [illegible] పురము పాడుపడెను.

ఉదయసింగు:— (ఏడ్చుచు) దూరాలోచనా కుబేరసేన్! ఆ పాపపురోహితుల [illegible] గాదగినపని వాయునది.

వీరటఫలంబు తామనుభవించిరి గర్వముచేత క్షత్రియుల్
సకలము మన్నించిక సాహసమిత్తెఱఁగా పటరచు వా
రకపలుకులు [illegible] నిరాకరించి రా
[illegible] ప్రాణముల్ వోవఁగన్.

వారికిఁ గాదగిన శాస్తియాయెను. నేఁడు కదా సామాన సంపదమందానందంబు చెందెను.

(ప్రతాపుఁడు [illegible] విడుచును.)

(సుక్తి [illegible])

ఉదయసింగు:— అయ్యో! అయ్యో! [illegible] మా పిచ్చియొక్క [illegible] చెడిపోయెను. నేఁడు [illegible]

సుక్తి:— తండ్రీ! క్షత్రియ [illegible] వారు నగరా?

శా. ఏమిరా! భూమిని [illegible]
నీ మేనుగలిసి [illegible] సిద్ధించిన [illegible]

భూమిన్ [illegible] రుధిరప్రవాహమును సంపూర్ణంబు [illegible]
భామల్ ప్రేలుచు నింతనుండఁగలరే ప్రాణంబు [illegible]?

ఉదయసింగు:— ఔరా పౌరుషము! (నవ్వుచు) అటులయిన నీవును [illegible] యుద్ధమెందుకు. అప్పుడు కదా నీపని తెలియును.

ప్రతాపుఁడు:— (లేచి) తండ్రీ! క్షత్రియజాతికి దుష్కీర్తి వచ్చునట్లు [illegible] పరిహాసంబులు పలుకుట పాడిగాదు.

చం. పలుకకుము మీరిట్లు జనక! ప్రామకీర్తి [illegible]
దలఁకక వైరులన్ గవిసి ధైర్యము నీడక పోరు సల్పఁగాఁ
గలుగు యశంబు కాని యుడఁ గాంచలేక వనమున్ [illegible]
గలుగునె? [illegible] మామదిన్.

నాయనా! నీయెదుట హెచ్చుపలుకులు [illegible] క్షత్రియధర్మంబులు [illegible] మానుమని వేఁడెద.

ఉదయసింగు:— ఏమి మందబుద్ధులారా! నన్నా మీరెదిరించి మాటలాడినది? ఈ బుద్ధి మీకెవరు నేర్పిరి?

ఉ. ఎదిరించి నన్నిట్లు బల్కి [illegible] ధర్మముల్
పలుకుచు నాకు [illegible] సాహసంబు? ఛీ
పదరకుఁడి హితంబులిఁక ప్రాణముఁ [illegible]
యెదుటను నిల్వఁ [illegible]

మూర్ఖులారా! మానముపహించి యుండుటనుండి [illegible].

సుక్తి:— తండ్రీ! మానము వహించి పోవునంతటి [illegible] మానము మానినులకు భూషణముగాని పురుషులకుఁగాదు.

ఉ. మౌనము వారిజాననల మానధనంబగుఁ గాని వాలుచేఁ
బూనినవానికిన్ దగునె! భూభుజలక్ష్మము గాంచువానికిన్
[illegible] శూరత
గానని వాఁడు క్షత్రియుల గర్భముచేటగుఁగాదె ధారణిన్.

ఉదయసింగు:— (కోపముగ) ఓరీ [illegible] నీవిఁక ప్రాణంబునుండిన [illegible] చెప్పుటయుగాక నా రాజ్యంబునకుఁ గీడు [illegible] కావున నీవు [illegible] నిన్ను వధించెద. [ప్రతాపుని జూచి] ఓరీ [illegible] [ప్రతాపుఁడు కోపముగ [illegible]]

జగదేవ:—అవ్వా! నా చిన్నతనమునకతి [illegible] నేను పుత్రహీనుఁడను. "అపుత్రస్యగతిర్నాస్తి" యను వచనము నా మానసంబెల్ల కాలంబునఁ గలంచుచుండును. కావున నీ [illegible] నాకు వానిని పుత్రభిక్షగ నిచ్చితివేని నానంతరము సుఖమునను౦దెద.

ఉ. సోదరనిన్ను వేఁడెదను సుస్థిరనే గొనిపోయి పుత్రుఁగా
నాదరమొప్పఁ బ్రోవుమది నాకొసఁగుము పుత్రహీను నన్
సోదరతన్న [illegible] సమ్మతిసేసుతుఁ బుత్రభిక్షగా
మోదమొసంగ నాకిడుమ [illegible] ప్రోవుమా.

[అనుచు మ్రొక్కును.]

ఉదయసింహుఁడు:—జగదేవా! నీకేల యీ పుత్రేషణ? గర్భమునఁబుట్టి తలిదండ్రులచేఁ బెంపఁబడిన సుతులు హీనగుణులయి కృతఘ్నులై వచ్చి తలిదండ్రుల [illegible] మానసంబు కలంచుచుందురు. పుత్రహీనులకుఁ బుత్రులు లేమి దుఃఖంబొక్కటితప్ప మఱియేదియు వారిని బాధింపదు ఇదియెఱుఁగుము. నీవన్నియు నెఱింగియు నీవు భ్రాంతి నీకుఁ గలదేని యీ దురాత్మునిఁగొని పోయి రక్షించుకొనుము. ఇప్పుడే నానుండి వానిఁ దీసికొనిపొమ్ము. కృతఘ్నుఁ [illegible] కావున వీనిముఖావలోకనము నేఁ జేయనొప్ప.

జగదేవ:—[కుమారుని [illegible] నిష్క్రమించును.]

ఉదయసింహుఁడు:—[illegible] మూర్ఖులయిరి. ఇప్పటిస్థితిలో వీరు నా రాజ్యమేల నర్హులు కారు. నాకు వార్ధకము సంభవించెను. ఈ రాజ్యమెటుల నిలుచునో తెలియకయున్నది. చింతించి ప్రయోజనంబేమి?

[నిష్క్రమించును.]

ద్వితీయరంగము.

ఉదయపురము - రాజగృహము.

ఉదయసింహుఁడు - శ్యామలాంబ.

(ఉదయసింహుఁడు [illegible] శ్యామలాంబ [illegible])

శ్యామలాంబ:—[illegible] నా [illegible] బాధించిన కార్యమేమి?

ఉ. శ్రీనాథ! యనాథగా [illegible]
[illegible] భువినిల్వఁగ [illegible]
[illegible]
[illegible]

ఉదయసింహుఁడు:—(కన్నులు తెఱచి) ప్రేయసీ! కన్నులుగార్పఁదేల? [illegible] తెలిపెదవుగాక. యిటు దుఃఖించినఁ బ్రయోజనంబేమి?

శ్యామలాంబ:—నాథా! [illegible] నే ననాథనయ్యెద నేయని చింతించెద.

చం. ననువిడిచీవు పోయినను నాగతియేమి? యనాథనైన నే
గని యిటురమ్ముటంచుఁ బలుకంగ క్షితి లేరొకరైన నెట్టులన్
తనయుఁడు జ్ఞాతివర్గమున దక్కనొ [illegible] నృపాలకా!
కనికరముంచి యొక కార్యము సేయఁగ నిన్ను వేఁడెదన్.

ప్రాణపతీ! [illegible] జరలోకప్రాప్తి కలిగెనేని యీ [illegible] కొమారుని జగ్గమల్లుని మాటలాడువారెవరు? జ్ఞాతివర్గమున [illegible] "జ్ఞాతిర్వేదనలేనికి" యనునది తప్పగునా? [illegible] గలఁడా? నాథా! ప్రాణపతీ! [illegible] నాయకా! దీనురాలి మొఱవిని కరుణ [illegible] పట్టంబు నా పుత్రకుఁ గట్టునట్టు లాజ్ఞయిమ్ము. ఇదే నిను వేఁడెద.

ఉదయసింహుఁడు:—శ్యామలా! [illegible] చింతింపకుము. నీ కోరిక సఫలంబు సేయ సర్వప్రయత్నములు సలిపెద. మనజగ్గమల్లు రాజ్యంబు దక్కించుకొనుట కష్టసాధ్యంబగును. [illegible] ప్రతిమ [illegible] కావున నా [illegible] సచివవరునాలోచించి కాఁదగిన కార్యంబు [illegible] నెరవేర్చెద. నీవు పొమ్ము.

(నిష్క్రమించును.)

తృతీయరంగము.

ఉదయపురము [illegible]

[illegible]

లక్ష్మణసింగు:—అటులైన జగమల్లునని కుదముట్టినట్లుకదా?

రామసింగు:—మాటమాత్రమునఁ గార్యము ముగియునా? వాదయసిన వెలివాదలేక యుండునా? ఉన్నారుకద మనవారుకొందఱు, లోలోగా జగడము బెట్టి కన్నులఁ జూచుచుందువారు. జగ్గమల్లు తల్లిదిక్కువారు కొందఱువచ్చియున్నవారు. వారిలో మనవారుకొందఱు, చేరినారు. నేఁడు ప్రతాపునకుఁ బట్టంబుగట్టఁబడును. అందఱు రావలయునని ప్రతాపుని పక్షము నవలంబించినవారు చాటింప నాజ్ఞయిచ్చినారు. అటేరీతిగ జగ్గమల్లువిషయంబు చాటింప వానిదిక్కువారాజ్ఞ యిచ్చినారు. ముఖ్యము సంతోష సమయంబుననైతము సంగరంబు సంభవిల్లునని తోఁచెడి.

లక్ష్మణసింగు:—ఎవరేదిక్కుననుండనీ ప్రతాపుఁడు రాజ్యము వదలువాఁడుకాఁడు. వాఁడెదురుపడి నిలిచినపుడు వీరానిలుచువారు? సింహమెక్కడ? బక్కనక్కయెక్కడ? ప్రతాపుఁడు రాజయిన క్షత్రియుల పౌరుషము దక్కును. జగమల్లు రాజయిన క్షత్రియులకు నిండ్లు వాకిండ్లు దక్కను.

రామసింగు:—ఎవరికేమిదక్కినను మనకేమో సేవకవృత్తితప్పదుగదా? ఈ యధికప్రసంగములు మనకేల? రామాయస్వస్తి. రావణాయస్వస్తి యని యుందము. ఎవరురాజయిన వారినిఁ గొలుతము. నిజమా? కాదా?

లక్ష్మణసింగు:—నిజము. నిజము. ప్రొద్దుపోవుచున్నది. మామా పనులకుఁ బోవుదము రమ్ము.

(నిష్క్రమము.)

తురీయరంగము.

ఉదయపురము - ఆస్థానమంటపము.

ప్రతాపుఁడు-జగమల్లు-పురోహితులు-రామభట్టు-లక్ష్మణభట్టు - కుబేరసేన జయదేవ - భీమజి- శేషజి - కృష్ణసింగు - చాందుసింగు - సర్దార్సింగు. బలవత్సింగు - విక్రమసింగు.

[సింహాసనము మధ్యనుంచి కుడిప్రక్కనఁ బ్రతాపుసింగు పక్షమవలంబించినవారును గుడిమప్రక్కను జగ్గమల్లుపక్షమవలంబించినవారును గూర్చునియుందురు.]

లక్ష్మణభట్టు:—(లేచి) సభాసదులారా! శుభముహూర్తంబు మీఱుచున్నయది. ఆలస్యమేల? ఉదయసింగుగారి మరణశాసనమురీతి జగ్గమల్లునకుఁ బట్టంబుగట్టుదము. పట్టాభిషిక్తుఁ డగుటకు రాజుగారి శవసంస్కారమునకు పూర్వము లేకయుండును.

(జగమల్లునింజూచి)

కం. లెమ్మా జగమల్లు తిలకము
గొమ్మా ఫాలమున నుంచికొమ్మా యానం

దమ్మున సింహాసనమున
రమ్మా యెక్కింతు మనమురంజిల్లంగన్.

జగమల్లు! ఆలస్యమేల? లెమ్ము.

రామభట్టు:—ఏమీ! లక్ష్మణభట్టు! నీ తెవఁడవు. రాజపురోహితుఁడవై తెలిసియుండియు నీవా రాజును జేయువాఁడవు? ఔరా! గర్వము! ఈ రాజ్యమునకు జగమల్లెవరు? కనకము కనకసింహాసనంబునకుఁ దగునా? రాజునకుఁ బెద్దకొమారుఁడు వీరప్రతాపుఁడై ప్రతాపుఁడుండ, వానినిఁ గాదని సింహాసనంబుగొనువారెవరు? సింగమునోటఁబడిన యామిషంబుఁ గరిశాబకంబు కొనఁజాలునా? తరుశాఖలోఁబడి ధరణీపాలుఁడు మరణశాసనంబు వ్రాసినమాత్రాన తరణివంశసరణి తప్పఁగునా? ఏలయీ వదమాటలు?

(ప్రతాపునిఁ జూచి) రాజకుమారప్రతాపోద్దీపా! క్షత్రియాన్వయప్రదీపా! వీరప్రతాపా! ప్రతాపా! లెమ్మా.

కం. లెమ్మా! ప్రతాప! తిలకము
గొమ్మా ఫాలమున నుంచికొమ్మా! యానం
దమ్మున సింహాసనమున
రమ్మా యెక్కింతు మనము రంజిల్లంగన్.

ప్రతాపా! లెమ్ము. ముహూర్తంబు మీఱును.

చాందుసింగు:—(లేచి) ఏమీ! బ్రాహ్మణా! నీకేమేలఁజాలు జగమల్లు మీవారు రాజ్యమేలఁజాలఁడా? వాఁడు క్షత్రియుఁడు కాఁడా? రాజపుత్రుఁడు కాఁడా? రాజుగారి మరణశాసనంబు దిరస్కరింపనగునా? ఇది హితబుద్ధి కాదు. అధికప్రసంగములు మాని తమ్ముఁగ జగ్గమల్లునకుఁ బట్టంబుగట్టనిమ్ము.

ప్రతాపసింగు:—(కోపమున లేచి) ఏమీ! క్షత్రియాధమా!

శా. ఏమీ! క్షత్రియ! యేమిమాటలివి! యేకీ కాంతునీ [illegible]
మామాలావాదముఁ దీర్తువో తెలుపుమా మాన్యుండవై లేని! యీ
నామాన్యంబును నాకుఁ గాదనుచు భూనాథుండు [illegible]
[illegible]

జగ్గమల్లు (లేచి కోపమున)

శా. వాలున్ బూనిన వాఁడువీవొక్కఁడవా? వహ్వా! యిటుల్ [illegible]
[illegible] పోటువాక్యముల రాజ్యంబేలఁ [illegible]
[illegible] క్షత్రియాన్వయమునన్ [illegible]
రాలేరవ్వీనమాత్ర రాజ్యమటులన్ [illegible]

ప్రతాపా! నీ ప్రల్లదంబులు చాలింక. మరణాంధుడీ మరణశాసనమునిచ్చె నేమరాజును. అదికాదు [illegible]గాదు. ఈ సింహాసనాధిష్ఠానము రాజచిహ్నముకావున దానికి సేవస్తుందను. వీరిరివి వృథా కలహంబుజెందకు.

ప్రతాపుడు:—జగ్గమల్లు! భుజబలంబు లేనివానికి మరణశాసనంబు మరణమని తెలియుము. మరణశాసనబలముచే నీవు రాజువైతేని యీ కృపాణధారాబలమున నీకుడు దండంబుగల్పించి నీ శాసనసుదుము. ఏదీ! చూతద. నా కెదురొడ్డువాడెవరో? (అని సింహాసనమెక్కును)

(జగ్గమల్లు నతని నడ్డగించుటకు లేచి కరవాలమునెత్తును. ప్రతాపునిదిక్కువారు వారినెదిరింతురు.)

కుబేరసేనుడు:—రాజపుత్రులారా! క్షత్రియకులోత్తములారా! మీ మీ కలహంబులు మానుడి. గతవర్మంబు పూనుడి. ప్రస్తుతస్థితిగతులు వాలోచింపుడి. వృథాకలహములం బెంపకుడి రాజుగారు వృద్ధులై తమరాణిగారి దుఃఖంబుం జూడజాలక వా యువుటక్షై మరణశాసనంబు వ్రాసిరి. అయినను కులాగతధర్మసరణిం దప్పింపవారివశము గాదు. ఈ ధరణి క్షత్రియకుల సంభవులకెల్లరకుం జేరినది కాని యొకరిసొమ్ము కాదు. క్షత్రియులు భుజబలాభరణులు. భుజబలాఢ్యులు సింహాసనార్హులు. సింహాసనార్హులనే జనులు రాజుగ నియమించుకొందురు. నిశేషజననియామికాధికారమే రాజత్వము. ప్రస్తుతస్థితిగతు లెల్లనాలోచించి వీరప్రతాపుడగు ప్రతాపుడే రాజ్యమేల నర్హుడని జనులెల్లరు నిర్ధరించినారు. [illegible] రణమునం బ్రాణములకైన సరకుసేయక స్థాపింప యత్నించినారు. పారసీకుల ప్రాబల్యకాలమున మనమిటు కలహించుచుండిన నో మన నాశనమునకు మనమే మార్గకర్తలగుదుము మీరందఱు దీర్ఘాలోచనయుతమతులై స్వార్థాభిమానంబు మానక క్షత్రియకులాభిమానంబు నేమఱక రాజ్యాభివృద్ధికై పాటుపడెదరని వృద్ధక్షత్రియుఁడను నేను మిమ్ము మనఃపూర్వకముగ వేడికొనియెదః

[జగ్గమల్లు పక్షమవలంబించినవారందఱు కుబేరసేనునిపైగల గౌరవమున తమ యుద్యమము విరమించి కొనుచుం గూర్చుందురు.]

జగ్మల్లు:—క్షత్రియసోదరులారా! మీరు రాజ్యవాక్యాధికారులు. మీ యాజ్ఞోల్లంఘన మొనరింపలేను కావున మీ సరసనే నుండెదను. ఈ దురాత్ముడు ప్రతాపుడెట్లు తనరాజ్యము నిల్పుకొనునో చూచెద.

ఉ. పాడిదప్పి తండ్రి రాజహితవాక్యము తుచ్ఛముగాను జూచి యీ
నాఁడు ధరాధిపత్యము [illegible] నొసంగక విక్రమాఢ్యుఁడే
నాడు భరింప యోగ్యుఁడని నానయు విడుమునాడ [illegible]
పాడుదురే మొచూచెదను పాడుతురుష్కులనుండి, రాజ్యమున్.

[అనుచుం గోపమున లేచిపోవును]

కుబేరసేన:—నా తండ్రీ! ఇక ప్రతాపసింహునకుం బట్టము కట్ట నాలస్యమేల? [భిల్లనాయకుని జూచి] భిల్లనాయకా! ఈ [illegible] రక్త తిలకము నలంకరింపుము!

భిల్లనాయకుఁడు:—[లేచి ఖడ్గమున వ్రేలు కోసి రక్తముతో తిలకము దిద్దును]

కం. మేవార్ రాజ్యము జేలిన
మీవారికి శుభముగలిగె మిక్కుటముగనే
దీవరుల రక్త తిలకం
బావర శక్తంబుగను యిందుమనోనాటక.

[అనుచుఁ బ్రతాపుని నొసట రక్త తిలకంబునుంచును.]

కుబేరసేన:—[లేచి కిరీటంబుం జేకొనికొని]

గీ. దీప్తిగనెనేడి యాశిలాదిత్యునంది
బహుళయశమేది యార్జించె గుహుల్ంబొంది
భూపతిత్వంబు నేడిక నెవ్వనరిది
యుట్టిమకుటంబు నీవందుమా నృపాలా.

[అనుచు మకుటంబు శిరముపైనిడును.]

రామభట్టు:—

ఉ. స్వస్తి, సమస్తవైరిజన సాధనయోగ్య కృపాణపాణికిన్
స్వస్తి, సమస్తదేవ గణసాధన యోగ్యసుకర్మశాలికిన్
స్వస్తి, సమస్తభూమిజన సాధనయోగ్యమృదూరు వక్త్రికిన్
స్వస్తి, ప్రతాపభూపతికిఁ బావనమూర్తికి భవ్యకీర్తికిన్.

[అనుచు నాశీర్వదించి యక్షతలుజల్లును]

ప్రతాపుడు:—[లేచి]

ఉ. సోదరులార! మీరుబలు సొంపునహింపగ రాజ్యసంపదన్
సాదరమొప్ప నిచ్చితిరి చాలదునాకిది సత్కృపామతిన్
క్షేమము చూపకేతజేనిం బ్రీతిని సేవనొనర్తు కర్మలం
బాదరమొప్ప దోడ్పడుదురంచు మిమున్ [illegible].

సోదరులారా! క్షత్రియకులాభిమానులారా! సైనికవంచాయ్యులారా! మీరు ప్రీతిని నొసంగిన రాజ్యమును [illegible] అయినను [illegible] మానసంబులు కలంచుటపాడి ధర్మంబుగాదు. అయినను [illegible] మనపెద్దలచే [illegible] క్షత్రియులకెన్నడు [illegible] అయ్యో! ఎంతయుక్షత్రియులావరికై యున్నమాటలు తమప్రాణములు [illegible] బలియిచ్చిరి? ఎంతయుక్షత్రియ [illegible] క్షత్రియకులాభిమానముగల్గు మనపూర్వీకులు తమప్రాణంబులు గోల్పోయిరి? వారి [illegible] రక్తము మనయందు లేదా? వారికిగలిగిన యభిమానంబు మాయందు లేదా? వారికి

కలిగిన క్షత్రియకుమారులము [illegible] సంభవ్యానా? [illegible] గలిగిన ధాత్రి మా శరణాలంబనమున కేగుటా? వారిం గనిన తల్లులు మీకమూకల వలె నట్టు [illegible] గారా? మా యుద్ధమానసనగరంబున మాకు నవమానకరముగ [illegible] యలు మంద మేమిటు తలవంచికొని చచ్చినవారింలలో బడియుండగలమా? పూజనీయులైన మా దేవాలయములం గొల్చి మా యువతులు మా విగ్రహముల [illegible] నాయువు నుండియు [illegible] భూభుజులకేలుకుమా? మా యొక్క ధనంబు దొంగిలించినది యొకటియు చాలక క్షత్రియకులాంగనల మానధనంబు దోచు నీచుల పీచమడంగ ద్రొక్క కనులార జూచుటకు క్షత్రియులందరు చావక పోయిరా? అకటకటా! ఆ నిర్భాగ్యులు జోధపుర అంబరు రాజులు [illegible] కులధర్మము గాల్చి రంకుల ధన్నాంబపలంబించి యీ పాతకీకుని యుద్దగామునకై తమయాండబిడ్డలను [illegible] జేసి వానిసేవకావృత్తిని నిలచిరి గదా! క్షత్రియులకింతటి హీనదశవచ్చునని కలనైన మీరు తలంచియుంటిరా? భ్రాతృవరులారా! ఈ యవమానకరంబగు వార్తవినుటకు నాకు సిగ్గయ్యెను. ఇట్టి యవమానంబు మా రాజ్యంబునకు ప్రాప్తింపకుండు లాగు మన మెట్టిన మేకవాక్యతంగల్గి యొక్క మతిని బూని సర్వప్రయత్నములు సలుపవలయును. నా తాత్పర్యంబున మీకంద ఱేకీభవింతురేని నాకు మీకంద ఱేకమతిని మీ సైన్యసాహాసంబులచే సాహాయ్యపడితిరేని మ్లేచ్ఛరాజవారి దేశమునుండి యీ పాతకీయులు పారులాగోనరించెద.

(అందఱు నొక్కతి సమ్మతి సమ్మతియని పల్కుదురు)

సోదరులారా! మీ సమ్మతివాక్యంబు నాకు నమ్మోదకరంబు. మేవార్ రాజ్యంబిప్పుడు శత్రు హైనిర్ధనతకో [illegible] యున్నయది కావున నున మెల్లరము రాజభోగములను త్యజించి [illegible] వలెను. [illegible] చిత్తూరునగరంబు సాధించునంత వఱకు మనము భోజనాదులకు కనకరజత పాత్రలుమాని విస్తరలో భుజింపవలెను. మెత్తని పత్తలతే [illegible] మాని [illegible] ఆ దుర్గములనో [illegible] పవలెను. పర్వత [illegible] మనము [illegible] నేను [illegible] ధ్వనింది [illegible] చిత్తూ [illegible] నా సర్వ [illegible] సేకెనియుండ [illegible] గలెను. [illegible] క్షత్రియ [illegible] మాయము సేయు [illegible]

([illegible])

[illegible]:— మహాప్రభూ! [illegible]
[illegible]

ప్రతాపసింగు:— సచివవర్యా! [illegible]

రామభట్టు:— మహాప్రభూ! మీ వెంట వేటకు నేను రాదలసినదే? [illegible] మంత్రకార్య [illegible]

ప్రతాపసింగు:— బ్రాహ్మణోత్తమా! మీరును రమ్ము (సభాసదులం జూచి) పోయిరండు! నాకై మీరల నిరాశ ప్రార్థనచే. మీమీయిండ్లకు బోయి [illegible] నేను బోయెద.

(నిష్క్రమింతురు.)

షష్ఠమరంగము.

ఉదయపురికి జేరువయరణ్యము

ప్రతాపసింగు - సుక్త - రామభట్టు - వేటగాండ్రు.

[సుక్త యొకదిక్కునుండియు "ప్రతాపు" డొకదిక్కు నుండియు నొకమృగమున కై బాణముగిడి వచ్చి యిరువురు దాని పైశరము వేయనది చచ్చిపడును. వారిరువురు సమీపించి]

సుక్త:— సోదరా! ఈ మృగంబు నాచే జంపబడినది కావున దీనిం దీసికొని వల్లను. ఇది నా సొమ్ము [illegible]

ప్రతాపుడు:— సుక్తా! ఏమిమాటలాడెదవు? దూరమునుండి నేనీ మృగమును గని దాని వెంబడించి యీ నా శరమునం జంపినదాని నీవు గోరుట తగదు. ఇది సర్వము నాదు.

సుక్త:— ప్రతాపా! నీవేమిమాటలాడెదవు? పొదలో నొదిగియున్న మృగమును నేచూచి యుండికొల్చి [illegible] వెంబడిపడగిడి యీ నా శరమున జంపితిని దానిని నీవు కోరుట ధర్మము గాదు. రాజధర్మములు జక్కగ నడిపెదనని నీవాడినమాట యీ రీతిగానా నీవు నడుపుదువు?

ప్రతాపసింగు:— సుక్తా! నీవు మితిమీరి మాటలాడకు. అధికప్రసంగి విగాకు. రాజానగు నేను ధర్మంబు సలుపుదునని యెన్నిటిపై యా? అధికంబులాడెదనని తలంచితివా?

సుక్త:— ప్రతాపా! ఎన్ననేల! తలపనేల? రాజయినమాత్రాన సహజగుణంబులు పోవునా?

ప్రతాపు:— ఓరీ! పొగరుబోతా! హెచ్చరిక. తరతమంబులు దెలిసి పలుకుము. మితిమీరెదేని నీ శిరము ద్రుంచెద.

సుక్త:— ప్రతాపా! ఎంతటిపోటుమానివి? నీ శరమున కంటె నా శరము [illegible]? నీ శిరము నా శరధారలకు [illegible]

ప్రతాపు:— అట్టులయిన నిలువుము. నీకొఱకు [illegible].

(అనుచు నిరువురు కత్తిదూసి నిలుతురు)

రామభట్టు:— (నడుమ [illegible] నిలిచి) హా హా. వలదు వలదు.

చ. వలదిక పోరుచాలు పలవంతలు [illegible]
కలహము బెంప రాజ్యమున గల్గు నుపద్రవకోటి వెల్లగా
వలము బలమ్ము జూపగను శత్రువులకు గతియౌ [illegible]
కలతలు చెల్లునే! యొక మృగంబున కై [illegible]

(ప్రతాప! సోదరులతో యుద్ధము సమ్మతము గాదు (సుక్తుని [illegible]) సుక్తా! [illegible] [illegible] రాజున్ ధిక్కరించి పలుకుట ధర్మమా? [illegible]?

సుక్త:— ఓరీ! పిచ్చిబ్రాహ్మణుడా! నీ [illegible] ప్రతాపసింహు [illegible] అర్థమునిలువ [illegible] వా[illegible]గోరకు [illegible] నేదలను.

ప్రతాపు:— బ్రాహ్మణోత్తమా! ప్రాణహానికలుగునట్లు యీపాపాత్మునితో జోలికేల పోయెదవు? వదలి నీ దారినిఁబొమ్ము.

(అనుచు మొలవాలెత్తుచుండు.)

బాపుభట్టు:— రాజోత్తమా! రాజకుమారా! ఈచక్రవర్తి ధర్మంబు నేఁగనుఁగొనఁజాలను. నను ధిక్కరించి మీరు యుద్ధమాడఁదలంచితిరేని యీనాశవమ్మువైపు నిలిచి సంగర మొనర్చెదను.

(అనుచుఁ బిడిచాలు పీక రొమ్ముపై బొడచుకొనును.)

ప్రతాపు:— హా హా. బ్రాహ్మణోత్తమా! వలదు. ఇంతటిహత్య వలదు (అనుచుండ బ్రాహ్మణుఁడు మరలఁ బొడిచికొని క్రిందఁబడును.)

హా హా. పాపము పాపము. బ్రాహ్మణహంతకుండ నైతిని.

(ప్రతాపుని ఖడ్గము వచ్చిపడును.)

(సుక్తసింహుని) ఓరీ పాపాత్మా! ఎంతటిపాతకంబునకు నన్నుఁ బాలుఁజేసితివి.

ఉ. భూపతినైన నన్నుఁ బరిపూజితుఁ డంచుఁ దలంపకీవు నా
నాపతిభాషణంబు లనుచున్ గనుచుఁ జేసి, యీ
శాపనవద్యచాత్రునకు దారిసి జూపితివక్కటా! మహా
పాపము నీకతంబునను బ్రాప్తిలెఁ బ్రోల్వెడ వెళ్లుమాయిఁకన్.

ఓరీ! సుక్తా! నీవిందుండఁ దగదు. నాప్రోల్వెడలిపొమ్ము. నాపురమునందుఱడినచో ననేక కలహంబులకుఁ గారణంబగును. దానినుండి రాజ్యమునకు బాధఁగలుగును. నీవేకతంబున నైననాప్రాంబుఁ జొరదు. హెచ్చరిక.

సుక్త:— ప్రతాపా! భూమిపాలుఁడనే ననుచు గర్వించి పలుకకుము.

ఉ. మాటలు మార్గణంబులయి మానససీమను గ్రుచ్చుఁగావునన్
మాటికిమాటికిన్ బిరుదము మాటుచుఁ బొమ్మని పల్కఁబోలునే?
[illegible] సాధుఁగల సైన్యము తోడను వైరమైతి మీ
వాటికి మాటలేలయిఁక నాకును నీకును నేఁడు పోరగున్.

ప్రతాపా! మంచిది. నేఁబురము వెడలి పోయెద. ఈపురమున నీవెటులుండెదవో చూచెద. కాలము వచ్చినపుడీ మాటఁదలంచికొని యేడ్చెదవు.

(అనుచు నిష్క్రమించును.)

ప్రతాప:— భటులారా! ఈ [illegible] బ్రాహ్మణునకుఁ దగిన కర్మమొనరించి మీరు రండు.

(ప్రతాపుఁడు నిష్క్రమించును.)

భటులు:— (శవము [illegible] కొనుచుండ బ్రాహ్మణుఁడు లేచి) ఓరీ! దురాత్మకులారా! నన్నేల యెత్తితిరి? [illegible] బట్టలచే కొడిచికొని యీ పీరిలిగఁ బట్టికొని పడి యుంటిని. అంతయు నేఁ బన్నితినని తెలిసికొనరాదా? బ్రాహ్మణుఁడు చచ్చునా? రండు పోదము.

[నిష్క్రమణము.]



ప్రతాపాగ్బరీయము.

చతుర్థాంకము - ప్రథమరంగము.

ఆగ్బ్రనగరు.

సారోజాబాజారు - నవరాత్రోత్సవము.

అక్బరుభార్యలు (జోదుబి - చిక్కతాయి) - హిందూరాజుల భార్యలు

(సుందరాంబ - సౌభాగ్యవతి - మంగళాంబ - ప్రతాపవతి.)

(బాజారువీథిలో నాడువారనేకవినోదవస్తువులమ్ముచుందురు రాజస్త్రీలు వానినిఁ జూచుచు నాటపాటలఁ బ్రొద్దుపుచ్చుచుందురు)

(పిదప సుందరాంబ - ప్రతాపవతి యిరువురు దప్పలోలోగా నేవెళ్లిపోదురు.)

సుందరాంబ:— [దూరమున నిలిచి] [స్వగతము] దీనిమగని యభిమానంబుఁ దెగటార్ప నరయుమిది నేఁపన్నినయుపాయంబు సఫలంబయ్యెను. నా చెలులు సౌభాగ్యవతి, మంగళాంబ, జోదుబీ మొదలగువారు నాకనుసన్నవలన యెవరికిఁ దెలుపక వెళ్లిపోయిరి. ఈ ప్రతాపవతి నాచేతఁజిక్కెను. హా! హా! నేనక్బరుపాదుషాగారికి లోఁబడి మానము నమ్మి సొమ్ములార్జించితినని నా బావ పృథ్వీరాజు నా మగనిని హేళనముసేయుచున్నవాఁడఁట. మూర్ఖుఁడై మీసలేమాయనని తిరస్కరించుచున్నవాఁడఁట. ఈనాఁడీ ప్రతాపవతిని పాదుషాగారికిఁ జిక్కులాగొల్పి నా బాకు తీర్చ్యాదఁదీసెద. అదే తాటికారంతము మైలి మేనిఁ బరస్పర పరిహాసంబులకు మార్గముండదు. అదియునుఁగాక మీవార్ రాణాపుత్రియను దురభిమానవతీ ప్రతాపవతికి చాలఁగనున్నది. దీనిగర్వంబణఁచఁదలఁచెను. ప్రతాపవతి నాదిక్కు వచ్చుచున్నది. ఊరకయుండెద.

ప్రతాపవతి:— ఏమి వదినా. ఊరకనిలిచితివి? వినోదములు చూచెదమా రావా?

సుందరాంబ:— ఏమి వినోదములు పోవే. నా కాళ్లు తీయుచున్నయవి. నీకేమి వయసు దానవు. నూతనవి యుంబనినఁ దనువులమలుగుదువు.

ప్రతాపవతి:— నీ పరిహాసమునకుఁ గొదవలేదు. మన మంగళాంబ మొదలగువారు కానరారు. ఎక్కడకు పోయిరి?

సుందరాంబ:—ఏమీ! అచట లేరా? [అని వెదకి] అయ్యో! ఎంతటిదొంగ లేపారని మాకుఁ జెప్పక చేయక వెళ్లిపోయినారు. మోసగత్తెలు.

ప్రతాపవతి:—వదినే! ప్రొద్దైనది. మనము పోవుదమునమ్మా.

సుందరాంబ:—మంచిదమ్మా పోవుదమురమ్మా. ఈ నగరు చక్రబింబమువలె తోచుచున్నది. ఏదిక్కునుండి వెలి వెడలవలెనో తెలియదు. ఇదియదారి కాఁబోలు. పోయినతూరి నేనిటులనే పోయినది.

[అనుచుఁ బద్దదారినిఁ బిలిచికొనిపోవును.]

(అంగళ్లవారు తమతమయంగళ్లమూయుదురు.)

[నిష్క్రమణము.]

ద్వితీయ రంగము.

అక్రూర గృహము.

అక్రూరు - ప్రతాపవతీ - సుందరాంబ.

సుందరాంబ:—ప్రతాపవతీ! మేము భారిశప్ప్రీతిమి కాఁబోలు పాదుషాగారి గృహమిది. ఇటునుండెటు వెడలవలెనో తెలియదు.

ప్రతాపవతి:—(భీతినభినయించుచు) వదినే! మ్రన్నగతియేమి? ఎవనైనను దారియడిగి తెలిసికొనుము.

సుందరాంబ:—ఇచటనెవరును లేరే! అదిక్కుఁబోయి చూచెద.

(అనుచు నిష్క్రమించును)

(అక్బరు ప్రవేశము)

(అక్బరునుఁజూచి) వదినే వదినే [అనియాలించును]

అక్బరు:—సుందరీ!

గీ. వదినె వదినె యనుచు వాచఱచెదవేల?
వదినె యెవరునీకు? వాడ యెద్ది?
పురుషుఁడెవఁడునీకు? బువ్వుబాణి! నీవేల
కలఁతఁ జెందియిచట నిలిచినావు?

భామా! భీతిచెందకు. నేను పాదుషాను. రాజ్యమేలువాఁడను. నీవిట్టి మాటలకు జడుపకుము.

ప్రతాపవతి:—[భీతినభినయించు]

చ. ధరణీప! పృథ్విరాజునకు దారను సేవమరాత్ర సంభ్రమం
బరయఁగ వచ్చి వేడుకల వచ్చెరువందఁగఁ జూచుచుండ, నా

సతీజనులెల్ల నన్ను విడి చయ్యనవెళ్లిరి [illegible]దారినే
నరయకయిందుఁ జేరితిని యక్కట! వెల్వడుదారి యెద్దియో!

అక్బరు:—మృగరాజమధ్యా! నీవదినె యెందరు?

ప్రతాపవతి:—భూమిపాలా! నావదినె సుందరాంబ. దారిఁజూపువారి నెవరినైనఁ బిలిచికొనివచ్చెదనని పోయి రాకనిలిచెను.

అక్బరు:—సారసాక్షీ! దారిఁజూపువారిని పిలిచికొనిరాను నీవదినెపోయెనా? మంచిపని చేసెను. సారసాననా! నీపేరేమి?

ప్రతాపవతి:—పురుషవర్యా! నాపేరు ప్రతాపవతి.

అక్బరు:—మదవతీ! నీవు ప్రతాపవతివి కావుననే ప్రతాపవంతులకుఁ దగినదానవు. యౌవనులకుఁ బ్రతాపవతివి. నిజము. సుందరవదనా! సౌందర్యాతిశయంబున నీవు సుందరపద్మినివనిని, నిన్నెంతఁ జూడనగునోయని మదిఁ దలచుచుంటిని. దైవమాయ దురూహ్యంబు. ఏప్రయత్నములేకనే నాయింట నిన్నుఁ దెచ్చిపెట్టెను. మందయానా! ఈ రాత్రి నీవిట నుండి, మఱునాఁడు ప్రాతఃకాలంబున నీపతిగృహంబుఁ జేరుము. భీతిలవలదు. పాదుషాయింటనుంటివనిన నీపతి నిన్నేమియు శిక్షింపఁడు. నీకిచట నేకొదవయునుండదు.

ప్రతాపవతి:—భూమిపాలా! నేనిందుండి చేయఁదగినదేమి?

అక్బరు:—చంద్రముఖీ! నేనుండ నేల?

ఉ. ఇంతిరో! యేమిమాటలివి! యేమనియుత్తర మేనొసంగుదుఁ
గాంతరో! సర్వమున్ దగునుచుఁ గానవి రీతి నటించువారికే
నెంతటివాఁడఁ దెల్పఁగను! హెచ్చగు ప్రౌఢవుసీ వెలుంగవే
కంతునిమర్మ శాస్త్రములు? కామిని! నోటవచింపఁబోలునే?

మానినీ! ఇవి మానసగ్రాహ్యంబులు. నోటవచింపఁదగినవి కావు.

ప్రతాపవతి:—భూపాలా! ఇప్పుడుగదా నీమనంబుఁ దెలిసితి.

ఉ. మానవనాథ! నీవిట్టుల మానుషకృత్యము లాచరింపఁగాఁ
[illegible] భూనుతధర్మమే? యఖండ[illegible]లవే లెదు పాదుషాయిటుల్
హీనులభంగి మానినుల యిల్వెడఁబాపుట పుణ్యకర్మమే?
మానుము [illegible] చేతలకు మానసమొప్పదు నిన్ను వేఁడెదన్.

ఉర్వీపాలా! [illegible] ధర్మశాస్త్రప్రవర్తకుండవు. సర్వజనరక్షకుండవు. సర్వజనపూజ్యుఁడవు. నీవిట్టులాచరింపనగునా? ఇదినీకు మేలగునా? వినవారు దించింపరా? కాదా [illegible] యిఁక ముందు నీచరిత్రము వ్రాయువారు నిన్ను దూషింపరా? [illegible]? ఒకవేళ

పతివ్రతా చరిత్రప్రాయుణ్యాధ్యాస్త్ర ప్రాయకమానినను, పరమపతివ్రతాశిరోమణుల మాటమరు. ఇది నీకుఁగళంకముగాదా? వలదు వలదీ దుర్నడత.

అక్రూరుః— నీరజాననా! నీవచనంబులన్నియును నిజములేను. అయినను నీయౌవనలావణ్యాదిసౌభాగ్యంబులకొనుగాని యౌవనములాచరింపనల్లదికాదిది.

చం. సుదతుల నేకలంబునను జూచిన యౌవనుఁడెన్ని ధర్మముల్
అఖిలముగాను నేర్చినను దాయఁగఁ జాలఁడు మారునాజ్ఞకున్
బదులిడనేరఁ డీథగను పక్షులుబల్కెడు ప్రాజ్ఞలెంపలో,
యదనుగనంగలేక యధికార్తినిఁ గుందుచు నుందు రెత్తఱిన్.

మానినీ! ధారమార్గములతిసూక్ష్మములు. ఎన్నిదినంబులనుండియో నినుఁ గన్నులారఁగని రతిసుఖమందవలెనని, తెలిపేసికొనఁజాలక, మనమున నిలుపఁజాలక సమయము దొరకక తహతహపడుచుంటిని. సుందరయానా! చూచితివియా, మదనమహిమ. ఈమహినిఁగల మహారాజులను మహాసరకార్థులను నాహతముఁ జయించిననేనే మారునకు నోడితిననఁ నితరులకది సాధ్యమా? విషయములను జయించినవాఁడు మహిలో లేఁడు. ఈవిషయమున మాటలికఁ జాలు. రమ్మురతిసుఖాంబుధిని మునిఁగితేలుదము. వృథాకాలముగడప నేల?

(అనుచు సమీపించును.)

ప్రతాపవతిః— ధరణీపాలా! నాసరసకురాకు నే బతివ్రతను. మానమేనాకుధనము

ఉ. మానవనాథులన్ గెలిచి మాన్యుఁడవైతినటంచు గర్వమున్
బూనితివే మహీంద్ర! పుర్వంబు గుల శూరతయెన్నఁ డెనియున్
గానవుగా? సతీమణులు గౌరవవృత్తిని మాన సంపదన్
మానస మందిరంబునను మానుగను దొర గోచరంబుగన్.

మానవనాథా! మగనికులబలాత్కరించుట మర్యాదగాదు. అందుండి నీవందుఫలమేమియు లేదు. శారీరబలము పురుషులకు హెచ్చుగనున్నను వారికి బాహుబలముకంటె హెచ్చుగనుండును. స్త్రీలకు దేహబలము లేకయున్నను మానసబలం బత్యధికంబుగనుండును. మానహీనతఁ గనిప్రాణ మొక ప్రాణమగు ఁగారు దలంపరు. సకలరాజాధిరాజువు నీవనినీవున్నవలంద మాన హీనలుగొందురు నీయిష్టప్రకారము దొరకినఁ జాలునని తమమానప్రాణాధనంబులు నీకిత్తురు. అక్కులుంబున నటిపలందఁబుట్టినవారేయుండిరి తలంచితివి కాంబోలు. నేనట్టి దానను గాను. నన్ను వెనక వు.

అక్రూరుః— ఛీ! నేను వెనకఁ బలెదా?

చం. చెనకఁగనేల నేనునిను! చేడియ! నన్నును నిన్ను నొక్కటై
చెనకెడు వాఁడొకండు మనచిత్తములందు వసించు నెత్తఱిన్
మనమున బాధలన్ తెలుల్పుముగ్గుచునైన సహించియుండు రా
వనటలు నేవలేక మగవాండ్రు నమోయుసు వాటస్త్రీలకున్.

మానినీ! పురుషులు విషయాధీనులు. స్త్రీలు విషయాతీతంబని తలంచుదురు. అంధకారములమానసమున మనసిజుఁడు వేఁదిబాధించుచుండెను. స్త్రీలమానసము కఠినమానసము కావున మనసిజ శరములకు ప్రక్కిగ్గినను తెలివిపడక సహించియుండుదురు. పురుషులమానసమతి కోమలము గావునఁ దత్సరములకుఁ దాళఁజాలక తేరుణుల పాదసేవనమైనఁ జేసి సమకట్టి వారియను గ్రహపాత్రులగుదురు. వారిజాక్షీ! ఈమాటలచేఁ బ్రొద్దుపుచ్చనేల? రమ్ము. శయ్యా గృహంబుఁ జేరుదము. నీకేమనినను నిత్యసేవకులము? [అనుచు మరలసమీపించును.]

ప్రతాపవతిః— ఛీ! పురుషాధమా! నన్నంటరాకు. దూరముననుండుము. రాజామనీని స్త్రీగమాట లాడిన నవినీత సిద్ధింపవు.

చం. అతిబలసంగరిన్ క్షితిని నాజిని గెల్చిన రీతిఁ బూచితే
యతివలఁ గెల్వఁ? జాలుదు మహాకృతి యోపురుషాధమా! యిఁకన్
మతిఁగని మాన్యతన్ మనుమ! మానినులన్ మరియాడఁ బోకుమా!
సతులిల మానభంగమును చావని యెన్ను దురంతు నెన్నుమా!

ఓరీ! మతిహీనా! వలదు. నా సరసకు రాకు నన్నంటకు. కారాని సాహసముమానక నాయెడ... నీదానినినీవు బుద్ధిఁ దెచ్చుకొనిపొమ్ము. నా హితమ్ము వినుము.

అక్రూరుః— మహిళాలలామా! నీ హితము నాకువలదు.

చం. మహిని జయించు నక్బరో కమానిని కో డిననంగ నవ్వరే!
సహజము చేతఁ జిక్కురుచి సాగపదార్థము నుజ్జగింతుఁగా!
అహిసమవేణి! చాలునిఁక నంగజకేళికిరమ్మ తైశమే
మహితసుఖమ్ము లందిమనుమా! మహిపాలుఁడయాధిపాత్రవై.

ఆలసిగమంటా? ఆలస్యంబుఁ దాళఁజాల. విన్నుపతల.

(అనుచుఁ జేతఁగుబట్టును.)

ప్రతాపవతిః— (కొనరిశ్శైచి పిడివా తెత్తిఁబొడిచి యక్రూరుతనుకడ బరుగును.)

శా. రారమ్మా! యిటురమ్మ ముందటికి సీరాజాధి రాజత్వమున్
రారమ్మా! కనిపించి కీర్తిఁగనుమా! రమ్మా! వినున్ జంపుటల్
నేరమ్మా! యటులేల పోయెదవు? కానీ వచ్చెదన్ నేనా నీ
బీరమ్మున్ వెలిపుచ్చుమా! కలవనిర్భీతిన్ నన్ను గెల్వుమా!

ధరణీపాలా! దూరముపోయెదవేల? సమీపమునకురమ్ము. నీకృపాణంబెత్తుము? సంగర మొనర్పుము? ననునీవుజంపిన నా మానముఁ గాపాడితివగుదువు. నీ ప్రగుమ్ము. నిన్ను నేఁ జంపినచో నీయట్టి దురాత్ముననిఁ జంపి యీ ధారుణిఁ గాపాడితినగుదు. నే వసుమతి. కేంపు చేయుమగలదు. ఆలస్యమేల? రమ్ము. ఆలోచనాపరుఁడవై తినేల? తీర్పుటకు నిలిచితివేల?

అక్రూరుః— సతీమణీ! నీకునోడితిని. [చేతులుజోడించి.]

కం. సుదతీ! దోర్బలంబున వారుంధర నెల్ల జయించి ...
వదవిని పొచ్చి సర్వభువిపాలుర నావదసేవ నుండగన్

మానవతినీ యపూర్వ మహిమంబున: గర్వితి నేవు తన్ను నా
మ్మనినీక నుమతుమా! పతిసమాజ శిరోమణివై సుఖోన్నతిన్.

భామా! ఇంక నేఁ బరస్త్రీముఖంబుఁ జూడను. అయ్యో! నాచరిత్రకెంతటి కళంకంబుగలిగెనో? నీ చరిత్రకెంతటి ప్రాశస్త్యంబుగలిగెను. పతిమణీ! నీవు సహజపతివ్రతవు. నిన్నుఁ జెనకి నేఁ బాతకినైతిని.

ప్రతాపవతి:—భూమిపాలా! పశ్చాత్తాపంబు మానస పారిశుద్ధ్యమునకుఁ గారణముగావున నిన్ను పాతకంబంటదు. ధరణీపాలా! నేఁ బోయెదను. నాకు దారిఁజూప నెవరైనఁ బంపుము.

అక్బరు:—ఎవరేల? నీపాతివ్రత్యమునకు బంటునై నేనేవచ్చెద.

[అనుచు దారిఁజూపి నిష్క్రమించును.]

[సుందరాంబ ప్రవేశము.]

సుందరాంబ:—[ప్రతాపవతిఁ జూచి] అమ్మా! ఏమినగరయినది? వచ్చినదారి మరలఁగనుట కష్టమైనది. నిన్నువదలివచ్చి మరల నిన్నువదలినచోటుఁ గనలేనైతిని.

ప్రతాపవతి:—అవునమ్మా! సందులుగొందులు గనుట కష్టము. పాపము నాకొఱకు చాలకష్టపడితివి. పదిసే! నీవు మరల నడవఁజాలవు. రాజుగారిగృహంబున రాత్రియుండి ప్రాతఃకాలంబు నపోవమ్మా. నాకేమిభయములేదు. నేనొంటరిగఁ బోయెద.

సుందరాంబ:—రాజుగారియింటిలో నాకేమిపని? నేనునీవెంటవచ్చెద.

[నిష్క్రమణము.]

తృతీయ రంగము.

పాదుషాగారి యాస్థానము.

అక్బరు - రాజామాన్ - రైమల్లు - పృథ్వీరాజు - బైరాం - బీరుబల్లు.

అక్బరు:—బైరాంగారూ! ఈ భరతఖండంబునందలి యార్యుల పాపకృత్యంబు లనేకంబుల్నొనరించుచున్నవారు అందున ముఖ్యమైనది. సజీవ స్త్రీ మృతి. దానిని నిలుపుదలచేయుటకు సాక్షి యొసంగినారా?

బైరాం:—మహాప్రభూ! అట్టి క్రూరకృత్యంబునకు సాహాయ్యపడినవారికి మరణదండనయని యాజ్ఞ యిచ్చినాను?

బీరుబల్లు:—ఓహో! అటులనా? భర్తవెంట భార్యయు శి[illegible]చచ్చుచుండెను. ఇప్పుడు తమ యాజ్ఞ బాల్పడి భర్తవెంట నతనిబంధువర్గము పురోహితులు చావవలసివచ్చెను. బాగుగనున్నది.

అక్బరు:—ఏమి బీరుబల్! అటులమాటలాడెదవు?

బీరుబల్లు:—మహాప్రభూ! మీయాజ్ఞరీతి "సతి" యనునది నిలుపుమగాని మిగతవారి చితినిబడ[illegible]మగును.

అక్బరు:—బీరుబల్! సతినిలువదా? నిలుగదా? చూచెద. ఏమనిలుచునో?

బీరుబల్లు:—మహాప్రభూ! కన్నులుండినవారెంతయు వాదనకు. ఇంతకంటెను బాపు ప్రతియొక యాజ్ఞ యొసంగియుండిన బాగుగనుండెను.

అక్బరు:—అదియేమి?

బీరుబల్లు:—మహాప్రభూ! ఏమియును లేదు. పతులులేని సతులంజయు నిష్టానుసారము స్వేచ్ఛగనుండి బిడ్డపాపల గందనగునని యాజ్ఞనిడవలెను. ఇందునఁ గష్టమేమియును లేదు. మానవధర్మశాస్త్రములో బీజప్రాధాన్య న్యాయము ననుసరింపఁబడినది. ఇప్పటి మీ ధర్మశాస్త్రమురీతి క్షేత్రమునకుఁ బ్రాధాన్యము కలిగించిన చాలును.

అక్బరు:—బీరుబల్లు! పతులులేని సతులకు బిడ్డపాపలేల కలుగుదురు?

బీరుబల్లు:—మహాప్రభూ! ఈ కార్యము విషయాధులకు లోఁబడినది. అందున పురుషులకంటెను స్త్రీలకుఁ జాంచల్యంబు హెచ్చు.

అక్బరు:—అటులుండినచో సతులు మరలఁ బతులనుబొందనగును.

బీరుబల్లు:—ఇది మఱీ బాగుగనున్నది. విధవా వివాహంబుఁగా నగుననికదా మీ తాత్పర్యము.

అక్బరు:— కానగును. అందునఁదప్పేమి? సతులుచితిఁగలసినప్పుడు పతులు మరల సతులను జేకొనరా? అదే న్యాయ మేసతులకు.

బీరుబల్లు:— మహాప్రభూ! న్యాయములన్నియు నిటులనే యోచించినఁ జక్కఁగనుండును.

అక్బరు:— బీరుబల్లు! నీయధికప్రసంగములు చాలింక.

(భాగాభాగ్ రైమల్లుల ప్రవేశము.)

భాగాభాగ్:— మహాప్రభూ! వందనంబులు

రైమల్లు:— భూలోకదేవేంద్రా! వందనంబులు

అక్బరు:— సేనాధిపతులారా! మీకిప్పగించిన కార్యంబులెల్లఁ జక్కఁబెట్టి వచ్చితిరా?

రైమల్లు.— మహాప్రభూ! తమయానతిమీఁది నడిచిన ఖాందేశ్ బికనీరు రాజులనెల్ల జయించి వారి రాజ్యంబులనుండి కప్పములు గొనవచ్చితిని.

అక్బరు:— అట్టిదికదా నీప్రతాపము.

రైమల్లు.— మహాప్రభూ! వచ్చుదారిని మేవాడ్ దేశప్రభువగు ప్రతాపుని బాధమాత్రము నేనైన నసాధ్యమయ్యెను.

అక్బరు:— ఏమీ! వాఁడునీకేమొనర్చెను.

రైమల్లు:— కొండసీమలలోఁ జేరికొని యనుగడ [illegible] లాగొనర్చెను.

అక్బరు:— యుద్ధమున మిమ్ములనోడించెనా?

రైమల్లు:— యుద్ధమను మాటయె లేదు. కొండలపై జనులను నిండ్రించి [illegible] బాధ లెన్నియో కూర్చెను. మావిబలము క్రోఁగులఁబడెఁ. గొండ[illegible] పాదుషాగారి [illegible] తాయి, వారిబలమున కొకకిలయుఁ [illegible] సర్వకున్నదలి ప్రాణమునపద్యపట దు[illegible]మయ్యెను.

అక్బరు:— (కోపమున). ఆదురాత్ముఁడు ప్రతాపుఁడువట నుండెనా?

రైమల్లు:— ప్రభూ! వాఁడవఁటను లేఁడు.

అక్బరు:— ([illegible]) రాజా! [illegible]స్థానమునకు [illegible] యేమి?

రాజామాన్:— పాదుషాగారూ! [illegible] వెళ్లియుండుటఁగలిగిన [illegible]

మనరాజ్యాభివృద్ధికిఁదగిన యేర్పాటులు సలిపి మరల వచ్చుమార్గంబున నాయాబొల్య యీరుని ప్రతాపుని జాడవత్తెనని యుపేక్షకలిగెను. దానికై నేఖానికి వ్రాసితిని. ఉదయపురమున నేమిరుపురము గూడి మచ్చటించితిమి. ఆ పై! పిదప జరిగినవృత్తాంతం బతమూనకరంబు గావున నే నీ సభలో నుడువఁజాలను.

అక్బరు:— రాజా! నీకయిన యవమానంబు నాకుఁ గాదా? అదియేమి? తెలుపుము?

రాజామాన్:— మహాప్రభూ!

మ. భరమై తెల్పఁగ వానిగర్వము! కులభ్రష్టుండ నేనన్చు పా!
విరసాలాపములాడి పఙ్క్తికిని రావిందందఁగా రాడయో
బరిహార్యం బవిత్రిభక్షణకుఁ దానంబైన చోటంచు నా
ధరఁద్రొవ్వించుచు మంత్రపూత జలమున్ దాఁజల్లె సంశుద్ధికిన్.

మహాప్రభూ! ఇట్టిపరిభవ సమాచారం జేముని తెలుపఁగలను.

అక్బరు:— హా, హా. ఇంతటియవమానంబు వాఁడొనర్చెనా?

మ. అదిరా! యెంతటిదాష్ట్య మాతలుఁడు నిన్నారీతిభంగించి దు
ర్మదదుర్గర్వ పరీతవృత్తినినిన్ మాటాడెఁగా! బాపురే!
కుదురై వాని శిరంబుపైనిలిచెఁగా కొండాడు ధర్మంబు? నీ
వదరన్ దోలక యట్టిఁల్వితివిగా యామాటలాలించియున్.

(అదురాత్మకునిఁ బట్టిఁట్టి లేకయున్నక వచ్చెననీ మోటిక పెచ్చు,)

పృథ్వీరాజు:— [లేచి] మహాప్రభూ! తామింతటి శిక్షకు సహింపఁ దగినవిషయంబిది కాదు. ఆ ప్రతాపుఁడార్యుల శుద్ధధర్మంబుల నవలంబించినవాఁడు.

మ్మవేలదాయార్యుల శాస్త్రధర్మమవ నీపాలా! యకర్తవ్యమున్
గలదాయిందో కలౌని! వేయువలఁపక్షగా నేల! నీబావయై
చెలియైమునీవిడు నన్న మీన్నృపతి భక్షింపఁగామతిన్ బూనునే!
కులమర్యాదలు ఖాయఁగానగునె! నీకోపంబు చాలింపుమా.

మహాప్రభూ! ఎదిరించిమాటలాడిననని నాపైఁ గోపంబుగలదు. యథార్థస్థితి పలికితిని.

అక్బరు:— పృథ్వీరాజా! బాంధవ్యబలంబున నీవిప్పుడుఁ బ్రతాపుని పక్షమువహించి మాటలాడుచుండుట. ఇన్ని దినంబులనుండి నాఁదివయము నేను పేక్షచేసిన ఫలమిట్టిదానుభవించితిని— [illegible] బదులిడక [రాజామాన్సింగునుజూచి] రాజా!

చ. విమలచరిత్రుఁడీవు పటువిక్రమ శాలివిగాన వానితోఁ
దుములమొనర్చి నేర్పునను దుండగుగర్వ మడియనన్నిధా
నమునను వానిఁజెత్తువని నమ్మినవాఁడను మానలీముతో
సమరమొనర్చి [illegible] యెనర్చుమావడిన్.

రాజా! నీవా కర్ణాటగేశరునిఁబట్టి తెచ్చి నాసన్నిధానమున నిలుపవలెను. నాకుసుఖముగ నిద్ర పట్టదు. [illegible] ఇంతటిరెంగనుబట్టి సంతవాఁడేనాఁడు యున్నారు. [illegible] మర్నాడు సేనాధిపత్యంబిచ్చి వానిని నీ వెంటఁగొనిపొమ్ము. [illegible]
[illegible]
[illegible] — [illegible]

శ్రీ

ప్రతాపాగ్బరీయము.

పంచమాంకము - ప్రథమరంగము,

"హల్దిఘాటు" యుద్ధము.

ప్రతాపునిసేన - అక్బరు సేన.

(ప్రతాపుని సేన కొండలపైనుండి అక్బరు సేనను బాధించుచుండును. అక్బరు సేన దిక్కుతోకరు పరుగిడుదురు. ప్రతాపుని సలీమునుఁబట్టి చంపుచుండ వాని సేన మరల గుంపుగూడి ప్రతాపుని బాధింతురు. ప్రతాపుఁడు చుట్టుకొనిన వారినెల్లరినినోడించి మరల రాజామాన్ మొదలగువారు పైఁబడ రా నిలువలేక పరుగిడును. ప్రతాపుని సేన దిక్కుతోకరు చెదరుదురు.)

భీము:— (పడినవాఁడు లేచి) భటులారా! ఆ దురాత్ముఁడు పరుగిడెను. వానిప్రాణంబున వదలుట మనకుక్షేమము గాదు. మీరిప్పుడే వానివెన్నంటి సజీవునిగఁబట్టి తెచ్చిన మదమందెదను. అటు సాధ్యముకాదేని వానినిర్జీవ కళేబరమునైనఁ గొనిరండు. నేఁ గనులారఁజూచి సంతసించెద. వెళ్లుఁడు. వాఁడొంటరిగఁ బరుగిడుచున్నవాఁడు. వానిగుఱ్ఱము అలసినది. మధ్య మార్గమున భూరిప్రవాహంబున్నది. కావున వాఁడు మీకుదొరకును. వెళ్లుఁడు.

(భటులిద్దఱు చిత్తమనుచుఁ బ్రతాపుని వెన్నంటుదురు. అందఱు వెళ్లిపోదురు.)

శక్త:— (స్వగతము) అయ్యో! నా యన్న ప్రతాపుఁడు నాకెంతటివిరోధియైనను యీ క్షత్రియాభిమానంబునుబట్టి మీవారి రాజ్యంబును క్షేమంబుగ నేలుచున్నవాఁడు. వానినాశనము క్షత్రియనామనాశనము. ఆర్యులమతనాశనము. అకటా! ముందువచ్చు తురుష్కప్రభువులందఱు ఇంకెంతటి మంచివారుందురో? నిరంకుశాధికారంబు తురకలకు సమకూరెనని యీ రక్షణము వారికి నిదుసంకటంబులు వచింపనగునా? ఆయ్యో! దేశక్షేమమునే నాలోచింపవలదా? అకటా! వాఁడునాసోదరుఁడే! మేమిరువురొక తల్లికడుపున బుట్టితిమి? [illegible] మంతఃకరణంబు మెండుగనున్నవిన [illegible] ఇప్పుడే నాయుద్వేగమునఁబోయి వెన్నంటినభటులను జంపి వానిని రక్షింపవలెద. అటుచేయనేని నా బ్రతుకు వ్యర్థము.

(అనుచుఁ ప్రతాపుని వెన్నంటిన భటులను [illegible] ప్రతాపుని వెన్నంటి పోవును.)

(నిష్క్రమణము.)

ద్వితీయ రంగము.

అరణ్యము.

ప్రతాప - సుక్త.

ప్రతాప:—ముందొక యడుగైన నిడఁజాల.

ఉ. కాయముకండె గాయములఁ; గాలువలై రుధిరంబు పాఱె; నక్
బాయక వెంబడించె రిపుపాళి; శరీరము తాఱె; నక్కటా!
యాయుపనాథముల్ ప్రబలి రాజిని; యేమననేర్తు? దైవమా!
హేయముగాదె నాబ్రతుకు? నింతకునోర్తునె మేనసుండియున్?

హా. హా. క్షత్రియకులాభిమానంబూని, యార్యధర్మాభిరక్షణంబునకై యనేకయుద్ధంబు లొనర్చి పారశీకులఁ బాఱఁదోలిన ప్రతాపుఁడీనాఁడీవిధమ్మున వైరులకు వెన్నుఁజూపవలసి వచ్చెనుగదా? ఏమిసేయుదు? పుట్టలనుండి చీమలు వెడలినట్టుల్ల లక్షలకొలఁదిసేనను పాదుషా పంపుచున్నవాఁడు. నాసేన యత్యల్పమయ్యెను. హీనులు నాజాతివారు రవన్మర్యాదల కెవనోర్చి తురకలసేవకు దిగిరి. జాత్యభిమానంబు మానిరి. కులము చెడిరి. ఇంతియుఁ జాలక యేకాంగిగఁ బోరుచున్న నాపైఁ గరుణింపక కలహంబునకు దిగిరి

మ. కులమర్యాదల గౌరవంబున్నకటా! కోల్పోయి భూభృద్వరుల్
చెలిమిన్ జేసిరి పాదుషావిభునితో సేమంబటంచెన్ని నీ
చులమాడ్కిన్ దమయాఁడుబిడ్డలనయో సొంపేదఁగా నిచ్చి రా
కులహీనుల్ గలయన్ సనాతనవిధుల్ గూలన్ యశం బాఱఁగన్.

ఇప్పుడేమనికొని యేమిప్రయోజనము? ఏమిసేయఁగలను? (దూరముఁ జూచి) ఎవరది నన్ను వెంబడించువారు? వెనుకనిలిచితేల? (మరలఁజూచి) ఎవఁడో యొకఁడు పఱుగిడివచ్చుచున్నవాఁడు. నేనెందు డాఁగుదును? ఒకనిలోనైన యుద్ధమొనర్చుటకు నాకుఁ ద్రాణ లేదాయెనే? వాఁడు నన్నుఁ బట్టుటకు వచ్చినవాఁడని తోఁచెడు. నాకు సహాయుఁడుగ నొకఁడైన నిందు లేడాయెఁగా? హా, హా, వాఁడు సమీపించుచున్నవాఁడే? ఏమిసేయుదు ఎందు డాఁగుదు. అయ్యో! సమీపించెనే? హా! చేతవాలున్న క్షత్రియుఁడు తనప్రాణంబు పరకవైరి చేతులోఁ విడునా? కానిమ్ము రానిమ్ము చూచెద. (అనుచుఁ గత్తి నికేలఁ బూనును.)

సుక్త:—[వచ్చి] అన్నా! ప్రతాపా! నీసోదరుఁడను. సుక్తను.

[ప్రతాపుఁడు శక్తిగలించుకొని కొంతకాల మూరకయుండి]

ప్రతాపుఁడు:—తమ్ముఁడా! ఎన్నిదినంబులకు నిన్నుఁజూచితిని? సుక్తా! ఎంతటికష్టకాలంబున నా కొదవితివి? సోదరా! నీవచటికి నేలవచ్చితివి? నన్ను వెంబడించినవారిలో నీవొకఁడవా? నన్నుఁ బట్టుటకు వచ్చితివియా? ఆతురక మొరకుల కఱపికొటకంటెను నీకు నేదొరకినందులకు ముదమందితి; సుక్తా; అనుచు పారసీకులకు నా ప్రాణంబు నప్పగింతను. నిను వేఁడికొనియెద.

సుక్త:— అన్నా! నీవిటు శంకింపకు. నిన్ను నేఁ బట్టను వచ్చినవాఁడనుగాను.

ఉ. సోదర! యాదరంబునను సోలుచు నీవిటు పాఱఁజూచి యా
పాదుషసేన వెంబడిలి వట్టినినుం గొనిపోవ నెన్నఁగా
ఖేదము నోర్వలేనయితిఁ గీడ్వడు నీకును దోడు నీడఁగా
సోదరతన్ వడిన్ వెడలి వచ్చితి నన్న! నిజమ్ము నమ్ముమా.

అన్నా! ఏకాంగిగ యుద్ధమొనరించు నిన్ను లక్షలకొలఁది పారసీకులు చుట్టుకొనిన సమయమున నిన్ను వారు జంపుదురేమోయని భయపడి నీవు బయిగిడుటకు దారిఁ జేసి యిచ్చితిని. నిన్ను వెంబడించినవారి వెంటనంటి వారినెల్లరిని మార్గమునఁ జంపితిని. ఇదియ నావృత్తాంతము

ప్రతాపుఁడు:—(మరల సుక్తాను కౌఁగలించుకొని) తమ్ముఁడా! కష్టకాలంబునకైన నీకు నాపైఁ గరుణ వచ్చెనేయని సంతసించితి. సుక్తా! మున్ను దానవయుద్ధంబున మన శ్రీరాములకు లక్ష్మణుఁడు సాహాయ్యపడినట్టుల నీవు నాకు సాహాయ్యపడియుంటివేని పారసీకులీభరతఖండమునఁ బాదమూని నిలుపనట్టులొనరించుచుంటినిగదా? మామతము వారందఱు న్యమతము నాని నిఁ గొలుచుటయగాక నన్నెదిరింపఁ బ్రయత్నించుచున్నవారు. ఏమిసేయుదు?

ఉ. సోదర! యేమి తెల్పుదును! స్వోదర పోషణకర్మశీలురై
పాదుష పాదసేవనమె పట్టుగఁ బట్టిరి మామతస్థు లిం
కేది యొదిక్కు? నేనొకఁడ నేమి యొనర్పఁగఁ జాలువాఁడ? న
న్నాదరతన్ గనుంగొనుము! యారయుమాకుల ముద్ధరింపఁగన్.

సుక్తా:— నీవు చిన్నవాడయినను నిన్ను వేఁడికొనియెద. నీకు నారాజ్యము వదలుమనిన వదిలెద. ఎట్టులనయిన మాకులంబుద్ధరింపుము. క్షత్రియధర్మంబు స్థాపింపుము. ఆర్యనీతినిలుపుము. సూర్యవంశజులైన మీవాక్ రాజుల శరీరరక్తంబకళంకఁబను పేరునిలుపుము. సోదరా! ఆలోచింపుము. అక్బరు వీరాధివీరుఁడనునది నిజము. ఆర్యధర్మభంగంబు గలిగింపఁడనునది వాస్తవము. అన్యమతస్థులను తనమతంబులోఁ జేరుమని బలాత్కరింపఁడనునది సత్యము. ఇవియన్నియును తనరాజ్యము భద్రముగ స్థాపించుటకై పూనినప్రయత్నములని తెలియుము. మనజాతివారికి నొకరిలో నొకరికిఁ గలహములు బెట్టి రాజ్యములు సాధించుచుండు విధము నీవెఱుఁగవా? తురకలకు హిందూమతము వారిపై నభిమానముండునా? మనరాజ్యములు సాధించి మనమతము శిథిలించి మనభూములు గుంజికొని, మనకులస్త్రీలనవమానపఱచి మనదేవాలయములను ...యమొనర్చి తుదకు మనపైఁ దలపన్నులు గట్టి మనయిండ్లనుండి వెడలఁగొట్టినపుడుగదా మనవారికి బుద్ధివచ్చును? అయ్యో! అంతటి కాలంబు తటస్థించునేయని కలకాలంబునుండి మహోరాత్రములు చింతించుచున్నవాఁడను. కలలోనైన నాకిదియ కలవరింత. నాబలము ఉడిగినది. నాసేనయంతయుఁ జీకాకుపడినది. అక్బరుసేన హెచ్చుచున్నయది. సోదరా! నీవిటులయిన మనకుల ముద్ధరింపుము. తమ్ముఁడా! నినువేఁడికొనియెద.

సుక్త:— హా. క్షత్రియవంశమా! సోదర గాకునసవిచారించి జంటయింతయుసనుడుపడజాల.

శా. అన్నా! యేమని తెల్పువాఁడనకటా! యానాఁడు కోపంబునన్
నన్నీవాడిన మాటకున్గినిసి నేనిందుండి వేఁబోయి యే
న్నెన్నో పన్నము లండి వేలుగతిలే కీల్మెంఘునిన్ గొల్చితిన్
వన్నె న్వాసియుఁబాసి యగ్రజునిపై వైరంబు సాధించితిన్.

అన్నా! ఈ నాశరీరము తిఖారము. నాబ్రదుకుపక్షిష్టము. నేనుక్షత్రియ కులంబునఁ బుట్టిఁ జగిలఁబాఁడను కాను. నా ప్రాణంబు నీకృపాణమ్మునకు బలియిమ్ము. అయ్యో చిన్నతనంబున గర్వించి నీతోఁజా వాడిన కోపమ్మున నిన్నెటులయినఁజంపఁ బగఁబూని యాపాదుషాను జేరితి. చేరుటయచాలక పానికొలువుననిలిచితి. నానిపక్షమేనాఁటికి ప్రాణమున వదలనని వాగ్దానమిచ్చితి. అంతటితోఁదనివినందక నీపైయుద్ధమొనర్పవానిఁ బురిఁగొల్పితి. ఇంతయు నరించితినిగాని యుద్ధమున నీవు పడుబాధలనుజూచి యద రేమిపాపమో నామానసము పైఁపడఁజాలనిదాయె. అపుడుమన మాతృగర్భరక్త సంభంధబలము నాస్మరణకువచ్చెను. కన్నీరుఁగార్చితి. అన్న అగ్బరునకు వాగ్దానమిచ్చి యిపుడెటు దానిని మరల్పనోపుదు?

ప్రతాపుఁడు:— (ఆలోచించి) సోదరా! హరిశ్చంద్రవంశసంభవులైన మనమనృతమాడనగునా? అనృత మిహమున దుఃఖంబుదెచ్చు. పరసుఖముదక్కించు. అధమాధముఁడైన నన్నృతంబునాడ నగునా? వలదు. నీవాపాదుషావద్దం జేరి సుఖముననుండుము.

సుక్త:— అన్నా! నీహీనస్థితిని జూచిననాకిఁక సుఖమెచ్చటినుండి వచ్చును? అయ్యో! ఏమియుఁదోఁపదే? అన్నా! నావదినెయెచ్చటయున్నది? పిల్లవాండ్లెచటనున్నవారు?

ప్రతాప:— తమ్ముఁడా! వారందఱుఁ గోమల్ మియరులోనున్నవారు?

సుక్త:— అన్నా! చెడితిమి. పాదుషాబలంబులోఁ జాతుర్భాగంబుఁగొని రాజామాన్ కోమల్ మియరును వశపఱచుకొనుటకై పోయివాడు. చాతుర్భాగబలంబుఁగొని మహబత్ ఖాను "ఉదయపురి" పట్టనుపోయినాడు. కావున అన్నా! నీకిపుడెందును క్షేమములేదు. నీవు నాగుఱ్ఱమును బుచ్చుకొని వాయువేగమనోవేగముగఁబోయి మనవారినందఱిని నచటినుండి పిలిచికొని "ఆరవల్లి" కొండలలోనుండు భిల్లునాయకుల పల్లెలు జేర్పుము. కాదేని యన్నిటఁ జెడుదువు. రాజామాన్ నీపైపగ్గ గ్రక్కుచున్నవాఁడు.

ప్రతాప:— సుక్తా! ఇట్టిదురవస్థలోనాపాలిదైవమీవని నేఁదలఁచెద. తమ్ముఁడా! నీయట్టియావద్బాంధవుని తమ్ముని నేనెటుమరవఁగలను. అయ్యో! సుక్తా? నిన్నువదలి నేనెటుపోఁగలను?

(ఒకరొకరుకౌఁగలించుకొందురు).

సుక్త:— అన్నా? ఆలస్యంబునకుఁగాలంబు లేదు. నీవు వెళ్లుము.

ప్రతాప:— తమ్ముఁడా? మఱియొకటినిను వేఁడెద.

సుక్త:— అన్నా? అదియేమి?

ప్రతాప:— తమ్ముఁడా?

కం. మావారిపైన నెన్నఁడు
నీవాలును నెత్త నసుటసిక్కం బనుచున్
నీవిపుడు మాటయిచ్చిన
దైవముపై భారమిడుచుఁ దరలెదఁ బురికిన్.

సుక్తా? మాటయిచ్చెదవుగదా?

సుక్త:— అన్నా? మాటయిచ్చితి. వెఱవకు. దైవవశమున మరలనీకుబలంబుఁగూడునంతవఱకుఁ గొండ సీమలుదప్ప మఱియెచటను నీవుయుద్ధప్రయత్నంబు సేయకు. దైవమునీకుసేమమొసంగుఁగాత.

ప్రతాప:— తమ్ముఁడా? పోయివచ్చెద. ప్రాణంబునున్న మరల నీముఖంబుఁజూచెద. (అనుచుఁగన్నీరుఁగార్చును.) సుక్త పోయివచ్చెద.

(ఒకరినొకరు జూచుకొనుచు నిష్క్రమింతురు.)

తృతీయ రంగము.

అరణ్యపథం.

ప్రతాపుఁడు - గౌరాంబ - ఉగ్రమా - జగత్ సింగు - సంగ్రామసింగు - రణసింగు
భ్రమరాంబ - ఆసాధు - (భిల్లునాయకుఁడు.)
ప్రతాపుఁడు - పెండ్లాము - కోడలు - పిల్లలు - కొన్నిమూటలు మోసికొని పిల్లలనెత్తుకొని శ్రమపడుచు నడుచుచుండును.

ప్రతాపుఁడు:— [భిల్లునాయకునిఁజూచి] భిల్లునాయకా! మనకునిలుచుటకు సమీపమందెచటను పల్లెలు లేవా?

భిల్లు:— మహాప్రభూ! ఇఁకరెండు గడియలు మనమిటులనే నడిచినరెండడల భిల్లులంగుడిసెలు నాలుగుగల పల్లెయొకటి యున్నది.

రణసింగు:— [ప్రతాపునిఁజూచి.]

సీ. నాయనా! యీద్రోవ నడువఁగఁజాల
నాయడుగుల రక్తము వెడలెగనుమ

సంగ్రా:— తడిలేదునోట నేఁదడయఁగఁ జాలను
దాహమయ్యెడు నీరుదారిఁగాన

జగత్:— ఊరున్నదిచటనే యోరకయుండుమా
యనినీవుబల్కిన పాద్దుమీఱె

ఉగ్రమా:— బడలికబలమూయె నడవితోఁబడియుఁక
నొడలెటునిలుపుదుఁ బుడమిఁదండ్రి.

రణసింగు:— గీ. ఆకలిదప్పుల నకటా! యన్నమును
సేయరు పెట్టఁగలరో! యింకనుదారి

సంగ్రామ:— అయ్యో! నేనుచాల నలసితిఁగావున
పయనమింకను నీవు పలుకవలదు.

(అనుచుఁబిల్లలందఱు దుఃఖించుచుఁ గూర్చుందురు)

ప్రతాపుఁడు:— హా. హా. కష్టము. కష్టము. రాజాధిరాజునకు నింతటికష్టమగునే? (నిట్టూర్పు నారించుచు భార్యగౌరాంబనుజూచి) ప్రేయసీ! మనకింతటి దుర్దశసంభవిల్లెఁగదా?

చం. మలమల మాఁడసాగిరయొ మండెడు నాకలిచేత బాలురీ
యలజడిఁజెంది బిడ్డలకటా! బలుసోలిరి నేల వ్రాలుచున్;
గళవళ మందితీవు కడు కాఱియలంబడి కాననంబులోఁ
గంతలనుండి నే నెదియుఁ గానను మానిని! యేమి తెల్పుదున్.

(అనుచు మొగము వంచికొని కూర్చుండును.)

గౌరాంబ:— ప్రాణపతీ! ఏలచింతించెదవు? చింతించినచో ఫలమేమియును గలదా? వచ్చినయాపదలు వలదనినఁబోవునా? మున్ను ధరాతలంబు నేలిన నైషధేశుండు సామాన్యుఁడా? అతనికొదవిన విపద్దశకంటె నిది హెచ్చా? దురోదరంబున నతఁడు రాజ్యము గోల్పోయెను. దురంబున నీవు గోల్పోతివి. మానవజన్మంబున సుఖదుఃఖములు సహజమేను. ప్రాణపతీ! హరిశ్చంద్రుఁడు మనవంశమూల పురుషుఁడుగాఁడా? అతఁడు సార్వభౌమపదవి ననుభవింపఁడా? అంతటివాఁడెంతటి దుఃఖంబనుభవించె. తనధర్మపత్నిని వీధినిడి విక్రయించెనుగదా? దానికంటెనిది హెచ్చా? వలదీచింత మానుము.

సీ. మానవాధిప యింక మనమున నీవంత
మానుమా యటఁ బూని మనుము!
ఎంతవానికిసైన వంతలు దప్పవు
సంతసంబంటుచుఁ జింతయుండు
కలిమిలేములు భువిఁ గావడికుండలై
యొకటి హెచ్చిన మఱియొకటి తగ్గు
శారీరయాత్రకు శకటచక్రములగు
సుఖదుఃఖములు రెండుఁ జూడవలదె!
గీ. సంతసము వంతలివి రెండు చలువ తేనీ
కళలఁబోలుచు నుండు భూకాంతవినుము
దీనితత్వంబుఁ దెలియక మానవాళి
వదలు ధైర్యంబు దుఃఖసంప్రాప్తి వేళ.

ప్రాణపతీ! నినుఁబోలు వాఁడిట్లు దుఃఖించుట తగదు.

ప్రతాపుఁడు:— భామా! నీ సాంత్వనవచనంబులకు నేను సంతసించెదనుగాని నిజముగ మానసమంటిన దుఃఖంబెటు లీఁగఁగలను?

ఉ. ఓరమణీమణీ వ్యసనమోర్వఁగఁ జాలఁగలేను బాలురీ
తీరున శోషిలి సొమ్మసిలి దీనతఁ గుందిరి యించుకైన నా
హారము రాత్రినుండియును నారయలేదుగదా? ధరన్ నిరా
ధారులమై కృశించితిమి దైవముతో! దయఁదప్పెనిత్తఱిన్.

మానినీ! యీ వ్యసనముఁ జూడఁజాలను. అయ్యో! మనపిల్లలిటు చూడు. తొటుప్రాలినారో? ఈ కుసుమకోమలగాత్రి కోడలు నోరువిడువక నడవలేక యెన్నిసంకటములు పడుచున్నదో దైవమెఱుంగును.

. కనుఁగందులను నేను కాలడఁ పులఁద్రిప్పి
కనుఁగందఁ జేసితిఁ గరుణవదలి
నడయాడ గడగడ నడఁకెడు బుడుతలీ
యడవులనిడుమలఁ గుడవఁగలరె!
కుసుమకోమల గాత్రి కోడ లీరీతిని
గోడులు గుడుచుచుఁ గుందెనకట
పిల్లలతల్లివి ప్రేయసీ! నీవిటు
కల్లగంపలఁబడు కాలమయ్యె

గీ. ఆకట! భూభుజజన్మంబు వ్యర్థమవని
నందు భూపాలుఁడను పేరునందఁ జనదు
భరతఖండమునం దార్యపథము నిలుప
నేనుబడినట్టి పాటెల్ల నీటఁగలిసె.

అయ్యో! దుర్భరము. దుర్భరమీశరీరము. (అనుచుఁ జింతించును.)

గౌరాంబ:— ప్రాణనాథా! నీవిట్లైన మాగతియేమి?

ఉ. మానవనాథ! వేఁదదను మానుమ నీ వెసనంబు ధైర్యమున్
బూనుము గడ్డిగింజలను బూరెలుగా నొనరించి వీరికిన్
బోనమమర్తు నేనిపుడె భోజన మబ్బినఁ గష్టమేమియున్
గానక ముందుదారి వడిగన్ జనశక్తియుఁ గల్గు హెచ్చుగన్.

(అనుచు గడ్డిగింజలవండి మూటలోనుండివిప్పి భిల్లునిఁజూచి)

భిల్లునాయకా? కట్టెలు రెండు తెచ్చియగ్గి చేయుము.

పిల్లనా:—అమ్మా! కట్టెలకేడ్చెదవు? ఇచట నేయున్నవి. నిప్పుకణికాయితో నగ్గిఁజేసెద (అనుచుఁ దనసంచిలోనుండి రాయితీసికొట్టి యగ్గిఁజేసియిచ్చును.)

గౌరాంబ:—(మఱుఁగుననుండోయి రొట్టెలుతట్టి కోడలినిఁజూచి) భ్రమరాంబా! ఈ రొట్టెలఁ దట్టుచూచుచుండుము. పిల్లవాండ్రకు పిలిచికొనిపోయి త్రాగను నీరుదెచ్చెద.

భ్రమరాంబ:—అత్తా! అటులనేఁజేసెద.

(గౌరాంబ కడవనెత్తికొని నీటికిఁబోవును.)

(ప్రతాపుఁడు పిల్లలు నేలపైఁబండుకొని నిద్రపోవుచుండురు)

(భ్రమరాంబ యలసటచేఁ గూర్చుని నిద్రపోవుచుండఁగ నడవి పిల్లివచ్చి రొట్టెలెత్తుకొని పోవును. దానిచప్పుడువిని భ్రమరాంబ పిల్లిరొట్టెలెత్తుకొని పోయెనే అయ్యోయని యఱచును. ప్రతాపుడు పిల్లలు లేతురు. గౌరాంబనీరెత్తికొనివచ్చును.)

భ్రమరాంబ:—అత్తా! పాడుపిల్లి యెచటనుండియోవచ్చి రొట్టెలెత్తుకొనిపోయెను. తునుకలుకొన్ని యచటనచటఁబడినవి. (అనుచు రొట్టెతునుకలు తెచ్చి తనయత్తచేతికిచ్చును.)

రణసింగు:—[పఱుగిడివచ్చి]

కం. అమ్మా! తాళఁగఁజాలను
రమ్మా నాకన్న మిడుము రక్షింపుము వై
శమ్మున నేనిను వేఁడెద
సొమ్మసిలెఁ దేహ మిటులఁజూడుము కనులన్.

సంగ్రామసింగు:—అమ్మా?

కం. ఈతతిఁ దాళఁగఁజాలనె
యోతల్లీ! రొట్టెతునుక యివ్వవె నాకున్.

(అనుచుఁ గేలుఁ జాచును)

జగత్ సింగు:— ప్రీతిని నాకది యివ్వవె
మాతా! నిను వేఁడువాఁడ మనుజ శిఖామణిగా.

(అమ్మచేతిని చేయిపట్టుకొనును)

గౌరాంబ:—అయ్యో! తనయులారా! ఇంతటి యాఁకలిగ్గుండు. తునుకలు పసిపిల్లలకిచ్చెదను మరలరొట్టెలు చేసియిచ్చెద.

(పిల్లవాండ్రు "నాకే ముందటియమ్మా" "నాకే ముందటియమ్మా" అని కేకలు వేయుచు బాధిల్లుదురు, పానింగని)

ప్రతాపుఁడు:—హా హా. కష్టము కష్టము చూడఁజాలఁ అయ్యో, దురదృష్టమా అయ్యో!

మ. అకటా! రాజులజన్మమీ యవనిలో వ్యర్థంబు నిక్కంబుగా
సుకరంబై తమసన్నిధానమున వస్తుస్తోమములెల్లరఁగా
సకలైశ్వర్యసమేతులై వెలయుచున్ సౌఖ్యాంబుధిన్ దేలుచున్
వికటీభూత విపద్దశాధికత భావింపంగలే రెన్నఁడున్.

ఈ బాలురకష్టంబుఁజూచినే నోర్వఁజాల. క్షత్రియకులాభిమానమున నార్యపథంబు నిలువ సర్వప్రయత్నంబులు సలిపితి. రాజ్యముకోల్పోయితి. జననదేశంబువదలితి. ప్రాణంబునైనఁ ద్యజింపయత్నించితి. ఎన్నికష్టములు నాకనేకములైనసంప్రాప్తించినను నా ధైర్యంబించుకైనను జలింపదాయె. అయ్యో! ఇప్పుడీ బాలురు భిక్షగాండ్రకంటెఁగూటికై పడుశ్రమనుజూచి నా ధైర్యంబు నీరైపోయెను. ఇఁక నాయభిమానంబు వ్యర్థము. క్షత్రియులందఱుఁ బారసీకులను జేరియుండ నేనొకఁడ నేమి సేయఁగలను? పలకిపిచ్చిదురభిమానము. ఇవుడేమి సేసిన మేలు గనుంపునో తోఁపకయున్నది. (ఆలోచించి) ఏమీ! సామోపాయము రాజధర్మము గాదా? వైరులకేలుమీదయినపుడు తగ్గినమున్గుటలోపమా? పుత్రరక్షణ పితృధర్మంబు గాదా? [ఆలోచించి] అవును. సంధికినుత్తరంబు వ్రాయవలెను. వ్రాసెద.

(అనుచుఁ దనసంచినుండి కాయిదము కలము మసితీసును. తీసి వ్రాయ నారంభించి ముగించి చదువును.)

కం. శ్రీమంత సకల గుణగణ
ధామా! యవన సముద్రతారాధిప! నీ
క్షేమమును మదినిఁ గోరుచు
ధీమంతా! వ్రాసినాఁడ దీనినినీకున్.

అయ్యా! మానవాధిపుఁడు మానవధర్మంబు నవనినిఁగాపాడవలెననియును, తద్ధర్మవిరుద్ధంబుగఁ బ్రవర్తించిన పార్థివుఁడు పాపకూపంబునఁ బడుననియును విధియుండిన కారణంబునఁ దద్విధివిరుద్ధంబు సలుపఁజాలక యార్యావర్తంబున నార్యధర్మంబు భద్రముగ స్థాపింప నే సర్వప్రయత్నంబులాచరించిన విషయము తమకువిశదముగానుండును. తత్ప్రయత్నంబున విఫలమనోరథుండనైతినను విషయము నైతము తమకుఁదెలిసియుండును. క్షత్రియాభిమానంబు క్షత్రియకులమునకు నెల్లను సముద్భవించి యుండినచో, భరతఖండంబున నన్యమతంబుతలఁ జూపకటుల్వానరింపఁగల శక్తినాకుండుండెనని వ్రాయుటయాత్మస్తుతిగఁ బరిణమించును గావున నావిషయంబిందు వదలికొనిరియెద. నామట్టుకు నేనొకఁడనైనను భూభుజధర్మంబవలంబించి దూరదేశంబుఁజేరి కాలంబుగడప యత్నించితినిగాని బహుపుత్రవంతుడను నాకది యసాధ్యంబయ్యెడి. ఎందుచేతననఁ నందుబిడ్డలంబు గాచియున్నది. ఇఁక నరణ్యసంచారంబున నుండవన్ననో పసిపిల్లలకాహారములభ్యముగాటలేదు. ఖారిదినంబున నాకన్ను లెదుటఁబడినకష్టం

బునుఁజూచి యింతటినికృష్టదశ రాజాధిరాజగు నాకొదవ నేయువిచింతించి బాలుల పురోభి వృద్ధినాలోచించి యస్వామి తావలంబులగుటవలన మీరుకర్తులని తలంచి యీయుత్తరంబు వ్రాసితిని. ఎంతటి విపద్ధిని ముణింగి నాయంతటివాఁడీ దుఃఖోదధింబు తన్మహారికి వ్రాయ నను కట్టునో! తానీరాణులుంగఁ దగినది. ఇంతగ వ్రాయఁబడిన దానియుఖోద్దేశమేమనిన తమరు కృపాసీలురైనమీవార్ రాజ్యము తమకులోఁబడిన రాజ్యమని తలఁచి యిఁకనన్నే విధమున బాధింపక నామానసమునకిఁక నెట్టి సంకటంబులుదెచ్చిపెట్టక తమకుమాగుణము లోకప్రసిద్ధి చేయుందురని కోరుమిత్రుఁడు.

ప్రతాపభూపాలుఁడు.

(కాయితమునుచదివి యుదితి భిల్లూనాయకునిఁజూచి)

భిల్లూనాయకా! యీ జాబుఁగొని ఢిల్లీపాదుషాగారికి నందించిరమ్ము. నేనిచటనే నీవు వచ్చునంతవఱకు నుండెద. కొన్ని దినంబులిందుండి వెడలఁజాలను.

భిల్లునాయకః—చిత్తము (జాబుఁగొని నిష్క్రమించును.)

ప్రతాపుఁడుః—హా. ప్రతాపుని జన్మమీభువివ్యర్థము. వ్యర్థము. అయ్యో! ఈ ప్రతాపనామంబు నాకు నిరర్థకము. అకటా! పిల్లలనాకటఁజుచ్చుఁజూచి భరింపఁజాలక శరణోహమని, తనజన్మ ద్వేషికి మొఱలిడినవాఁడు భూభుజజన్మంబెత్తనగునా? తనబిడ్డలఁ జక్కఁగఁ గాపాడ నేరని దుర్బలుఁడనా భూపాలనామార్హుఁడా? హా. హా. పరిభవదూషితమగు నీ శరీర ముండనేమి? ఆ పాదుషాయొక్కవేళ ననుమన్నించి రాజ్యంబిచ్చెనుపో నేనేమని యీ రాజ్యమేల్దుదు? సరివారిలో మరియాదఁగల మానిసిన్ని నేనేమని ముఖమెత్తికొని బ్రదుకుదు? హా. దైవమా! నన్నింతటి దుర్దశకు గుఱిఁజేసి కన్నులారఁజూచెదవా? ఏమి సేయుదు. క్షత్రియశౌర్యవంబు నా తాత సింగరాజుతో నంత్యమయ్యెను. అయ్యో! ఆ సింగరాజునకు నేఁబుట్టక దుర్బలుఁడగు సుదయసింగు గర్భమునఁ బుట్టితినిగదా? యుద్ధమునమేనుఁబాయక తపని ప్రాణమున నిలిచితినిగదా? హా. హా.

సీ. మహనీయసత్త్వుని గుహ్యుని నామంబును
నేఁబుట్టిమార్చితి నిక్కమకట
రణభీముఁడగు బాపురాజు యశంబునుఁ
నేఁబుట్టిమాల్చితి నిక్కమకట
అస్మదనుష్ఠుండగు నమ్మరశీర్తి
నేఁబుట్టిమాల్చితి నిక్కమకట
సంగరభీకరు సింగరాజుని పేరు
నేఁబుట్టిమాల్చితి నిక్కమకట

గీ. కులము పెంచువారు కొందఱు ధరలోన
కులము నెంచువారు కొందఱయ్యో

పండ్లుపూండ్లనుండి యెలమి నార్జించిన
కీర్తిసమయఁగొట్టి కీడు వడిరి

ఇఁక నేనేమనుకొనిన నేమిప్రయోజనము? ఎంతచింతించిన నేమిప్రయోజనము? అయ్యో! నా కాగితమా పాదుషాసభలోఁ జదివినపుడు నా వైరులెంత సంతసించెదరో? ఆ పాపాత్ముఁడు రాజామాన్ తానసినంతటిపని యొనరించితినేయని యెంతగర్వించునో? ఆ ప్రతాపుని గర్వమడఁగెనని జోదుపురాధిపుఁడెంత హర్షించునో? నా బావమఱది పృథ్వీరాజు నాకుగానెంతచింతించునో? నా చెల్లెలు ప్రతాపవతి నా హీనస్థితినివిని యెంతదుఃఖించునో? ఏమిసేయుదును? యత్నమిమీఁదను? (గౌరాంబనుఁజూచి) ప్రేయసీ! ఇఁకఁగొన్నిదినంబులు నేనిచటనేయుండు పల్లెలోనివసించి ముందు ప్రాణమునునుంటినేని కర్తవ్యంబు నిర్ధరించెద.

గౌరాంబః—ప్రాణపతీ! ధైర్యమువదలకు.

గీ. బహుళదినములఁ గళలేది బాధఁజెందు
కమలవైరిని గాననే కాంతమనము?
మరలఁగళలన్ని సమకూరి మానితముగ
జగతినేలఁడే యారాజు సంతసముగ.

ప్రాణకాంతా! తగ్గుహెచ్చులెరికిని సహజము. కావున చింతింపవలదు.


ప్రతాపుఁడుః—కాంతా! నీ కుయుక్తిమాటల సంతసించితి. విధివిపర్యయమయినపుడు మనమేమి సేయఁ జాలుదుము? ఇఁకఁగాలయాపనమేల? సమీపమునగుందు భిల్లులపల్లె వైళమ్ముచేరుదము. కటచిత్తుము నీ వెత్తికొమ్ము నేనీమూటలు మోసికొనివచ్చెద.

గౌరాంబః—అటులనేకానిమ్ము. (అనుచుఁ బిల్లవానినెత్తికొనును)

ప్రతాపుడుః—(మూటలుమోసికొని)

కం. ధవళచ్ఛత్రము నీడను
నవమణి మకుటంబువలన నమరఁబడిన భూ
ధవుశిరమున నిలిచెనె యీ
తవుడుగ్గలమూట! యకట! దైవవిచేష్టల్.

(నిష్క్రమింతురు.)



ప్రతాపాగ్బరీయము

షష్ఠమాంకము - ప్రథమరంగము.

అక్బరుపాదుషా యాస్థానము.

అక్బరు - ఖానఖాన్ - రాజామాన్ - మల్లాదేవ - పృథ్వీరాజు - భిల్లునాయక.

అక్బరు:—మిత్రులారా! సేనాధిపతులారా!

చం. పటుబల శాలురిందఱును బోరెడువానిని నాప్రతాపునిన్
గుటిలునిఁబట్టి నాపురినిఁ గొల్వడఁ జేయక వచ్చినారు మి
మ్మెటు కడువిక్రమాఢ్యులని యెన్నుదు నేను మనంబునందు సం
కటమిది యొక్కరాజు నను గాదని ధిక్కృతిఁ జేసెనన్నచో.

సేనానులారా! మీరు యుద్ధమునఁ బ్రతాపునిఁ గెలిచితిమని యెన్ని పౌరుషములు పలికినను నాకవి సంతసంబులు గాక యున్నవి. మీరందిన జయము నాకపజయము గాని జయము గాదు. రాజ్యధనంబులు లేవని నే నేనాఁడు చింతింపను. మముసెల్లర నెల్లకాలంబు తిరస్కరించి దూషించు దుర్గర్విని నా పాదసేవకునిఁ జేయనైతినేయని దుఃఖించెద. రెండులక్షల సేనతోఁ గూడి పది వేల భటులతో మీరుపోరి జయించినదొక జయమని నేఁదలంతునా? మీ బలమును ధిక్కరించి సేనలోఁదూఱి నాకుమారుఁడగు సలీముసరసం జేరి యేనుఁగపైనున్న వానిఁ గదియ నుగ్రముగ గరించి వానినిఁ జంపఁజూచిన యా ప్రతాపుని పరాక్రమము మనమెంతనుతించినను తక్కువయని నేనెంతు. హా. హా. ఆనాఁడు మన "సలీము" ఉక్కుకవచంబు దొడిగియుండ డేని యింతవఱకుఁ బ్రాణంబుననుంట, సందియంబుగనుండిన దఁట. ఆట్టివైరి గాయముల బాధకు తాళఁజాలక బవరంబువిడి తిరుగిడినపుడు వెంటనంటిపట్టక వానినిఁ బ్రాణంబున వదలివచ్చిన మీ పౌరుషము నేనెంతనిదూషింతు. సేనానులారా! మీ రెటులయినను వానినిఁ బట్టిలేకున్న నా మనంబునకు సంతసంబు గలుగదు.

పృథ్వీరాజు:—(లేచి) భూమిపాలా!

గీ. ఆప్రభాకరుఁ బట్టఁగనగునె వీరు?
ఆప్రదీపము నంటఁగనగునె మనకు?
ఆప్రతాపునిఁ బట్టఁగనగునె? యేల
ఆప్రయత్నంబు వలదిఁక నవనిపాల.

రాజామాన్:—(లేచి) ఏమీ! పృథ్వీరాజా! వానినిఁబట్టుట సూర్యునిఁబట్టునంతటి కష్టతరమా? ప్రాపే యని యభిమానమున మాటలాడెదవు కాఁబోలు? ఆలనాఁడు మానసుస్తా మనకుఁద్రో

హియై చిక్కినప్రతాపుని వదలెనని వింటిని. నేనే వానిని వెంబడించియుండిన వానిం బట్టి కట్టలుగట్టికొని యీడ్చికొనివచ్చి పాదుషాగారి పాదములపైఁ బెట్టక యుందునా?

అక్బరు:—నిజము బావా! నిజమాడితివి. వానిఁబట్టుట యసాధ్యమని నేనెన్నటికిఁ దలఁపను.

పృథ్వీరాజు:—మహీపాలా! అంతటిచులకనగఁ బ్రతాపుని విషయము మాటలాడఁదగదు. వాఁడు సామాన్యుఁడుగాఁడు. అన్యునకు నందునఁ బరమతావలంబకునకు [illegible] డెన్నఁడు లొంబడువాఁడు కాఁడు.

అక్బరు:—పృథ్వీరాజా! నీ వభిమానబలంబున నిటులాడెదవు. ఆ ప్రతాపుఁడు మానవుఁడేగదా? మానవమాత్రుఁడు నాకలొంగఁడనిన నగరా?

పృథ్వీరాజు:—మహీపాలా!

చం. పలుకుకుఁ బల్కుమారిడినఁ బాదుషగారి మనంబునొచ్చునం
చులికెదఁగాని కానియెడ నూరకయుందునె? యాప్రతాపుఁడా
కలుషవిదారి యారిపునికాయకులాంతకుఁడా నృపాలకుం
డలసిన నాజినోడినను నాపదఁజిక్కిన నన్యుఁగొల్చునే!

అక్బరు:—పృథ్వీరాజా! నీ యభిమానంబు నీవు మానవుగదా? ఆ నీ బావను దైవమని నీవు పూజించెదవు కాఁబోలు? నీ యభిమానంబుడించెదఁ. వానిఁబట్టి నా సేవకునిగ నాకొలువుననుంచెదఁ జూచెదవా?

పృథ్వీరాజు:—మహీపాలా! అది నీవశము గాదు.

చం. వెఱవకఁ బల్కువాఁడ మదివేఱుదలంపకు భూమిపాల! యే
యఱమఱ లేదు క్షత్రియకులాభరణుండగు నాప్రతాపుఁడిం
పఱివరుఁగొల్వఁ బూనెననఁబారవె శైలములస్థిరంబులై
కరకుఁదవంబె యుగ్రగను గాంచిన వాఁడెటు నేర్పుడిన్దతః.

భూపాలా! ఆ ప్రతాపుని మహిమ మీరెఱుఁగరు. వాఁడుష్టుఁడింటకే ప్రాణంబులనైనఁ ద్యజించును. మీకెన్నఁడును విధేయుఁడు కాఁడు!

(భిల్లునాయకుని ప్రవేశము.)

భిల్లునా:—తైమూరువంశాభరణా! అక్బరుపాదుషా! వందనంబులు!

అక్బరు:—భిల్లునాయకా! నీవచ్చిన కారణంబేమి?

భిల్లునా:—మహాప్రభూ! మా ప్రతాపమహీరాజీజాబు మీకందింపుమని యాజ్ఞాపించినాడు.

అక్బరు:—ప్రతాపరాజా? మాపేరిట జాబువ్రాసినాఁడా? ఏదీ యాజాబు?

భిల్లునా:—మహాప్రభూ! (ఇదియ అనుచు. జాబునిచ్చును.)

అక్బరు:—(జాబునందిరాజామానునకుఁజూచి) బావా! ఈ జాబుఁజదువుము.

రాజామాన్ :—[జాబందీ] చదువుము.

[వెనుకటిరంగములో వ్రాయఁబడిన జాబుచదివి]

ఆ ప్రతాపుని పొగసరిప్రభుగదా యణఁగెను. వానిగర్వమునణఁగిన శాంతియాయెను. ఇక వాఁడు జీవచ్ఛవుండై బ్రదుకును.

పృథ్వీరాజు:—[లేచి] ఏమీ! రాజామాన్! ఏమిమాటలాడెదవు?

కం. ఆ జగమేలఁ గఁజాలిన
రాజెటు సమ్మతిని వైరిరాజును గొలుచున్
రాజామాన్! నీవిటులన్
రోఁజుచుఁ బ్రల్లదములాడ రోఁతయొఁగాదే?

నీవిటుపలికెకు.

అక్బరు!—పృథ్వీరాజా! ఇఁక నీ ప్రల్లదంబులు ముగింపుము.

చం. చదువుము కాయిదంబిదిగో! చాలిఁక నే విననొల్ల నీదు ప్ర
ల్లదములు పాదుషాబలము లక్ష్యము పెట్టక నిల్వనేర్చునే
యెదురుఁగ శాత్రవాళిధరఁ? గోటికిలేక ప్రతాపుఁడీగతిన్
బదిలమటంచు సాయమునుగోరి బట్టఁగ వేఁడెడు దైన్యవృత్తి చే.

పృథ్వీరాజు:—మహీపాలా! భరతఖండమునందలి యితరమహీపాలురనేకులు నీ కొలువునకు లొగ్గుదురు గాని ప్రతాపుఁడు లొగ్గుననిన నెవరునమ్మెదురు? క్షత్రియకులాలవాలమైన మీవారు రాజ్యమును, క్షత్రియకులాభరణుఁడగు వీరప్రతాపుఁడు ప్రతాపుఁడు నీవశవర్తి నీకు లొగ్గియుండునా? అటులైన ప్రపంచమునిలుచునా?

చం. పవనము వీచునే? కుదుటఁ బర్వతపాళి యునిల్వనేర్చునే?
భువియడుగంటదే? జలధి భూతల మెల్లనుముంచి పారదే?
దివి రవికాంతి చెడ్వదె? దీప్తియడంగదె జ్వాలమాలికన్?
తివిరిప్రతాప భూవిభుఁడు దీనతఁగుందుచు నీకు లొగ్గినన్.

భూపాలా! ఆ కాగితము నేనమ్మను.

అక్బరు:—ఏమీ! ఆ కాగితము సృష్టింపఁబడినదియా?

పృథ్వీరా:—సందేహము లేదు.

అక్బరు:—ఎవరిచే సృష్టింపఁబడినది?

పృథ్వీరాజు:—మీవద్దనుండు స్తుతిపాఠకులచే

అక్బరు:—[భిల్లునాయకుని జూచి] ఓరీ! భిల్లునాయకా! ఈ జాబెవరిచే వ్రాయఁబడినది? ఎవరు నీచేతికి దానినిచ్చిరి?

భిల్లునా:—మహాప్రభూ! ప్రతాపమహీపాలుఁడే జాబు నాకునిచ్చెను.

అక్బరు:—పృథ్వీరాజా! వింటివే భిల్లునాయకుని మాటలు.

పృథ్వీరాజు:—కాగితము కల్పింప నేర్చినవారు భిల్లులువానికిఁ గల్లలాడ నేర్పరా?

అక్బరు:—పృథ్వీరాజా! నీ బావమర్యాదఁ గాపాడఁదలంచి నీ వెంత ము[illegible] బట్టుపట్టినను. మంచిది. నీ బావకు నీచే కాగితము వ్రాసి యీ జాబుయొక్క నిజస్థితిని దెలిసికొందును. అతఁడు వ్రాయు దానికి నేను బదులు వ్రాయుదును.

పృథ్వీరాజు:—భూపాలా! సెలవిచ్చిన నేనటులొనరించెదను. పోయివచ్చెద.

అక్బరు:—భిల్లునాయకా! నీవీ పృథ్వీరాజు సరసనఁ బొమ్ము. అతఁడు మీరాజునకొక జాబిచ్చును. దానికి నీవు బదులుదెచ్చియిమ్ము; పొమ్ము.

[నిష్క్రమణము.]

ద్వితీయరంగము.

డిల్లీనగరము.

పృథ్వీరాజు - ప్రతాపవతి - భిల్లునాయక.

[పృథ్వీరాజు చింతించుచుఁ గూర్చునియుండఁ బ్రతాపవతి ప్రవేశించును.]

ప్రతాపవతి:—ప్రాణనాథా! ఏమిది? చింతించుచుఁ గూర్చుంటివి? నేఁడక్బరుపాదుషాగారి సభలో నెవరయిన నీ మానసమునొప్పించు మాటలాడిరా?

పృథ్వీరాజు:—ప్రేయసీ! నేనేమని వివరించి తెలుపఁగలను? వీరాధివీరులగు క్షత్రియకులమునకు నాశనమగు సమయము తటస్థించెను.

చం. కువలయనేత్రి! బాష్పజలకణ్ దలపంపులు సంభవించె నీ
భువి లయమయ్యె నేఁటికి యొ భూభుజవంశము; నీదు సోదరుం
డవమతియంచు మానసమునందుఁ దలంపక వ్రాసెఁ బాదుషా
యవనిపుఁ బ్రాపుఁ గోరి యకటా! యిఁక నేమని నీకుఁ దెల్పుదున్.

ప్రాణసఖీ! నేనాపాదుషాసరసఁ క్షత్రియుల ప్రతాపమహీశుని [illegible] గొప్పదొరనచ్చి వర్ణించుచు క్షత్రియకులాభరణుండు ప్రతాపుఁడు వానిని లోఁగొనఁ నసాధ్యంబని నుతించుచుంటిని. ఆ నా మాటలచే నైతిపాదుచున్న నేఁడు సభలో బాదుషాగారు నన్నుఁ బరిపరి విధంబులఁ బరిభవింపఁజొచ్చిరి. అయినను [illegible] ప్రతాపుని చే వ్రాయఁ బడె [illegible] ప్రతాపుని వ్రాసి [illegible] నాలో [illegible] సంచినారు. ఆ ప్రతాపునియొద్దనుండివచ్చిన యీ భిల్లునాయకుని నా వెంటఁ బంపినారు.

ప్రతాపవతి:—[భిల్లునాయకుని జూచి] భిల్లునాయకా! నీవు మాయన్నగారి కడనుండి వచ్చితివియా?

భిల్లు:— అవునమ్మా! అపటనుండివచ్చితిని.

ప్రతాపవతి:— అయ్యా! మాయన్న రాచెటనున్న వారందరు బాగుగనున్నవారా? మా పతినైయుండిల్లలు క్షేమముగనున్నవారా?

భిల్లు:— అమ్మా! అరణ్యవాసులకు క్షేమమెక్కడిది?

ప్రతాపవతి:— అయ్యా! ఏమియిటులవలికెదవు? వారందరుఁ బ్రాణంబులనున్నవారుకదా?

భిల్లు:— అమ్మా! ప్రాణంబున నుండియును లేనివారింబలెనున్నవారు?

ప్రతాపవతి:— అదియెటులగ వివరించి తెలుపుము.

భిల్లు:— అమ్మా! నేనేమని తెలుపుదును? పిల్లలుఁగూడ యరణ్యసంచారంబొనరించుచుఁ గొండ గుహలలోఁ దాగుమనిలిచినచోట నిలువక ప్రతిక్షణము తమ్ముబట్టువారెటుచుట్టికొందురో యని నలుదిక్కులుఁజూచుచు వేళకుఁగూడుఁగానక నిలువనీడలేక, పరుండఁ బఱపులేక కిల్లలనెత్తికొని మూటలు మోసికొని తిరుగుచున్నవారు. అయ్యో? ఒకదినమంతయుఁ బిల్లలకన్నములేకవారు బాధించుచుండ మనరాణిగారడవిగడ్డిగింజల పిండిచే రొట్టెలు గాల్చి నీరుదెచ్చి పిల్లలకివ్వఁదలంచియుండ నెక్కడినుండియో యొక యడవిపిల్లివచ్చి యారొట్టెలనెత్తికొనిపోయెను. దానినిఁగని పిల్లలు రేద్వసాగిరి.

ప్రతాపవతి:— అయ్యో! అయ్యో! ఇంతకష్టమా! హా! దైవమా

సీ. శ్రీమంతుండై పుట్టి చెలువొందు మాయన్న
 యిలు వేదఁ [illegible] నిల్పనేయటవిని
రాజాధిరాజుగ రాణించు నగ్రజుఁ
 డిక్కట్టులనిట వేసుండ [illegible] నేఁడు
ఇల్లాలు గుణవతి పిల్లలతల్లినా
 వదినెకును వ్యనే వసతి యటవి
ఆహారమమరిక యాహారముల చేయు
 గతివచ్చె వేసె రాజసుతుల కిప్పుడు

గీ. అహహా! దైవము! యింతటి యుత్కటవికట
ములను వారికి నీవిటు సలుపనగునె?
వారునిన్నాడి నిందించు వైరులైరె?
పాడుకాలము ప్రాప్తిల్లెఁ బాపులకును.

(భిల్లునాయకునిఁజూచి) భిల్లనాయకా! అటులనిచ్చట నేమాయెను?

భిల్లునాయ:— అమ్మా! అపిల్లల బాధయుఁదల్లి వర్ణింపఁజాలక మా ప్రభువు బాదుషాగారికి జాబువ్రాసెను.

ప్రతాపవతి:— అయ్యా! ఎంత బాధపడి యెంతవిచారించి యాప్రాణముప్రాణములు వచ్చినదాయన్న

యాజాబువ్రాసెనోగదా? దారిద్ర్యము ధైర్యనాశనమును సదిచితిమయ్యా! (పృథ్వీరాజునుఁ జూచి) ప్రాణేశా! కష్టకాలంబున నాయన్నకు ధైర్యముఁ జెప్పువారలేక యింతటి కార్యంబు తటస్థించినది. నామిరసనుంచు సోమ్మంతయు [illegible] ధైర్యవచనాలంకృతులనించినీవొక జాబువ్రాయుము. నీమనోభీష్టంబు సఫలమగును.

పృథ్వీరాజు:— ఆహా! ఆటులనే చేసెద. నీసొమ్ముతేగాక యుంటనుండి వెలగలసొమ్మలన్నియునమి మీయన్న కుటుంబము. నేఁజావిపుడే వ్రాసెదను.

శా. శ్రీమద్రాజకులావతంస! కనుమా శ్రేయోభివృద్ధిన్ మహా
ధీమంతుండు గుణాఢ్యుఁడంచును ప్రసిద్ధిన్ జెందుమా! భూభుజ
స్తోమంబెల్లనినున్ నుతింపస్వమతాస్థా కావనుండై భుజ
స్థామంబెల్లెడనించి నీవుమనుమా దీర్ఘాయువై ధారుణిన్.

ప్రతాపవతి:— జాబువ్రాసినతోఁ జూపుము. నే నిపుడే వచ్చెద. (నిష్క్రమించును.)

[ప్రతాపుఁడు జాబువ్రాయుచు నారంభించును]

ఆయుష్మంతుఁడైన ప్రతాపుఁడను ప్రతాపభూపాలునకు మీ బావ పృథ్వీరాజు చేయునాశీర్వాదములు. ఉభయక్షేమోపరి.

ప్రతాపభూపాలా! నీ నీకిచెపామహాగారికినొక జాబువచ్చియుండెను. సభలో నాజాబు పాదుషాగారుచదివించి వర్ణించిరి. నే వారినెదిరించి యాజాబునీచే వ్రాయఁబడినది కాదని వాదించితి. దానికివారు కోపగించికొని నే నీకువ్రాసి దానినిజస్థితి నాతోటనే వచింపవలెనని యాజ్ఞాపించినారు కావున నేనీజాబువ్రాసినాడను. నీ హీనస్థితినివిని నీ చెల్లెలుపడుదుఃఖ మంతయని నుడువనలవి కాదు. కావున నే తనకంఠసూత్రమొకటిదప్ప మిగతవెలగలనగలన్నియునమ్మి మీపోషణార్థము పంపినది. ప్రతాపా! దినోదయమున సకలనులు ప్రభాకరుని తిక్కుఁ జూచుచుండునటుల క్షత్రియకులాభిమానరక్షణమునకు నైతులకు నెవుని క్షత్రియులందరు నీ దిక్కుఁజూచుచున్నవారు? నుతులకు రక్షణాధారకుఁడు తండ్రిగాక వేఱొకఁడుండునే? నిష్కారణముగఁ దనయులను తండ్రివదలనగునా? ప్రతాపుఁడను మహీపాలుఁడు ప్రాణంబున నున్నవాఁడనుకదా యక్బరుపాదుషా తురకకు భేదంబులనెన్నుచున్నవాఁడు. అటుకాదేని రాజులందరునీదరి యింటఁగ సప్తగంపలకైత్తుటకుఁ బెట్టుఁడ్రా? క్షత్రియపురుషులు నిర్వీర్యులైపోయినారు. క్షత్రియ స్త్రీలు నిర్లజ్జలై బ్రదికినారు. క్షత్రియ పౌరుషాభిమానములన్నియు నంత [illegible] పాదుషాదానినంతయుఁ గొల్లచున్నవాఁడు. ప్రతాపుని పౌరుషమహిమ వస్తువుమాత్ర [illegible] విక్రయింపఁబడక యున్నది. అదియున్నత్తమము గావున పౌరుషా [illegible] మిగిలినది. నేఁజుక్షత్రియుఁడెవఁడు "[illegible]" [illegible] కొనఁదలఁచుచును? ఆయనొనరించుచు క్షత్రియులుగుండుచు [illegible] విక్రయించిరి? ఇతరదేశ క్షత్రియులందరు తమ [illegible]

రాఁబలంచువా? ప్రతాపుఁడు తన రాజ్యధనమునంతయుఁ గోల్పోయినను క్షత్రియాభరణంబైన మానధనంబుఁ గాపాడికొన్నాఁడను ప్రసిద్ధి లోకమెల్ల వ్యాపించినది. వానికిపుడు కుందు కలుగఁ జేర్పనే? దురాశాపిశాచంబు క్షత్రియాధములఁబట్టి పాదుషాగారి నౌరోజా సంతకు దీర్చుచున్నయది. ఈశ్వినది. సూర్యవంశజుఁడగు ప్రతాపుఁడు మాత్రమా యవమానము నుండి తప్పించుకొన్నాఁడు. పాదుషాగారిని స్నేహపరించునంతటి సాహాయ్యము ప్రతాపునకు నెచ్చటనుండి వచ్చినదని ప్రపంచమే ప్రశ్నించుచున్నయది. ఆ ప్రశ్నకును త్తరంబు ప్రతాపుని పౌరుషమొకటియనియును ప్రతాపుని చేతి కృపాణధారయని యొకటియనియును నేఁ బలుకుచున్నవాఁడను. ఒకానొక కాలమునందైననీ « నౌరోజా » సంతనేర్పఱచిన పాదుషాజయింపఁబడును. ప్రాణము శాశ్వతముకాదు గావున నతఁడెప్పుడో పడిపోవును. అపుడుగదా క్షత్రియులందఱు క్షత్రియాభిమానబీజంబు రాజవారక్షేత్రంబున స్థాపింపఁ గుమనిని ప్రార్థింతురు. క్షత్రియపౌరుషాభిమాననైసల్యముప్రకాశుగదా మరల రాజస్థానమునఁ బ్రజ్వలించుచుండును.

కం. శత్రుంజయుఁడవు నీవయి
క్షత్రియవంశాభిమాన గర్వం బెపుడున్
ధాత్రినిఁ బ్రోచెడి మనమును
పుత్రిరఘుండో సుగుణగాత పార్థివసింహా.

ఇట్లని విన్నవించు. « పృథ్వీరాజు ».

(ప్రతాపవతి సొమ్ములమూటలోఁ బ్రవేశించి.)

పృథ్వీరాజు:—ప్రేయసీ! కాగితము ముగించితిని.

ప్రతాపవతి:—ప్రాణపతీ! జాబుచదివెదవా? నేను వినియెదను.

పృథ్వీరాజు:—చదివెదను. (అనుచుఁ బూర్తిగఁ జదివి.) ప్రేయసీ! ఈ క్రింద నే నీ యన్నకు నీ వించుక యేమియైనను వ్రాయుదువా?

ప్రతాపవతి:—వ్రాసెదను. (జాబుదీసికొని వ్రాతముగించి) నాథా! నే వ్రాసినది చదివెదను వినుము.

కం. సోదర! నతులిడి వ్రాయు స
హోదరి విన్నపము వినుము; యుక్తఘటన్నన్
పాదుష బారికిఁ బడనటు
నీదారినిఁ జూచికొనుము నిజమిది కనుమా!

అన్నా! నీ బావచే వ్రాయఁబడినదంతయు నిజమని నా యభిప్రాయంబు. నౌరోజాసంతలో క్షత్రియస్త్రీల మానంబులు నేఁ గాపాడినవిషయంబు లోకవిదితంబు. ఇప్పుడు క్షత్రియకుల పౌరుషాభిమానంబు గాపాడునది నీవారము. రాజ్యంబు గోల్పోయి నీవు పెద్దలై, పిల్లపాపలం గూడి ఘోరారణ్యంబుల సంచరింపుచు, ఘోరబాధలననుభవించుచున్న కారణమున నీ ధైర్యసారం బిగిడిపోయెనవని నేఁ జింతిలిలి, కాదేని మీవార రాజ్యమునకుఁ బుట్టిన నీ సోదరి పాదుషానాదరించి క్షత్రియస్త్రీల మానముఁ గాపాడెగన, మీవార రాజ్యంబునకుఁ బుట్టి

మీవార రాజ్యమేలెడు నిను బోలు పౌరుషభరణుఁడు పాదుషాతల్లోబ్బటకు సమ్మతింపునా? ఎన్నటికిని సమ్మతింపఁడు. అన్నా! ఇంతకంటె హెచ్చు వ్రాయఁజాల. నా వదినెకు నా నమస్కారములును, పిల్లలకు నా యాశీర్వాదములు తెలుపవలెను.

ప్రతాపవతి.

పృథ్వీరాజు:—భామినీ! మనము వ్రాయఁదగినవిషయమంతకంటె హెచ్చుగ వ్రాసితిమి. (భిల్లునాయకుని జూచి) భిల్లునాయకా! ఈ జాబును భద్రముగ నీ ప్రభువునకు నప్పగించెదవుగదా? భద్రముసుమా! వసులహస్తమిది చేరినఁ బ్రమాదమగు. అటులనే యీ సొమ్ములమూట మీ రాజునకిమ్ము.

భిల్లునాయకుఁడు:—మహాప్రభూ! శరీరమెల్లఁ గనులుంచుకొని భద్రముగ జాబును సొమ్మును జేర్చెద. ఇచట జరిగిన సమాచారమెల్లఁ జూచాతప్పక తెలిపెద. సెలవిచ్చినఁ బోయివచ్చెద.

ప్రతాపవతి:—భిల్లునాయకా! మా యింటివారినెల్లరిని నే మిక్కిలి యడిగినానని తెలుపుము. భద్రముగఁ బోయిరమ్ము.

(నిష్క్రమించు.)

తృతీయ రంగము.

ఆరవల్లికొండలలో భిల్లులపల్లె.

ప్రతాపుఁడు - గౌరాంబ - కుబేరసేన - భిల్లునాయకుఁడు - భిల్లులు.

ప్రతాపుఁడు:—(చింతించుచు గౌరాంబనుజూచి)

ప్రతాపుఁడు:— ఉ. ప్రేయసి! తోపదేమియును; పిల్లలు పస్తుపరుండి రక్కటా!
కాయము తాఁటెనాకుఁ గడుకాఁకయలంబడి చిక్కి తీవు నన్
రోయుచు వైరిసేన బలురోసము మీఱఁగ నుండు నెల్లెడన్
సాయము లేదు మాకిచట సారసలోచన! యేమి సేయుదున్.

అయ్యో! రాజ్యము గోల్పోయినందులకు నే దుఃఖింపను. నా కృపాణంబు నా పాలనిలిచియున్న నే నెంతటి రాజ్యంబునునైన నార్జింపఁగలను. ఆహారంబు దొరకక బాధపడెదనేయని నే దుఃఖింపను. వనఫలంబులం భుజించి నా ప్రాణంబు నిలుపఁగలను. అకటా! ఈ చిన్ని కుమార్తె లన్నములేక చెన్నుతఱిగి వాడిపత్తుతె నేలఁబడిరేయని చింతించెద.

గౌరాంబ:— చం. అవనిప! ధైర్యలక్ష్మి విడనాడకు నీవు నిరాశగొంచు; నే
గవులను గుండ్లచాటునను గంజియుఁ ద్రావియు గింజమెక్కియో
చివురుచుఁ బ్రాణముల్నిలుప నేమము చేకురు కాఁపుబ్బుని
క్కు... చమో!

ప్రాణనాథా! ఇటులు చింతింపవలదు. పిల్లపాపలవ్యసనంబు నీకు నశ్యంబుదగదయ్యెను. ధైర్యాగ

నంబు మాత్రము గాపాడికొనుము. దైవము మనపాలిటి దయగలిగినదై యింతటి ... కానిలువుచున్నా? మనకు మాత్రము శాశ్వతముగ బహుకష్టములుండునా? శుభప్రదము రాదా?

[భిల్లునాయకుని ప్రవేశము.]

భిల్లునాయక:— మహాప్రభూ! వందనంబులిడెద.

ప్రతాపుఁడు:— భిల్లునాయకా! నా జాబుఁ బాదుషాగారికి నిచ్చితివియా? వారు దానికేమి బదులిడిరి?

భిల్లు:— మహాప్రభూ! జాబిచ్చితిని; సభలోనది చదువంబడెను. పాదుషాగారికి మీ బావగారికిని గొప్ప వాదము జరిగెను. మీ బావగారును మీ సోదరియును నాకొక జాబును సొమ్ములతో నీ కందించునటుల తెలిపినారు. ఇదిగో జాబు ఇదిగో సొమ్ముల మూట.

[జాబును మూటయు నిచ్చును.]

ప్రతాపుఁడు:—(జాబునంది చదివికొని చింతించుచు)

ఉ. అక్కట! బాపురాజకుల మాఁడుపాలయె నాదుపుట్టుకన్
నిక్కము క్షత్రియాన్వయము నీఱయె నా జననంబు చేనయో
గ్రుక్కిన వేళ ధైర్యమును జూపక వైరిని సన్నుపేఁడితిన్
రక్కొనెనింద నేను భువి రాజుగఁ బుట్టిన కారణంబునన్.

(అనుచు దుఃఖించుచుఁ గూర్చుండును.)

గౌరాంబ:— ప్రాణేశా! అంతటి దుఃఖకరమైన వార్త నాయన్న యేమి వ్రాసినాడు? నీ చెల్లెలేమి వ్రాసినది?

ప్రతాపుఁడు:— భామా! నానోట నేఁ బలుకఁజాలను. ఇదిగో యీ జాబు. నీవే చదివికొనుము.

గౌరాంబ:—(జాబంది చదివికొని యాలోచించి)

ప్రాణనాథా! ఈ జాబునందు నీకు నుత్సాహకరమైన వార్త యున్నది. దుఃఖమునకేమియుఁ గారణంబు లేదు.

ప్రతాపుఁడు:— ప్రేయసీ! రణమున నోడి, యటవిని జిక్కి ధైర్యము వీడి ప్రతాపుఁడు తురుష్క ప్రభువు శరణము వేఁడెనను నింద నై బ్రదికినంత కాలము నా శరీరచ్ఛాయఁబోలె నను వెన్నాడును గదా? అయ్యో! నా బావ వృద్ధిశాలెంత నొచ్చికొని యింతటి హితము వ్రాసెనో? అయ్యో! నా చెల్లెలికింగల మనోదార్ఢ్యంబు నాకు లేదాయెఁగా?

గౌరాంబ:— ప్రాణపతీ! గతమునకు వెతఁజెందనేల? ఇఁకఁ జింతిల్లుము. మనకు శుభకాలంబు వచ్చునని మదినమ్మినాను. కష్టవార్ధిలోఁ బడి గట్టుఁగానక యీదితీనకలాడు మనకు నాయన్న ధనమను తెప్పఁ బంపినాడు. దానిని బుచ్చికొనుము.

ప్రతాపుఁడు:—(నిట్టూర్పు పొడిందుచు) ప్రేయసీ! దాని నేనంటను. అదు దాని భాగ్యమున నేఁ బొట్ట పోసికొనఁదలంతునా? అన్నయై చెల్లెలికి సకలాభరణములిచ్చుట మాని, మానితేజస చెల్లెలి సొమ్ములు గొని యన్న జీవింపనగునా?

సీ. బావయు నాదు సోదరియును భూషణసన్న [illegible]
యేవిధి భూషణంబులను నిచ్చిరి కాటికి సక్కిటా! భువిన్
జీవడిమై మనన్ జనదు క్షేమలకల్మినిసంది యుర్వరన్
జీవము నిల్పఁగోరు? నివి చేతుల నందఁగనేర మాలినీ!

ప్రేయసీ! ఆఁడుదాని నగలుగొని బ్రదుకుదునా? నా స్థితి యంతపడిపోయెనా?

(కుబేరసేన భిల్లులు ప్రవేశించి)

భిల్లునాయకుఁడు:— మంత్రివరా! ఇదిగో యితఁడే మన రాజు.

కుబేరసేన:—(వ్యసనపుఖిన్నయంచి దూరమునుండి)

మ. అహహా! ప్రాకృతకర్మ మెంతఘనమో! యయ్యారె! నాథుండు ప్రం
డవునో కాదో యెఱుంగ రాదితఁడ హా! యా ధైర్య మా శౌర్యమా
జవసత్వం బెటుపోయె? వాఁడె నటవీసంచారమున్నట్లె హా
భువిలో నెక్కడు రదృష్టమింతయగునే! భూతాత్మ వ్రాల్దువ్వనే?

అయ్యో! ఎంతటియున్నతస్థితి మన్నవాఁడెంతటి హీనస్థితికిదిగెను! (అనుచు సమీపించి చిరతచే దలపంచికొని కూర్చున్న ప్రతాపునింజూచి)

కం. శ్రేష్ఠా! ప్రతాప! స్థైర్య
మ్మును విక్రమము వైరిరాజులపై వై
శమ్మునఁ జూపుము యీ వ్యస
నమ్మున కిది యదను కాదు నమ్ముము భూపా!

(అనుచుఁ గేలిడి లేపఁ బ్రతాపుఁడు లేచి కన్నీరుఁ గార్చి కౌఁగిలించును)

ప్రతాపా! ఏమి వెసనమిది? ఏందుకుఁగాను చింతించెదవు?

(ప్రతాపుఁడు మాటలు వెల్లక యూరకయుండును.)

భూపాలా! మాటాడవేల? ఆ తురుష్కుల సైన్యములలో రణమునఁ బ్రాణములఁ బాసిన నీ వెటులోడితివి? నీకింతటి యవస్థ యెటు సంభవించెను?

ప్రతాపుఁడు:— మంత్రివరా! దుఃఖవార్త నే నేమని తెలుపుదు? జయము మనదయ్యెనని యుబ్బొంగి రిపుసేనలోఁ జొచ్చి నేను జరుగుచుండ, నా గుఱ్ఱము [illegible] నియెనుఁగపై నెగరించి [illegible]. దానిభాగ్యవశంబున [illegible] యంతలో [illegible] అంతలో నెదటనుండి [illegible] మొదలగువారు వచ్చి నను జుట్టికొని బాధించిరి. నా శరీరమునుండి గాయములచే రక్తము స్రవింపసాగెను. తాళఁజాలక యలసిన గుఱ్ఱమును నెవటను నిలువక రిపులకు [illegible]. నను [illegible] రిపులు [illegible] [illegible]

కోసల్ మిద్దునపుండే మావారిని శత్రువులు దుష్టులు మాతొలుత. మార్గమున గుహాడుచోట్ల వంటలుచేసి, చేసినది భుజించుటకనుకూలము లేక గుహలలో దాగుచుంటిమి. పిల్లలు ఉపవాసముచే నేడ్చుచుండ, గడ్డిగింజలపిండితో రొట్టెలుచేసి పెట్టియుండ వానిని నక్కయెత్తికొని పోయెను. పిల్లలేడ్వసాగిరి. నేనాదుఃఖముంజూచి యోర్వంజాలక పరిభవకరమగు నేయని తలంపక, పాదుషాయనుగ్రహముంగోరి జాబువ్రాసితి. అందులకుబదులు పాదుషావారు యీ జాబుపంపెను (జాబిచ్చును.)

కుబేరసేన:— (జాబుచదివి) ఇదికదా క్షత్రియపౌరుషము! ఇదిక్షత్రియాంగనా సాహసము! ప్రతాపా! మఱియొకటి; నీకు ద్వేషియయిన నీ తమ్ముండు సుత్తా నిను రక్షింపందలంచె నెటులు?

ప్రతాపు:— సచివవర్యా! నా బాధలంజూచి యోర్వంజాలక దుఃఖించెనట.

కుబేర:— భూపాలా! అట్టిసమయముదొరకినపుడు నీకుసాహాయ్యుండుగ వానినుండుమని యడుగవలదా?

ప్రతాపు:— పాదుషాకుమాటయిచ్చితినని దుఃఖించెను. అయినను మనవారిపై వాలమెత్తనని వాగ్దానము చేసినాడు.

కుబేర:— ఏమీ! ఏమీ! మనకు సుత్తా మనవారిపైయుద్ధమునర్పండా! అదిమాకు మంచిలాభము. ప్రతాపా! నీకుజయము నగూడును.

కం. లెమ్ము ప్రతాపసింహ ధై
ర్యమ్మును విక్రమము వైరిరాజులపై వై
చిమ్మునఁ జూపుము యీవెస
నమ్మునకిది యదనుకాదు నమ్ముమభూపా.

ప్రతాపా! ఇంక లెమ్ము. జయమ్మునీసొమ్మని తెలియుము.

ప్రతాపుఁడు:— కుబేరసేనా! ఏమియిటుమాటలాడెదవు?

కం. పేదనువిడి విడిముడిచెడి
కూడుంగుడు వంగలేక కుందెదునేనా
వాడిగల యరుల నెటువలె
నోడింతుం శౌర్యమొకటి యొప్పునె యాజిన్.

సచివవర్యా! నాకునుండనిల్లులేదు. కుడువంగూడులేదు. నిలువనీడలేదు. కలసికొంటు లేదు. నాకెటుయుద్ధమునందు జయముకలుగగూడును. ఇదియచ్చెరువు కాదా?

కుబేరసేన:— భూపాలా! ఆ చింతనీకువలదు.

చం. ఇరువదివేల బంటులకు నేఁబదియేండ్లకు మూనవేతనం
బెరవుగ నిచ్చువాఁడను బలింపుమువైరుల నీకు రాజ్యమున్

సిరియును శ్రేయముల్ సుఖముఁ జెందుము క్షత్రియవంశ నాయకా
ధరను చిరంబుగా నిలిపి ధర్మముగా మనుశ్రేష్ఠ భూపతీ.

భూపాలా! ధనమునకుఁగాను నీవుచింతిలవలదు. ధనము సర్వకార్యసాధనము. కావున తద్ధన సాహాయ్యమున నీవుసేనఁజేర్చి తురుష్కులపైయుద్ధమొనర్చి నీ రాజ్యము సాధించికొనుము.

భిల్లునాయకుఁడు:— భూవల్లభా!

కం. భిల్లులము సేవకులమై
యెల్లెడ నెత్తఱిని నిన్ను నేమఱకను భూ
వల్లభ నీకడ నుండెద
కల్లలుగావయ్యనమ్మి కలనికిలెమ్మా.

భూపాలా! నీ సేవకులు పదివేలుగురు భిల్లులు నీ రాకకై కాచియున్నవారు. వారంద ఱొక్కమై పోరుఁగూడిన భిల్లుకులమంతయుఁగూడును. అట్టివీరసైన్యతోడను మన చెదరినసేన యంతయుఁజేరును. ప్రారంభమునఁ గొండవీడులోనుండు కోటలుమియ్యారును సాధించి పిదప "ఉదయపురి"పై దండెత్తుదము.

ప్రతాపుఁడు:— భిల్లునాయకులారా! మీరు నాకాపద్బంధువులు. మీ హితకంఠత్వమునకు సంతసించెద. యుద్ధమునకు వెళ్లునపుడీ పిల్లపాపలనెచట భద్రముగనుంచవలుదుము?

భిల్లునాయ:— భూపాలా! నా తల్లిలో నా యింటనుంచెదను. నాతల్లిని నాయున్న దమ్ములను గాపాడినటుల వారినిరక్షింప వాఙ్మయొసంగెద.

ప్రతాపుఁడు:— కుబేరసేనా!

కం. నీయుపకారము మఱతునె
కాయమునఁ గుబేరసేన! కలిమినిడుచు నా
శ్రేయముఁ జూడఁగఁ బూనితి
వోయనఘమతీ! నుతింప నొప్పదె నాకున్.

సచివవర్యా! ముఖస్తుతియగునని వెఱచి నిన్నుఁబొగడుటమానెద. తండ్రీ! అనుజ్ఞయిచ్చితివేని యుద్ధమునకు వెడలెద.

కుబేరసేన:— భూపాలా! నీకు శుభమగుఁగాత. ఈ భిల్లులను గొందఱిని నావెంటఁబిలిచికొనిపోయి ధనము పంపెద.

(భిల్లులు కుబేరసేన నిష్క్రమింతురు.)

ప్రతాపు:— [గౌరాంబనుఁజూచి] ప్రేయసీ! కుబేరసేనుని సాహాయ్యమున యుద్ధమునకు సకలసాధనములు నాకుసమకూరినవి. కావున నీకనేకాలక్షయముసేయక వెళ్లవలయును. నీవు నీ పిల్లలం గూడి యీ భిల్లునాయకుని పల్లెలో నుండుము. బ్రదికియుంటే నెట్లో మనము మరలఁగలసెదము. [కన్నీరుఁగార్చును]

సీ. ధరణిపై జయమొందించి పురముఁ జేరితినేని
　　భామ నిన్నెనఁజాలు భాగ్యమువహి
తురకలనోడించి దొరను నేనైన బో
　　బాలక! యువరాజ్యపదవి నీది

[అమరు ఉగ్రసేను గౌఁగలించుకొనును.]

సంగరంబున రిపుసంఘమోర్చితి నేని
　　సంగ్రామజిత్ నీకు సౌఖ్యమొదవు

(సంగ్రామజిత్తును గౌఁగలించుకొనును.)

పగరనోడితినేని జగతసింగా నీకు
　　జగమేలు సౌభాగ్యమగును నిజము

(జగతీసింగును గౌఁగలించుకొను)

గీ. రాణమీఱగ నేను పటాణిసేన
నోర్వఁగలనేని సామ్రాజ్యమొదవు నీకు
నోరి రణజిత్తు! బాలకా! యొదిగి మెదిగి
యుండు నీతల్లి చెంత మేలొప్పనిపుడు.

(అనుచు రణజిత్తునెత్తికొని ముద్దిడినించును.)

గౌరాంబ:— ఆర్యపుత్రా! నీకు జయము గుఁగాత. ననుమఱవకు. శీఘ్రకాలంబునఁ బునర్దర్శనంబిత్తువని నే నిన్నుఁ వేఁడెద.

ప్రతాపుఁడు:— ప్రేయసీ! నీవు వీరమాతవు గావున హెచ్చనుదువఁజాల. పోయిరమ్ము.

(గౌరాంబ పిల్లలు నిష్క్రమింతురు.)

(భిల్లుల నేతలు ప్రవేశింతురు.)

భిల్లనాయకుఁడు:— భూమిపాలా! తమమంత్రి కుబేరసేనుఁడీ ధనమిచ్చి పంపినాడు. మఱలఁగావలసినంత ధనము సిద్ధపఱచియుండెదనని భిల్లక్షత్రియులందఱు నిన్నుఁగూడు లాగున బోధించె దనని చెప్పినాడు.

ప్రతాపుఁడు:— భిల్లనాయకులారా! మీరీ సమయంబున నాకొనర్చు సాహాయ్యప్రోత్సాహంబు లతిరిమితంబులని చెప్పితి. నాకింతటి యుత్సాహంబు మీరు గలిగించుటవలన దైవబలంబు నా కిప్పుడు సంపూర్ణముగఁ గలిగినదని నే నిర్ధరించుటకు సందియము లేదు. ఈదినంబున నే రాత్రౌ మదాంధ తురకల గాఢాంధకారంబుఁ గోటయెక్కి రిపుకోటిని గెలిచి యుషార్క వెలివడకమున్నె యుదయపురముఁ జేరి పురముముట్టడించి పాదుషా బలంబు పరాజయంబుగ నోడించి తురకలనెల్ల దాఁటబట్టెదము. మఱలయుద్ధమునకుఁ బాదుషా యెంతసేనతోనైనఁ బంపవలెను. ఇది యెంతసత్యకరము గదా?

భిల్లనాయకులు:— ప్రతాపమహీపాలా! మీమూలపురుషులు [illegible] పెద్ద చేసి "యీమాకు" రాజ్యాభిషిక్తుఁ జేసిరి. నాఁటినుండి మీయింటియుద్యోగిని మీకే సకలవిశ్వాసంబులందినాము కావున మీ పెద్దపుత్రునైనఁ బాయమని ప్రమాణము సేయుటకై సిమ్ఁ జేరితిము. మాజననపురి యుదయపురి. కావున మేము ప్రాణముల నైనఁ గాదనక యిచ్చునది యీరెంటిలో నొకటి నిజమని నిర్ధరించికొనినాము. మాకు వేరేగమనముఁ లేదు. ఆహారధాన్యములేదు. అడవిమృగములే మాకాహారమగును. అడవిలోని పండు వృక్షఫలములు చాలును. అయినను దొరకకున్న నడ్డి కొలిచి యుండెదము. రణమునఁ జమ్మసందాక పాణిని రాణ్ణించు దీర్ఘప్రాణంబు వదిలెదము.

(అనుచు నందఱుఁ గత్తులుఝళిపించి నొసటఁ దగులుతురు)

ప్రతాపుఁడు:— భిల్లనాయకులారా! సంతసించితి. మాందవ్యమహర్షు సత్యంబు చూపించు మిమ్ముఁ గలిగిన కావున నరుము వెళ్లుదముగండి.

(భిల్లులు జయ్ జయ్ అనుచు)

[నిష్క్రమింతురు.]

చతుర్థరంగము

ఉదయపురము

ప్రతాపుఁడు - భిల్లులు - ప్రతాపుని సేన.

ప్రతాపుఁడు:— [ఉదయపురసమీపమున సేనలు మొనఁదీర్చి] సేనానులారా! భిల్లనాయకులారా! మనదేశము మనరాజ్యము మనపురి మఱలఁగనుఁగొను భాగ్యము మనకుఁ గలిగెను. అయ్యో! శాకిదాస్యమునకై పరిణామ మెంతయో మనరాజ్యమునకుఁ గలిగిన. పోరుబడితిని. సేనానులారా! మనదేశము కాలము పోయెను. తురకల్లదేశమును కాలము వచ్చెను. మనరాజ్యమెన్నడో పోయెను. తురకలరాజ్యమాయెను; మనపురి కాదిది. తురకలనగరు అకటకటా!

సీ. పౌరుషంబున కెల్ల పౌరస్త్యమైమించు
　　మనవారి దేశంబు మఱలఁ గనుఁడి
సాహసంబునకెందు సామ్యమై వెలసిన
　　మనవారి రాజ్యంబు మఱలఁ గనుఁడి
శౌర్యలక్ష్మిని సాధారమై చేరందు
　　మనవారి [illegible] మఱలఁగనుఁడి.

ఘోరసాహసంబయి ధాత్రికీర్తి నింగన్న
మనవారి రాష్ట్రంబు మమతఁ గనుఁడి

గీ. మనము పుట్టినపురి యిది మమతఁ గనుఁడి
మనము పెరిగిన తలమిది మమతఁ గనుఁడి
మనము కట్టిన చెరువిది మమతఁ గనుఁడి
మనము కనివారు దీనిని గనిన మీఁకు.

భ్రాతృవరులారా! ఇట్టి మనపురికి మనము వెలియైతిమి. అయ్యో! మన పెద్దలిందుండ తమ శక్తి [illegible] సుఖాలవాలమగునట్టి యొంటికల మందిరంబులు కట్టించిరి. [illegible] ద్వాదశవర్షంబులు గట్టిరి మాన ము [illegible] చిరి. పరసుఖమునకై పరమ [illegible] యాలయంబులేర్పఱచిరి. మన సేమము నకై వారొనరించినదంతయు మనిమి తుష్కులకు దారవోసితిమి. మనముదూర మైతిమి.

సీ. మనకునై మన పెద్దలు వొందఁ గట్టిన
మేడలు తొరకల వీదులయ్యె
ఆర్యుల దేవాలయంబులు యవనుల
ప్రార్థనగృహములై పరిణమిల్లె
ఆగమోక్త విధానమమరియ ర్ఘనలందు
[illegible] మన్నుఁ గలిసె
లోకైకలింగము [illegible] మేకలింగము
దుబ్బుగుండయ్యె దుష్పతలికి

గీ. మనజనన భూమి యరులకు మాన్యమయ్యె
మనవారువులన్ని రిపులకు మనుకులయ్యె
మనమలకుగన్న యభినూత్న మందిరములు
పాడుతొరకల పాలాటఁ జూడఁగలమె?

సోదరులారా! మన పెద్దలచే నార్జింపఁబడిన యీపురినిఁ గోల్పోయుటమన ప్రాణములు పోవుట కాదా? మున్నెన్నకక్షత్రియజాతులు [illegible] బడిసినగండ మొర్చిరిగాని జనన భూమి వలకైక దా? దేశమెంతవిశాలమైనను, నితరదేశములందెంతటి సుఖముండినను, మానవుఁడు తాఁబుట్టిన గృహమున నెంతకష్టముండినను దా, మాననేర్చునే? జననపురాభిమానంబు మానవుని నెంతదూరమునుండియైన నీడ్చి తనసన్నిధి కుఁదెచ్చికొనునుగదా? అట్టియభిమానంబు లేనివాఁడొకమానవుఁడని యెంచనగునా? చతుర్విధాభిమానంబు లుత్తమపురుష భూషణంబులు. స్వాభిమానంబు మొదటిది. ఇందుమదభిమానంబు రెండవది. స్వగృహాభిమానంబు రెండవది. స్వనగరాభిమానంబు మూడవది. స్వరాష్ట్రాభిమానంబు నాల్గవది. ఈ యభిమాన చతుష్టయము లేనివాఁడు మానవగణములోఁ జేరినవాఁడు కాఁడు. ఈయభిమానంబు మనధైర్యశౌర్య సాహసంబులకు నేఁడు ప్రోత్సాహసాధనమైనముఁ బురికొల్పెడుగావున మనమిపుడు ప్రాణంబును సరకుసేయక యీమనపురమును సాధింప సాహసింపవలెను. ప్రాణంబును నిలిచి జయమునందయ్యేని మనమందిరములలో మున్నుబలెనె వసతిఁ జేయుడికొని సుఖముగ నిద్రింపవచ్చును. అటుకాదేని యీ గుచ్ఛశరీరమార్యావర్త మునకై దారవోసి సూక్ష్మశరీరమంది స్వర్గసుఖంబుఁ బడయవచ్చును. జయమిహసుఖమిచ్చును. చావుస్వర్గసుఖమిచ్చు. ఇవి రెంటినివదలి ప్రాణంబు తీపని; రణము వదలితిమేని శాశ్వతనరకంబు మనకు దప్పదు. మనుసృష్టికి నిభుజబలసాహసమున భూమినేలవలెననికదా బ్రహ్మ భూభుజులను సృష్టించెను. అట్టి క్షత్రియధర్మంబు మానవగునే? మానినచో మనము కులహీనులము గామా? భ్రాతృవరులారా! నిజముగు క్షత్రియబీజ సముద్భవులము మనమని స్థాపింప నేఁడుగదా సమయము తటస్థించె. ప్రాణమో మరణమో మనకు నేఁడు గదా యేర్పడును? ఇహలోకమో పరలోకమో మనకు నేఁడుగదా లభించు. హా! దైవమా! మీవీర క్షత్రియుఁడు పితికి [illegible] పోషించుభారము నీయది. క్షత్రియసోదరులారా! భిల్లనాయకులారా! అలనాఁడు గుహుని [illegible] యరినాశనంబొనరించి యాదిమానవఁబట్టము గట్టి మనుమీముత్తాతల సాహసంబు నిజమని నేఁడుగదా మీరు స్థాపింపవలెను.

భిల్లనాయకుఁడు:— ప్రతాపమహీపాలా! ఈ దినంబున «ఉదయపురీ రాజసింహాసనంబున" నిమనిలుపమేని మేము [illegible] గామని నమ్ముము. ఆలస్యంబేల? ఆజ్ఞయిమ్మా.

చం. ధరణిపలగ్గ కెక్కుదుమె? దారి యొనర్తుమె కోటగోడలో?
సరవిని ద్వారముల్విఱిచి చయ్యన [illegible] జొత్తుమే?

తురితముగన్ దురుష్కులను మొత్తము గాపడఁ జేతుమో? వెసన్
నరవర యాజ్ఞయిమ్ము రిపునాశనకారివి గమ్ము యిమ్మహిన్.

ప్రతాపుడు:—భిల్లనాయకులారా! లగ్గలెక్కి కోటను సాధించుట మీ శౌర్యసాహసంబులకుఁ దగిన మార్గంబని నేనెన్నెద.

భిల్లనాయకులు:—మే మటుల నేయొనర్తుము.

[అనుచు నొకరిపై నొకరెక్కి పగ్గముపైకి వేసి తత్సాధనంబున నందఱు గోటయెక్కి దుముకుదురు. లోఁగా కలకలధ్వనులగును. కోటవాకిలి తెఱవంబడును. అందఱు లోఁ బ్రవేశింతురు. యుద్ధము జరుగును. తురకలు దిక్కుకొకరు పరుగిడుదురు.]

[నిష్క్రమము.]

పంచమ రంగము.

ప్రతాపుని మరల రాజుగా జేయుదురు.

సమాప్తము.



END OF
TITLE